PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 145 | విజయవాడ, గురువారం 28 డిసెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 28 December 2023 | Rs

రెండో రోజుకు చేరిన మున్సిపల్ సమ్మె

- మోకాళ్లపై నిల్చొని మున్సిపల్ కార్మికుల నిరసన

లోపలి పేజీలో..

విద్యుత్ ప్రమాద నిబంధనలు సవరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్న సమయంలో విద్యుత్ పంపిణీ సంస్థల తప్పు లేకపోయినా బాధితులకు పరిహారం చెల్లించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్‌ను ఎపిఇఆర్‌సి కార్యదర్శి పి మురళీకృష్ణ బుధవారం విడుదల చేశారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించిన సమయంలో మనుషులు, జంతువులు మరణించడం లేదా గాయపడటం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై విచారించి విద్యుత్ సంస్థల తప్పున్నట్లు తేలితే బాధితులకు సంబంధిత సంస్థలు నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిబంధనను ఎపిఇఆర్‌సి సవరించింది.

వైసిపి ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ గాలం?

- త్వరలో షర్మిలతో పాటు పలువురి చేరిక
- సమన్వయ కమిటీ సమావేశంలో చర్చ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ, అమరావతి బ్యూరో

టిక్కెట్లు నిరాకరించడంతో అసంతృప్తిలో ఉన్న వైసిపి ఎంఎల్‌ఏలకు కాంగ్రెస్ పార్టీ గాలం వేస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో గెలుపుతో జోష్ మీద ఉన్న ఆ పార్టీ నాయకులు రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. అసంతృప్త ఎంఎల్‌ఏలతో కాంగ్రెస్ నేతలు ఇప్పటికే మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది. బుధవారం ఏఐసిసి కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన జరిగిన ఏపి కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోదరి వైఎస్ షర్మిలా కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధమైన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పెద్దలు ఈ సమావేశంలో చెప్పినట్లు తెలిసింది. ఆమెకు పిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పచెప్పే అవకాశం ఉందని సమాచారం. అయితే, షర్మిల మాత్రం తొలుత ఎఐసిసిలో సర్దుబాటు చేయాలని కోరుతున్నట్లు చెబుతున్నారు. షర్మిల భర్త అనిల్‌కుమార్ ఇప్పటికే ఢిల్లీలో ఉండగా షర్మిలా కూడా నేడో, రేపో దేశ రాజధానికి చేరుకునే అవకాశం ఉందని సమాచారం, ఎఐసిసి నుండి కొద్దిరోజులు రాష్ట్ర వ్యవహారాలు పర్యవేక్షించి, ఆ తరువాత అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని షర్మిల భావిస్తుండగా, సమయం ఎక్కువ లేనందువల్ల వెంటనే అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కోరుతున్నట్లు తెలిసింది. మరోవైపు వైసిపిని వీడనున్న ఎంఎల్‌ఏల గురించి ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కూడా అనుకుంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు గతంలో తమతో సన్నిహితంగా ఉన్న రాయలసీమ, ఉత్తరాంధ్రకు చెందిన నేతలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. కడప నుండి లోక్‌సభ ఎన్నికల బరిలో షర్మిలను దింపాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అక్కడ అనుకూల ఫలితం రాకపోతే కర్నాటక నుండి రాజ్యసభకు పంపుతారని భావిస్తున్నారు.

కాంగ్రెస్‌ను పునర్‌నిర్మిస్తాం : మాణిక్‌ఠాగూర్

ఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం ఏపి ఇన్‌ఛార్జ్ మణిక్యం ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ రానున్న లోకసభ ఎన్నికలపై చర్చించామని తెలిపారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఏపిలో కాంగ్రెస్‌ను పునర్నిర్మిస్తామని, కాంగ్రెస్ సిద్ధాంతం నమ్మే వారికి స్వాగతమని అన్నారు. రాబోయే ఏపి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలలో ఓటు శాతం పెంచుకునేదుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వచ్చే వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ జరిపామని, తమ పార్టీలోకి తిరిగి వచ్చే వారికి ఆహ్వానమని అన్నారు. జనవరిలో రాష్ట్రంలో మూడు సభలు ఏర్పాటు చేస్తామని, అందులో పాల్గొనేలా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని ఆహ్వానించామని తెలిపారు. హిందుపురంలో ఖర్గే, విశాఖలో రాహుల్ గాంధీ, అమరావతిలో ప్రియాంక గాంధీ సభలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షుడు గిడిగు రుద్రరాజు, సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరా రెడ్డి, మాజీ మంత్రి పళ్ళం రాజు, నేతలు చింతా మోహన్, కొప్పుల రాజు, హర్ష కుమార్, తులసి రెడ్డి, సుంకర పద్మ శ్రీ, మస్తాన్ వలి, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సభలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని అన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం

విద్యారంగ పరిరక్షణకు మరిన్ని పోరాటాలు

- విద్వేషాన్ని నింపేలా ఎన్ఇపి
- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు జగన్ సర్కారు మద్దతు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలో మాజీ ఎంఎల్‌సి బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి- అల్లూరి సీతారామరాజు నగర్ నుంచి ప్రత్యేక ప్రతినిధి

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు మరిన్ని పోరాటాలు అవసరమని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం (ఎన్ఇపి) విద్వేషాన్ని నింపేలా ఉందని, సమాన, నాణ్యమైన విద్యను అందించడంలో ఎన్ఇపి పూర్తిగా విఫలమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు జగన్ సర్కారు మద్దతు ఇస్తోందని విమర్శించారు. మూడు రోజుల పాటు జరిగే ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరార్ రాజేంద్రన్ ప్రాంగణం (అంబేద్కర్ భవన్)లో మంగళవారం ప్రారంభమైంది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ అధ్యక్షత వహించిన ప్రారంభ సభలో బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో వంద మంది విద్యార్థుల్లో 35 మంది మాత్రమే కళాశాల స్థాయి వరకూ వెళ్తున్నారన్నారు. చదువు అనేది ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, ప్రపంచాన్ని మార్చేందుకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. అజ్ఞానం, వెనుకబాటుతనం, అణచివేత, దోపిడీ నుంచి విముక్తి కోసం చదువు ఉండాలన్నారు. కానీ, ప్రస్తుతం చదువు ఆ విధంగా లేదని తెలిపారు. నాడు జాతి, కులం, దేశం, ప్రాంతమంటూ అడ్డుగోడలు లేవని, ఇప్పుడు వాటిని పాలకులే నిర్మిస్తున్నారని వివరించారు. వీటిని మొక్కలోనే తుంచేయాలని పిలుపునిచ్చారు.

ఎయిడెడ్ విద్యా వ్యవస్థ నిర్వీర్యం

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ఉన్న కాలేజీలను మూసివేసేందుకు కుట్ర పన్నుతున్నారని బాలసుబ్రమణ్యం విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 20 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలు 12 వేలకుపైగా ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 57 వేల సీట్లు, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో రెండు లక్షల సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల్లో సీట్లు మిగిలిపోతున్నాయని తెలిపారు. ఏడాదిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు 3.56 లక్షల మంది తగ్గిపోయారని వివరించారు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టిన తరువాత, పిల్లల చదువులు దెబ్బతిన్నాయని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయని ఉటంకించారు.

కేరళలో ప్రత్యామ్నాయ విద్యా విధానం

కేరళలో ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని అక్కడి వామపక్ష ప్రభుత్వం అమలు చేస్తోందని బాలసుబ్రమణ్యం తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ క్లాస్ రూములు, పూర్తి స్థాయి ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు వంటివి ఉన్నాయన్నారు. కాలేజీల్లోనూ, యూనివర్సిటీల్లోనూ విద్యార్థి సంఘం ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. అలాంటి వ్యవస్థ కోసం మన రాష్ట్ర విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఎన్ఇపిని వ్యతిరేకించాయని గుర్తు చేశారు.

మహాసభ విజయవంతం కావాలి : ఎంఎల్‌సి ఐవి

ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ విజయవంతం కావాలని ఆహ్వాన సంఘం చైర్మన్, ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. కాకినాడకు ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందని, ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర మహాసభ భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు వేదికవ్వాలని సూచించారు. కాకినాడ రేవు పట్టణంగా పేరొందిందని, విద్యాలయాల కేంద్రంగా, రెండవ మద్రాసుగా, మినీ బెంగళూరుగా పిలువబడుతోందని తెలిపారు. మహాసభలో ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి.సాను, ఉపాధ్యక్షులు ఆదర్శ, ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు టి.రాజా, జిల్లా మాజీ అధ్యక్షులు అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ నేతలు రాజశేఖర్, సిహెచ్.అజయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరహాలు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి ఉషశ్రీ చరణ్ ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు

మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి

- అంగన్‌వాడీల ఆందోళన ఉధృతం
- విజయవాడలో సమ్మె శిబిరం కూల్చేసిన పోలీసులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను ఉధృతం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. విజయవాడ ధర్నా చౌక్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీల పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. బలవంతంగా అరెస్టు చేయడానికి ప్రయత్నించడంతో వారి మధ్య తీవ్ర స్థాయిలో పెనుగులాట చోటుచేసుకుంది. 160 మందికిపైగా అంగన్‌వాడీలను, నేతలను అరెస్ట్ చేశారు. 16 రోజులుగా ధర్నా చౌక్‌లో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని (టెంట్‌ను) పీకివేశారు. దీనికి ముందు ఈ శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు సందర్శించి మద్దతుగా మాట్లాడుతూ

మిగతా 7లో

సమ్మెకు వెళ్తూ వర్కర్ మృతి

వనజమ్మ (ఫైల్)

నెల్లూరు జిల్లా సంగం మండలం తరుణవాయికి చెందిన అంగన్‌వాడీ వర్కర్ వనజమ్మ (47) బుధవారం మరణించారు. సంగంలోని సమ్మె శిబిరానికి వెళ్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుకు గురై కుప్పకూలారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.

నిధులు గంగపాలు

అంగన్‌వాడీలు వీధులపాలు : వి. శ్రీనివాసరావు విమర్శ

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారని, ఇరిగేషన్ నిధులను నీళ్లపాలు చేశారని..రెండు వారాలకు పైగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలను పట్టించుకోకుండా వాళ్లను వీధిపాలు చేశారని రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. ప్రకాశం జిల్లా నేతలతో కలిసి బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ఇటీవల దెబ్బతిన్న గేట్లను పరిశీలించారు. అనంతరం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఏడాది క్రితం గుండ్లకమ్మ గేటు ఒకటి కొట్టుకుపోతే మరమ్మతులు చేయలేదని.. ఇటీవల మరోగేటు కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని విమర్శించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థతేనని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కూడా దెబ్బతిందని, కాఫర్‌డ్యాంకు రంధ్రాలు ఏర్పడ్డాయని, రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లు తుప్పుపట్టి పోయాయని, తన్నితే ఊడిపోయేలా ఉన్నాయన్నారు. గేట్లకు గ్రీజు కూడా పూయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. నిర్వహణ లేకనా లేక నాసిరకంగా నిర్మించినందున గేట్లు పోయాయా? అనేదీ తేలాల్సి ఉందన్నారు. తాత్కాలికంగా షట్టర్లు అడ్డం పెట్టినా కిందకు నీరుపోతోందని తెలిపారు. కనీసం ఇరిగేషన్ మంత్రి గానీ, ఉన్నతాధికారులు గానీ సమీక్ష చేసిన దాఖలాలు లేవన్నారు. గుండ్లకమ్మ కింద ఆయకట్టులో మిర్చి పొగాకు ఆరుతడి పంటలు సాగులో ఉన్నాయని, తక్షణం గేట్లకు మరమ్మతులు చేపట్టి సాగర్ నుంచి రెండు

మిగతా 7లో

ఇటీవల దెబ్బతిన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటును పరిశీలిస్తున్న వి.శ్రీనివాసరావు, ఇతర నాయకులు

వలంటీర్లకు రూ.750 ప్రోత్సాహకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అదనపు సేవ కోసం వలంటీర్లకు కార్పొరేషన్ నిధుల నుంచి నెలకు రూ.750 చొప్పున ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గ్రామ, వార్డు సచివాలయశాఖ డైరెక్టరు టిఎస్ చేతన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్తు అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని ఈ నెల 13న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ ప్రక్రియలో వలంటీర్లను భాగస్వామ్యులు చేయాలని, వలంటీర్ల షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

మోడీ దిగొచ్చే వరకూ ఉక్కు పోరాటం

- జిందాల్‌తో ఒప్పందాన్ని బహిరంగ పర్చాలి : సిహెచ్.నర్సింగరావు, ఆదినారాయణ
- జివిఎంసి వద్ద వెయ్యి రోజులకు చేరుకున్న స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ దీక్షలు
- విశాఖలో భారీ ర్యాలీ, సభ

లోపలి పేజీలో..

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- అమలాపురానికి చెందిన ఐదుగురు దుర్మరణం
- మృతులు ముమ్మిడివరం ఎంఎల్‌ఏ సతీష్ చిన్నాన్న కుటుంబ సభ్యులు

మరో అవకాశం కోసం ఎమ్మెల్యేల క్యూ

రీజనల్ కో-ఆర్డినేటర్లతో సిఎం భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2024 ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై వైసిపిలో ఎడతెగని చర్చ నడుస్తోంది. మొదటి విడతలో 11 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను మారుస్తూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై క్షేత్రస్థాయిలో ప్రతిఘటన ఎదురవ్వడంతో మలివిడత జాబితాను ప్రకటించేందుకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. దీంతో మొదట చేపట్టిన కసరత్తును మరోసారి వడపోసేందుకు వైసిపి చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా సిఎం జగన్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లందరితో తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మిథున్‌రెడ్డి, మర్రి రాజశేఖర్, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు నియోజకవర్గాల్లో వైసిపి నియోజక ఇన్‌ఛార్జుల మార్పుపై కసరత్తు చేసినట్లు తెలిసింది. దాదాపు 60 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను ఖరారు చేసినట్లు సమాచారం. ఓ వైపు రీజనల్ కో-ఆర్డినేటర్‌లతో సమావేశం జరుగుతుండగానే పలువురు ఎమ్మెల్యేలు తమకు మరోసారి అవకాశం కల్పించాలని కోరేందుకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ తదితరులు క్యాంప్ కార్యాలయానికి చేరుకుని సీటు మార్పు విషయంపై ధనుంజయరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డితో చర్చించినట్లు తెలిసింది. బుధవారం నాడు కొలిక్కి వచ్చిన జాబితాలోని ఇన్‌ఛార్జులతోనే జనవరి 1న జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిసింది. రీజనల్ కో-ఆర్డినేటర్ల సమావేశం కంటే ముందుగా విజయసాయిరెడ్డి తన నివాసంలో ప్రకాశం జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో బాలినేని శ్రీనివాసరెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, జూపూడి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఒ, పార్టీ కేంద్ర కార్యాలయాల ముందు నిరసన

వైసిపిలో అసంతృప్తులు తీవ్ర స్థాయికి చేరాయి. కార్యకర్తల అభిప్రాయాలకు భిన్నంగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తే గెలుపు కోసం పనిచేసేది లేదంటూ తెగేసి చెబుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో చోటుచేసుకుంది. ఇందులో భాగంగా బుధవారం పల్నాడు జిల్లా నర్సారావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి టిక్కెట్టు ఇవ్వద్దంటూ దాదాపు 20 వాహనాల్లో వైసిపి కార్యకర్తలు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి వంటి సీనియర్ నేతలు అందుబాటులో లేకపోవడంతో పార్టీ కేంద్ర కార్యాలయం ముందే బైఠాయించి నిరసన తెలిపారు. గోపిరెడ్డికి టిక్కెట్టు వద్దని, ఎమ్మెల్యే వద్దు-జగన్ ముద్దు అంటూ పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనకు టిక్కెట్టు ఇవ్వొద్దని వైసిపి నాయకులు గజ్జెల మల్లారెడ్డి, రొంపిచర్ల జడ్‌పిటిసి పిల్లి ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ హనీఫ్ డిమాండ్ చేశారు. కొంత మంది కార్యకర్తలు కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ నుండి వారు సిఎం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి వారి వద్దకు వచ్చి, వారిని సముదాయించి వినతిపత్రం తీసుకున్నారు.

రైతులకు శరాఘాతంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

- భూ హక్కులు కాపాడేందుకు చట్టంలో సవరణలు తేవాలి
- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

లోపలి పేజీలో..

జనసేనలోకి వైసిపి ఎమ్మెల్సీ వంశీకృష్ణ

భవిష్యత్తులో మాపార్టీ కీలక భూమిక : పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ చెన్నుబోయిన వంశీకృష్ణయాదవ్ బుధవారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తులో జనసేనదే కీలకభూమిక అని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి, ఉత్తరాంధ్ర అభివృద్ధి ఉండదని భావించి నేతలు జనసేనలో చేరుతున్నారన్నారు. వంశీకృష్ణ ప్రజారాజ్యంలో ఉన్నప్పుడు తనతో కలిసి యువరాజ్యంలో పనిచేశారన్నారు. జనసేనలోకి ఆయన రావడం సొంతింటికి రావడమేనన్నారు. జనసేన పార్టీ ఉన్నతి కోసం, ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం కోసం వంశీకృష్ణ మనస్ఫూర్తిగా పనిచేస్తారని ఆశిస్తున్నట్లు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. వంశీకృష్ణ యాదవ్ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అని అన్నారు. విశాఖ నగరంలో వైసిపి బలోపేతం కోసం అహర్నిశలూ కష్టపడ్డారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనసేన బలోపేతం కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో పవన్‌కల్యాణ్‌ను సిఎంగా చూడటం కోసం మనస్ఫూర్తిగా పనిచేస్తానన్నారు.

పవన్, నాదెండ్లతో వంశీకృష్ణ

సిసిఎల్ఎ దృష్టికి గ్రేడ్-2 విఆర్ఒల సమస్యలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రేడ్-2 విఆర్ఒల సమస్యలు పరిష్కరించాలని సిసిఎల్ఎ సాయి ప్రసాద్‌కు విఆర్ఒల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిసిఎల్ఎను బుధవారం కలిసి వినతిపత్రం అందజేసింది. వినతి ఇచ్చిన వారిలో విఆర్ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి నళిని కుమార్, శ్రీనివాస్ ఉన్నారు. సర్వే సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్‌లో 650 మంది పాస్ అయ్యారని, పాస్‌కాని వారు కొందరు ఉన్నారన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన గ్రేడ్-2 విఆర్ఒలందరికీ ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

- ముఖ్యమంత్రికి వామపక్ష పార్టీల లేఖ
- దేశంలో వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల ప్రస్తావన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల గ్రాట్యుటీ, వేతన పెంపు అంశాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శులు వై సాంబశివరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, ఎస్‌యుసిఐసి నాయకులు బిఎస్ అమర్‌నాథ్, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, ఆర్ఎస్‌పి నాయకులు జానకి రాములు ఉమ్మడిగా బుధవారం లేఖ రాశారు.

లక్ష మందికి పైగా అంగన్‌వాడీ ఉద్యోగులు 15 రోజులకు పైగా సమ్మె చేస్తున్నప్పటికీ, ఆ సమ్మెను పరిష్కరించే దిశగా ప్రభుత్వం డిసెంబరు 26 రాత్రి జరిగిన చర్చల్లో ఎటువంటి ప్రయత్నమూ లేదని పేర్కొన్నారు. పైగా ఈ సమస్య ఇంతవరకు తమ దృష్టికి తీసుకురాలేదని మంత్రులు చెప్పడం ఆశ్చర్యంగా ఉందని, మంత్రి, అధికారులు అంగన్‌వాడీలను బెదిరించినట్లుగా వార్తలు వచ్చాయని, సమస్యలు పరిష్కరించడానికి బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పడం విచారకరమని అన్నారు. అంగన్‌వాడీల్లో అత్యధికులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఒంటరి మహిళలేనని తెలిపారు. వీరు అత్యంత దుర్భరమైనటువంటి జీవితాలు గడుపుతున్నారన్నారు. అటువంటి మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఇప్పటికైనా తక్షణం జోక్యం చేసుకొని వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిఎంను కోరారు. 4, 5 సంవత్సరాలకోసారి వేతన సవరణ కోసం ఏ రంగంలోనైనా కార్మికులు, ఉద్యోగులు పోరాడటం సర్వసాధారణమని అన్నారు. అంగన్‌వాడీలకు ప్రత్యేకించింది కాదని, అంగన్‌వాడీల వేతనాల పెంపుదల, గ్రాట్యుటీ చెల్లింపు కోర్కెలు న్యాయసమ్మతమైనవని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను లేఖలో ప్రస్తావించారు.

- గుజరాత్ అంగన్‌వాడీల గ్రాట్యుటీ సమస్య సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అంగన్‌వాడీలు, వర్కర్లేనని, యాజమాన్యం, కార్మిక సంబంధం ఉందని, ప్రభుత్వమే రిక్రూట్‌మెంట్ చేసి రిటైర్మెంట్‌తో సహా కొన్ని నిబంధనల ప్రకారం వారితో పని చేయించుకుంటోందని తెలిపిందని పేర్కొన్నారు. వారికిచ్చేది గౌరవ వేతనం కాదని, వేతనమేనని చెప్పిందని, ఈ రీత్యా చూసినప్పుడు అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.
- ఎపి కంటే తెలంగాణతో సహా ఏడు రాష్ట్రాల్లో వేతనాలు అధికంగా ఉన్నాయని, తెలంగాణ కంటే నెలకు వెయ్యి రూపాయల చొప్పున అదనంగా వేతనాలు చెల్లిస్తామని ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో వాగ్దానం చేశారని, పక్కనున్న తమిళనాడుతో సహా కొన్ని రాష్ట్రాల్లో సంవత్సరానికి రూ.500 చొప్పున వేతనాలు పెంచుతున్నారని పేర్కొన్నారు.
- మినీ అంగన్‌వాడీల్లో పనిచేసేవారు అత్యధిక భారం మోస్తూ తక్కువ వేతనం పొందుతున్నారని, వాటిని పూర్తిస్థాయి కేంద్రాలుగా మార్చి వేతనాలు పెంచాలని కోరారు.
- రిటైర్డు అయిన అంగన్‌వాడీలు గ్రాట్యుటీకి అర్హులని గుజరాత్ రాష్ట్రానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. ఆ ప్రకారం గుజరాత్‌తో పాటు పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరం నుండి గ్రాట్యుటీ చెల్లిస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నప్పటికీ కోర్టుకు వెళ్లి ఆర్డర్లు తెచ్చుకోవాలని మంత్రులు చెప్పడం సమంజసం కాదని పేర్కొన్నారు.
- అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలకు చెల్లించే వేతనం చాలా అథమ స్థాయిలో ఉందని, 2006లో ప్రైవేట్ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం కంటే చాలా తక్కువగా ఉందని తెలిపారు.
- దేశంలో అనేక రాష్ట్రాల్లో పెన్షన్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.
- గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం లేకుండా మరింత కాలం ఉంచడం భావ్యం కాదని, ఎప్పుడి నుండో అంగన్‌వాడీలు ప్రభుత్వానికి మహజర్లు ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లారని, దానికి అంగన్‌వాడీలను నిందించలేరని, పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు తీసుకురావడం, వారికి సేవలు చేయడం, ఇంటికి దింపి రావడం అంగన్‌వాడీలు చేస్తున్నారని, లబ్ధిదారులు కూడా అనేకచోట్ల సమ్మెకు మద్దతుగా నిలబడుతున్నారని పేర్కొన్నారు.
- ❖ జనవరి 1 నుండి సెంటర్లు తెరవడానికి ఏర్పాట్లు చేస్తామని మంత్రివర్గం హెచ్చరించడం సమంజసం కాదని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.
- రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో 5,606 మినీ సెంటర్లు మెయిన్ సెంటర్‌లుగా మారుస్తూ వెంటనే జిఓ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక పరిస్థితిని పరిశీలించి వ్యక్తిగతంగా చొరవ తీసుకొని వేతనాలు, గ్రాట్యుటీ సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిఎంను వామపక్షాలు కోరాయి.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు ఖండన

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 16 రోజుల నుంచి ప్రశాంతంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను విజయవాడలో అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. విజయవాడలో అంగన్‌వాడీలు తమ ఎమ్మెల్యేను కలుసుకుని విన్నవించుకోవడానికి బయలుదేరితే పోలీసులు అడ్డుకోవడం, రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా అమానుషంగా ప్రవర్తించడం గర్హనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వడానికి కూడా అంగన్‌వాడీలకు అవకాశం కల్పించకపోవడాన్ని తప్పుబట్టారు. స్థానిక ఎమ్మెల్యేలను కలుద్దామని ప్రయత్నించిన అంగన్‌వాడీలను.. పోలీసులు రోడ్లపై ఈడ్చుకెళ్లారని, బస్సుల్లో కుక్కారని, అనేకమంది గాయపడ్డారని తెలిపారు. అక్కసుతో ధర్నా శిబిరాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని, సంఘాల నాయకులు కె శ్రీదేవి, ఎన్‌సిహెచ్ సుప్రజ, కమల, గజలక్ష్మి, ఎల్లారాణి, రమ, సిఐటియు నాయకులు ఎ వెంకటేశ్వరరావు, దుర్గారావు, నారాయణను అరెస్టు చేశారని తెలిపారు. నిర్బంధంతో ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించడం దారుణమని పేర్కొన్నారు. లబ్ధిదారులూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లకు మద్దతు ఇస్తున్న అంశాన్ని పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారానికి సత్వరమే పూనుకోవాలని కోరారు. సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని, ఏమాత్రమూ ఆలస్యం కాకుండా వేతనాల పెంపుదలతో పాటుగా మిగిలిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విజయవాడలో అరెస్టు చేసి వివిధ కళ్యాణ మండపాలకు తరలించిన అంగన్‌వాడీలను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశీనాథ్ కలిసి మద్దతు తెలిపారు.

నందిగామలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

రెండో రోజుకు చేరిన మున్సిపల్ సమ్మె

- మోకాళ్లపై నిల్చొని మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గత ఎన్నికలకు ముందు జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యాన సమ్మెలో భాగంగా రెండోరోజూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. పలుచోట్ల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు విలీన పంచాయతీ కార్మికులతో పని చేయించేందుకు అధికారులు ప్రయత్నించడంతో అడ్డుకున్నారు. గుంటూరులో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. మంగళగిరిలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సమ్మె శిబిరంలో కె.ఉమామహేశ్వరావు మద్దతు తెలిపారు. ఏలూరులో స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి బిర్లా భవన్ సెంటర్, మెయిన్ బజార్, వైఎంహెచ్ఎ హాలు మీదుగా మున్సిపల్ ఆఫీస్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈ నెల 29 నుండి తాగునీటి సరఫరా, భూగర్భ డ్రెయినేజీ, వీధిలైట్లు తదితర సేవలను నిలిపివేస్తామని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లాభీమవరం మున్సిపల్ కార్యాలయం వద్ద పనిముట్లతో ర్యాలీ నిర్వహించారు.

విశాఖ వన్‌టౌన్ ఏరియాలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అనకాపల్లిలోని జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద వంటావార్పు నిర్వహించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేటలో మోకాళ్లపై నిలబడి ఆందోళన చేశారు. శ్రీకాకుళంలోని ఏడురోడ్ల కూడలి నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి విలీన పంచాయతీ కార్మికులతో పని చేయించడాన్ని అడ్డుకున్నారు. విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికుల ఆందోళనకు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. జగన్‌మోహన్‌రావు మద్దతు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు, పార్వతీపురం మున్సిపల్ కార్యాలయాల వద్ద ఒంటి కాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. నెల్లూరులో బారాషాహిద్ దర్గా గ్రౌండ్స్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నంద్యాలలో మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు క్లాప్ డ్రైవర్లు నిరసన దీక్ష చేపట్టారు. కడప నగర పాలక సంస్థతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మెను కొనసాగించారు. ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయం వద్ద, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని ఎన్‌టిఆర్ కూడలి వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొండపల్లిలో టిడిపి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జంపాల సీతారామయ్య మద్దతిచ్చారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద నిరసన తెలిపారు.

మోడీ దిగొచ్చే వరకూ ఉక్కు పోరాటం

- జిందాల్‌తో ఒప్పందాన్ని బహిరంగ పర్చాలి : సిహెచ్.నర్సింగరావు, ఆదినారాయణ
- జివిఎంసి వద్ద వెయ్యి రోజులకు చేరుకున్న స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ దీక్షలు
- విశాఖలో భారీ ర్యాలీ, సభ

విశాఖలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేసే వరకు పోరాటం ఆగదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ నాయకులు డి.ఆదినారాయణ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు బుధవారానికి వెయ్యి రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైల్వే డిఆర్ఎం కార్యాలయం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ వందలాది మందితో భారీ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించారు. జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ ఎం.మన్మధరావు, కన్వీనర్ భోగవిల్లి నాగభూషణం అధ్యక్షతన జరిగిన సభలో సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను జిందాల్‌కు కట్టబెట్టేందుకు రహస్య ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలని ఉద్యోగులు, కార్మికులు డిమాండ్ చేస్తున్నా పెడచెవిన పెడుతోందని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు ఉన్న విలువైన భూములను కాజేయడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. ఉక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి తెలుగు రాష్ట్రాల ప్రజలు పెద్ద ఎత్తున తమ మద్దతు తెలుపుతున్నారన్నారు. రాస్తారోకోలు, బంద్‌లు చేపడితే స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని గుర్తు చేశారు. ఇంతటి ప్రజా పోరాటాన్ని మోడీ ప్రభుత్వం ఖాతరు చేయకుండా ప్రయివేటీకరణ చర్యలు వేగవంతం చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడం లేదని బిజెపి ఎంపి జివిఎల్.నరసింహారావు పదేపదే తప్పుడు ప్రకటనలు చేస్తుండడంపై మండిపడ్డారు. విశాఖ ప్రజలపై జివిఎల్‌కు ప్రేమ ఉంటే స్టీల్ మినిస్ట్రీతోనూ, మోడీతోనూ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. డి.ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరించడం కోసం సొంత గనులు కేటాయించడంలేదని, వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడం లేదని తెలిపారు. బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేసే చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఈ చర్యలు విడనాడకపోతే 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సభలో ఐఎఫ్‌టియు నాయకులు వెంకటేశ్వర్లు, సిఎఫ్‌టియుఐ నాయకులు సురేష్‌బాబు, టిఎన్‌టియుసి నాయకులు రామ్మోహన్‌రావు, కార్మిక నేత వెంకటసుబ్బయ్య తదితరులు మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం, కెఎస్ఎన్.రావు, యు.రామస్వామి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మి, అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు, హెచ్ఎంఎస్ నాయకులు దొమ్మేటి అప్పారావు, ఎఐసిటియు నాయకులు మోహన్‌రావు, ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు కార్యదర్శి భేగం, రైతు సంఘం నాయకులు జి.నాయనబాబు పాల్గొన్నారు.

తొమ్మిది మంది డిఐజిలకు ఐజిలుగా పదోన్నతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పోలీస్‌శాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది డిఐజిలకు ఐజిలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్, విశాఖపట్నం రేంజ్ డిఐజి హరికృష్ణ, ఇంటిలిజెన్స్ డిఐజి కొల్లి రఘురామరెడ్డి, ఆక్టోపస్ డిఐజి రాజశేఖర్ బాబు, అడ్మిన్ డిఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎసిబి డిఐజి పిహెచ్‌డి రామకృష్ణ, హోమ్‌శాఖ స్పెషల్ సెక్రటరి జి విజయకుమార్, ఎస్ఐబి డిఐజి రవిప్రకాష్, డిజిపి కార్యాలయ డిఐజి మోహనరావు, కేంద్ర సర్వీసుల్లో వున్న ఆకే రవికృష్ణ, జయలక్ష్మిలు పదోన్నతులను పొందారు. ఈ మేరకు బుదవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పదోన్నతుల ఉత్తర్వులను జారీ చేశారు.

14 మంది తహశీల్దార్లకు ఉద్యోగోన్నతి

వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 14 మంది తహశీల్దార్లకు డిప్యూటీ/అడిషనల్ స్పెషల్ కలెక్టర్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. ఈ మేరకు బుధవారం జిఓ 2499ని విడుదల చేసింది. ఉద్యోగోన్నతి పొందిన తహశీల్దార్లు వెంటనే నూతన పోస్టుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

సింగరేణి ఎన్నికల్లో 94.15 శాతం పోలింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో 94.15 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 11 డివిజన్లలో బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. 13 కార్మిక సంఘాలు బరిలో ఉండగా.. సింగరేణి విస్తరించి ఉన్న పెద్దపల్లి, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. 11 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది.

అంగన్‌వాడీలతో ఆడుకుంటున్న జగన్: లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమను ఆదుకోవాలని కోరుతున్న అంగన్‌వాడీ సిబ్బందితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుకుంటున్నారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 15 రోజులుగా న్యాయబద్ధమైన డిమాండ్లపై పోరాడుతున్న వారిపై కర్కశత్వాన్ని ప్రదర్శించడం దుర్మార్గమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలోని అంగన్‌వాడీలను అక్రమంగా ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం జగన్ నియంతృత్వానికి నిదర్శమని అన్నారు. అంగన్‌వాడీల న్యాయబద్ధమైన పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వానికి ఇంత బాధ్యతారాహిత్యమా అని టిడిపి అంగన్‌వాడీ విభాగం అధ్యక్షులు ఆచంట సునీత టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కారు గంజాయి వనాలకు కంచెలా మారి కాపలా కాస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయని లోకేష్ మరో ప్రకటనలో పేర్కొన్నారు.

మద్యం అమ్మకాల సమాచారం తొలగింపు : అచ్చెన్నాయుడు

రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలు, ఆదాయాల సమాచారాన్ని వెబ్‌సైట్ నుంచి తొలగించిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. దీనిని మరలా పునరుద్ధరించాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి బుధవారం లేఖ రాశారు. టిడిపి అనుబంధ సంఘమైన తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ టిడిపి కార్యాలయంలో జరిగింది. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, టిఎన్‌టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ : సజ్జల

రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని జనవరి 19న ఆవిష్కరించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. తాడేపల్లిలో ఈ మేరకు మంత్రులు, ప్రజా ప్రతినిధులతో సజ్జల బుధవారం సమావేశమ య్యారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణను పండగ కార్యక్రమంలా నిర్వహించాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణంతోనే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల పట్ల సిఎం జగన్‌కు వున్న సంకల్పం ఏమిటన్నది రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందన్నారు. రూ.400 కోట్లు ఖర్చు చేసి సిఎం జగన్ ఈ ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం కె నారాయణస్వామి, మంత్రులు తానేటి వనిత, మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మండలి చైర్మన్ మోషేన్‌రాజు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిజిపికి రామ్‌గోపాల్ వర్మ ఫిర్యాదు

రామ్‌గోపాల్ వర్మ తల నరికి తెచ్చిన వారికి రూ.కోటి బహుమానంగా ఇస్తానని ప్రకటించిన అమరావతి పరిరక్షణ వేదిక నాయకులు కొలికపూడి శ్రీనివాసరావు, ఆ మాట అనిపించిన టివి ఛానెల్ యాంకర్ సాంబశివరావుపై డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫిర్యాదు చేశారు. వ్యూహం సినిమా తీసినందుకు తనను చంపేందుకు కుట్ర చేస్తున్నారని సినీ నిర్మాత దాసరి కిరణ్‌తో కలిసి బుధవారం ఫిర్యాదు చేశారు. తన హత్యకు కొలికపూడి శ్రీనివాసరావుతోపాటు యాంకర్ సాంబశివరావు, ఛానెల్ యజమాని బిఆర్ నాయుడు కుట్ర చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

కాకినాడ డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

పర్మినెంట్ చేయాల్సిందే..

- 8వ రోజు కొనసాగిన ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె
- వివిధ రూపాల్లో నిరసనలు
- కొనసాగుతున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

తమను రెగ్యులర్ చేయాలని హెచ్ఆర్, డిఎ ఇవ్వాలని, ప్రతి నెలా ఒకటో తేదీన కచ్చితంగా జీతాలివ్వాలని డిమాండ్ చేస్తూ సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలు కొనసాగించారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని, మెరుగైన హెల్త్ స్కీములు అమలు చేయాలని నినదించారు. ఈ నేపథ్యంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనమూ లేదని, ఉద్యోగుల కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ఉందని విమర్శించారు రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఉద్యోగులు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉద్యోగుల సమస్యలు అజెండాడగా ఏ పార్టీ అయితే ముందుకు వస్తుందో ఆ పార్టీకే మద్దతివ్వాలని సూచించారు.. ఓట్ ఫర్ రెగ్యులర్ నినాదంతో ఎస్ఎస్ఎ ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు చేపట్టారు. అల్లూరి జిల్లా పాడేరులో ఆందోళన చేపట్టారు. వారి పోరాటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె లోకనాథం మద్దతు తెలిపారు. శ్రీకాకుళంలో జ్యోతిరావు పూలే పార్కు వద్ద సమ్మె శిబిరాన్ని నిర్వహించారు. అంతకుముందు పొట్టి శ్రీరాములు కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. కర్నూలు ధర్నా చౌక్‌లో డప్పు కళాకారులు డప్పుల దరువు మోగించి సంఘీభావం తెలిపారు. నంద్యాలలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దగ్గర మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఒంగోలు ప్రకాశం జిల్లాలో అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. మహిళా ఉద్యోగులు కోలాటం ప్రదర్శించారు. బాపట్లలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోన రఘుపతికి వినతి పత్రం అందజేశారు. నెల్లూరు జిల్లాలో చేపట్టిన సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి మాట్లాడారు. ఏలూరులోని కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని పలు సంఘాల నేతలు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం డిఇఒ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. కాకినాడ డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డిఇఒ, కలెక్టర్లకు వినతిపత్రాలను అందించారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో డిఇఒ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరస తెలిపారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరానికి సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జోగారావుకు వినతి పత్రం అందజేశారు. తిరుపతి కార్పొరేషన్, చిత్తూరు కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరం కొనసాగింది.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరాన్ని సందర్శించి రాష్ట్ర ఐటిఐ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఎపి ఎన్‌జిఒ నాయకులు మద్దతు తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో సమ్మె శిబిరం కొనసాగింది. అనంతపురం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో దీక్షా శిబిరం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వీరి ఆందోళనకు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు మద్దతు తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో సమ్మె కొనసాగింది.

సర్పంచుల ప్రత్యక్ష కార్యాచరణ

- జనవరి ఒకటి నుంచి సభలు, సమావేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పంచాయతీరాజ్ చట్టానికి సచివాలయ వ్యవస్థ తూట్లు పొడిచిందన్న ప్రచారం నేపథ్యంలో వాటి విలీనం జరుగుతుందా లేదా అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సచివాలయ వ్యవస్థ పంచాయతీల ఉసురుతీస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీన్ని రద్దు చేయాలని వైసిపి తరపున గెలిచిన సర్పంచులు కూడా డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో సచివాలయ వ్యవస్థను విలీనం చేయాలని కోరుతూ సర్పంచులు పోరాటాలు చేసినా ప్రభుత్వం దాటవేత ధోరణి ప్రదర్శిస్తోంది. పంచాయతీల అధికారులు, విధులు, నిధులన్నీ ప్రభుత్వం నేరుగా లాగేసుకుంటుండటంతో సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మారారు. చిన్న చిన్న పనులు కూడా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులు అధికారాలు చెలాయించలేని పరిస్థితి నెలకొంది. తమ గ్రామాలకు కావాల్సిన నిధులనూ తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామ సచివాలయ వ్యవస్థపై సర్పంచులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు ఉద్యమాలు చేపట్టారు. పంచాయతీల కరెంటు బిల్లులు చెల్లించలేని పరిస్థితి చాలా చోట్ల నెలకొంది. రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పంచాయతీలకు సమాంతర వ్యవస్థ అయిన సచివాలయాలను విలీనం చేయాలని, తమకే అధికారాలు అప్పగించాలని డిమాండ్‌ను సర్పంచులు తెరపైకి తెస్తున్నారు. దీంతోపాటు పలు డిమాండ్లతో జనవరి ఒకటి నుంచి సమర శంఖారావం పేరుతో సభలు ఏర్పాటుచేసి తమ వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఎంపిపి, జెడ్‌పిటిసిలకు రూ.30 వేలు, సర్పంచులు, ఎంపిటిసిలకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, నిధుల మళ్లింపును నిలుపుదల చేయాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,918 మంది సర్పంచులు రాజకీయ పార్టీలకు అతీతంగా పంచాయతీలకు జరుగుతున్న అన్యాయాలను వివరించాలని నిర్ణయించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న విపి సాను

ఉత్సాహంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం

- జెండాను అవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఉత్సాహపూర్తమైన వాతావరణంలో ప్రారంభమైంది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు విపి.సాను అమరవీరుల స్తూపానికి, అల్లూరి సీతారామరాజు, ధీరజ్ రాజేంద్రన్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. భగత్‌సింగ్, మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ సాజి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తదితరులు నివాళులర్పించారు. మహాసభ ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. 'వీరులారా వందనం.. విద్యార్థి అమరులారా వందనం మీ పాదాలకు'... అంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు గీతాలు ఆలపించారు.

అమరులకు నివాళి

ఇటీవల కాలంలో మరణించిన మహనీయలకు మహాసభ సంతాపం తెలిపింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో తొలుత ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, ఎస్ఎఫ్ఐ నేత ధీరాజ్ రాజేంద్రన్, మల్లు స్వరాజ్యం, చెలియ గువేరా (చెగువేరా సోదరి), గద్దర్, శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఇటీవల మరణించిన ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐవి, మాజీ ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు సాను తదితరులు

ఆకట్టుకున్న సభా ప్రాంగణం

అల్లూరి సీతారామరాజునగర్‌లో ధీరజ్ సభ ప్రాంగణం వద్ద 1970 నుంచి 2021 వరకు ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఫోటో ఫ్రేమ్స్ ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సెల్ఫీ ఫ్రేమ్, ఐ లవ్ ఎస్ఎఫ్ఐ, ప్రధాన ద్వారం ఎదురుగా 'మా స్ఫూర్తి' అంటూ దేశ, అంతర్జాతీయ నాయకుల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజానాట్య మండలి కళాకారులు విద్యార్థి ఉద్యమ గీతాలను ఆలపించారు.

ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని విద్యారంగ సమస్యలపై గడిచిన రెండేళ్లల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విశాల ఉద్యమం నిర్వహించామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.అశోక్ తెలిపారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యార్థులు పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభల సందర్భంగా కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్,ధీరజ్ రాజేంద్రన్ ప్రాంగణం అంబేద్కర్ భవన్‌లో బుధవారం కార్యదర్శి నివేదికను ఆయన ప్రవేశపెట్టారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తోన్న విద్యారంగ వ్యతిరేక విధానాలను వివరించారు. విద్యార్థి దశ నుంచే విద్వేషాలను

పెంచి పోషించేలా మోడీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. దేశ చరిత్రను వక్రీకరించడమే కాకుండా, లేనిది ఉన్నట్లుగా పాఠ్యాంశాల్లో చెప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన పదేళ్లలో నిరుద్యోగం మరింత పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దోచిపెట్టడమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని విమర్శించారు.

దీనిలో భాగంగానే విశాఖ ఉక్కు, హైవేలు, పోర్టుల ప్రయివేటీకరణ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మండిపడ్డారు. యూనివర్సిటీలను రాజకీయ హబ్‌లుగా మార్చిందని విమర్శించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తొలి సమావేశంలో ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారని, గడిచిన నాలుగున్నరేళ్లల్లో దీనికి భిన్నంగా వ్యవహరించారని తెలిపారు. విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ పాఠశాలల మూసివేత, ఎయిడెడ్ విద్యాసంస్థలు నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఉద్యమాలను ఒక్కొక్కటిగా వివరించారు. ఎయిడెడ్ విద్యా సంస్థల రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బస్సు యాత్రను గుర్తు చేస్తూ ప్రభుత్వం కొనసాగించిన నిర్బంధాన్ని వివరించారు. ప్రభుత్వ నిర్బంధాలను తట్టుకొని విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. కార్యదర్శి నివేదిక అనంతరం జిల్లాల వారీగా గ్రూపుచర్చలు జరిగాయి. అనంతరం జిల్లాల వారీ నివేదికలను ఆయా జిల్లా కార్యదర్శులు వివరించారు.

ఆందోళనలు .. పోరాటాలు

- జిల్లాలవారీ చర్చల్లో అనుభవాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అశోక్ పెట్టిన నివేదికపై వివిధ జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా నుంచి పవన్‌కుమార్ మాట్లాడుతూ.. హిందూపురం గ్రామీణ విద్యార్థులకు బడి బస్సులు నడపాలని, 1000 మంది విద్యార్థులతో ఆర్‌టిసి డిపో వద్ద ధర్నా చేశామని దాని ఫలితంగా ఆర్‌టిసి బస్సులు వేశారన్నారు. తలుపుల మండలంలో జూనియర్ కళాశాలలో విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన లెక్చలర్‌కు దేహశుద్ధి చేశామన్నారు. ఏలూరు జిల్లా నుంచి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. నూజివీడులో త్రిపుల్ ఐటి కళాశాల విద్యార్థి ఆత్మహత్య ఘటన నేపథ్యంలో నిర్వహించిన ఆందోళనలో విజయం సాధించామన్నారు. ప్రకాశం జిల్లా నుంచి వినోద్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్ సమస్యలపై పోరాటాలు చేస్తున్నామని వివరించారు. కడప జిల్లా నుంచి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో స్థానిక సమస్యల మీద కేంద్రీకరించి పని చేస్తున్నామని తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లా నుంచి సాగర్ మాట్లాడుతూ.. వరదల సమయంలో కేవలం ఒక్క రోజులోనే రూ. 98 వేలు వసూలు చేసి వరద బాధితులకు అందించామన్నారు. విజయనగరం జిల్లా నుంచి రవి, కళ్యాణి మాట్లాడుతూ.. విద్యారంగంలో నూతన మార్పుల వల్ల పాఠశాలలను విలీనం చేయడంతో వేలాదిమంది విద్యార్థులు చదువులకు దూరం అవుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిపామన్నారు. సైకిల్ యాత్ర ద్వారా అనేక సమస్యలను గుర్తించమన్నారు. హాస్టల్లో సమస్యలపై నిరవధిక నిరాహార దీక్షలకు కూర్చున్నామని, అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు. విజయనగరంలో జరిగిన రైలు ప్రమాదంలో క్షతగాత్రులకు 15 మంది ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు రక్తదానం చేశామని వివరించారు.

శ్రీకాకుళం జిల్లా నుంచి హరీష్ మాట్లాడుతూ.. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామన్నారు. ఎచ్చెర్ల మండలంలో బాలయోగి గురుకులంలో విద్యార్థి మృతిపై నాలుగు గంటల పాటు ధర్నా చేసి కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించామని వివరించారు. కాకినాడ జిల్లా నుంచి సాహిత్, శ్రీకాంత్ మాట్లాడుతూ.. మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా 300 మందితో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. కాకినాడ పీజీ సెంటర్లో అధికార పార్టీ నేతలు స్థలాన్ని కబ్జా చేస్తుంటే అడ్డుకున్నామని తెలిపారు. అన్నమయ్య జిల్లా నుంచి నరసింహ మాట్లాడుతూ... ఒక ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని గాయపడగా సంబంధిత యాజమాన్యంపై చర్యలకు ఆందోళన చేపట్టామని, రూ. రెండు లక్షల జరిమానా విధించేలా పోరాటం జరిపామన్నారు.

కృష్ణా జిల్లా నుంచి సమరం మాట్లాడుతూ... కృష్ణ యూనివర్సిటీ హాస్టల్‌లో భవనాలు లేక పలువురు విద్యార్థులు ప్రయివేటు వసతి గృహాలను ఆశ్రయిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారన్నారు. వారికి నష్టపరిహారం ఇప్పించేలా పోరాటాలు జరిపామన్నారు. గన్నవరం పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా మద్యం దుకాణం నడుపుతుండగా ఎస్ఎఫ్ఐగా ఆందోళన చేసి ఆ దుకాణాన్ని మూయించామని తెలిపారు.

రంగాల వారీగా చర్చలు

వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు రంగాల వారీగా కూర్చుని చర్చలు జరిపారు. హాస్టల్స్, సిఎస్ఎన్, విద్యార్థినులు, యూనివర్సిటీలు, సభ్యత్వం, గిరిజన, సాంస్కృతిక రంగం, సోషల్ మీడియా, రాజకీయ విద్య, కేంద్రీకరించని కాలేజీలు, కమిటీలు రంగాలకు సంబంధించిన చర్చలు జరిగాయి. అనంతరం రంగాల వారీగా చర్చల్లో వచ్చిన అంశాలపై ప్రతినిధులు ప్రజెంటేషన్ ఇచ్చారు.

బోల్తాపడిన నూర్పిడియంత్రం

నూర్పిడి యంత్రం బోల్తాపడి ఇద్దరు మహిళలు మృతి

ప్రజాశక్తి- తెర్లాం

విజయనగరం జిల్లా తెర్లాం మండలం అంట్లవార గ్రామంలో ఘోర ప్రమాదం జరిగింది. వరి నూర్పిడి మిషన్ బోల్తాపడి ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... అంట్లవార గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో వరి నూర్పిడి పనికి అదే గ్రామానికి చెందిన ఏడుగురు మహిళా కూలీలు వెళ్లారు. పని ముగించుకున్న తర్వాత నూర్పిడి యంత్రాన్ని తరలిస్తున్న వాహనంపై కూలీలు ఎక్కి గ్రామానికి బయలుదేరారు. పొలం గట్టు ఎక్కుతుండగా మిషన్ బోల్తా పడింది. మిషన్ కింద గంటా రమణమ్మ (35), భీమసింగ్ శాంతి (37) పడిపోయి అక్కడిక్కడే మరణించారు. రమణమ్మకు భర్త ధనుంజయరావు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శాంతికి భర్త సంగమేశ్వరరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను రాజాంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తి

- సంస్థ ఛైర్మన్ దొరబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మాణంలో ఉన్న గృహాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ దావులూరి దొరబాబు సూచించారు. విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం 34వ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 19.13 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, ఇంత వరకు 6.30 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, వచ్చే డిసెంబరు నాటికి మొత్తం ఇళ్లు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు జి లక్ష్మీశా మాట్లాడుతూ.. గృహ నిర్మాణాలతో కొత్తగా 17 వేల పంచాయతీలు రూపొందుతాయన్నారు. సంస్థ పురోగతి గురించి సభ్యులకు జెఎమ్‌డి ఎం శివప్రసాద్ వివరించారు. బోర్డు డైరెక్టరు, సీనియర్ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు బి చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీరు జివి ప్రసాద్, సూపరింటెండెంటు ఇంజినీర్లు సి జయరామాచారి, నాగభూషణం, వెంకటరెడ్డి, చీఫ్ జనరల్ మేనేజరు ఎన్ అన్నపూర్ణ, జనరల్ మేనేజరు శ్రీరాములు పాల్గొన్నారు.


అమెరికాలో ప్రమాదం జరిగిన ప్రాంతం

నాగేశ్వరరావు, సీతామహాలక్ష్మి దంపతులు (ఫైల్)

కుమార్తె నిషిద్ధతో నవీనగంగ (ఫైల్)

కుమారుడు కృతిక్‌తో లోకేష్ (ఫైల్)

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- అమలాపురానికి చెందిన ఐదుగురు దుర్మరణం
- మృతులు ముమ్మిడివరం ఎంఎల్ఎ సతీష్ చిన్నాన్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- అమలాపురం, ముమ్మిడివరం

అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. టెక్సాస్ హైవేలో అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతులు ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ చిన్నాన్న కుటుంబ సభ్యులు.

కుమార్తెను చూసేందుకు వెళ్లి...

అమలాపురం పట్టణానికి చెందిన పొన్నాడ నాగేశ్వరరావు ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్‌కు స్వయానా చిన్నాన్న. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. మూడో కుమార్తె నవీన గంగ తన భర్త, కుమారుడు, కుమార్తెతో కలిసి అమెరికాలో ఉంటున్నారు. వారం క్రితం నాగేశ్వరరావు, ఆయన భార్య సీతామహాలక్ష్మి అమెరికాలో ఉంటున్న కుమార్తె, అల్లుడు, మనువళ్లను చూసేందుకు వెళ్లారు. మంగళవారం సాయంత్రం నాగేశ్వరరావు దంపతులు, కుమార్తె కుటుంబంతో పాటూ అమెరికాలోనే ఉంటున్న మరో ముగ్గురు బంధువులతో కలిసి వ్యాన్‌లో బయటకు వెళ్లారు. వీరు టెక్సాస్ హైవేపై వెళుతుండగా ట్రక్కు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో పొన్నాడ నాగేశ్వరరావు (65), ఆయన భార్య సీతామహాలక్ష్మి (59), కుమార్తె నవీన గంగ (35,) మనువడు కృతిక్ (7), మనువరాలు నిషిద్ధత (9) అక్కడికక్కడే మృతి చెందాడు. అల్లుడు లోకేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఆయన టెక్సాస్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఎంఎల్ఎ పొన్నాడ ఇంట విషాదం

ఈ ఘటన నేపథ్యంలో అమలాపురంలోని ఎంఎల్ఎ పొన్నాడ ఇంట విషాదం నెలకొంది. ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్, ఆయన చిన్నాన్న నాగేశ్వరరావు కుటుంబాలు అమలాపురంలోనే నివాసం ఉంటున్నాయి. నాగేశ్వరరావు అమలాపురంలో టింబర్ డిపో నడుపుతున్నారు. స్థానికంగా అందరిలో తలలో నాలుకగా ఉండేవారు. ఆయన మరణంతో అమలాపురంలో విషాదం చేటుచేసుకుంది. మరణవార్త తెలియగానే పొన్నాడ ఇంటికి పలువురు నాయకులు వెళ్లి పరామర్శించారు.

రైతులకు శరాఘాతంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

- భూ హక్కులు కాపాడేందుకు చట్టంలో సవరణలు తేవాలి
- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఎపి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రైతులు, భూ యజమానుల పాలిట శరాఘాతంగా మారనుందని రైతు సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థిరాస్తులకు సంబంధించిన యాజమాన్య హక్కులు కాపాడేందుకు చట్టంలో సవరణలు తీసుకురావాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జనవరి నెల 4, 5 తేదీల్లో జిల్లా స్థాయిలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, ప్రజల స్థిరాస్తుల వివాదాలను పరిష్కరించే అధికారం సివిల్ కోర్టులకు తప్పించి రెవెన్యూ ట్రిబ్యునల్‌కు అధికారాలు కట్టబెట్టే భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కూడా రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. విజయవాడలోని దాసరి భవన్‌లో 'భూ హక్కుల చట్టం–లోపాలు' అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘాల ప్రతినిధులు, న్యాయ నిపుణులు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఆదేశాల మేరకు కార్పొరేట్ సంస్థలకు భూ సేకరణకు అనుకూలంగా నీతి ఆయోగ్ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందన్నారు. రాష్ట్రంలో ఈ చట్టం అమలైతే భూ స్థిరాస్థిదారుల భూ హక్కులు హరించబడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని, అంబానీ, అదానీలకు నీతి ఆయోగ్ ద్వారా లాభాలు చేకూర్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చట్టాలు తీసుకొచ్చిందన్నారు.

భూ హక్కుల చట్టంలో 69 సెక్షన్లు ఉండగా, అందులో 7, 9, 13, 37, 46, 64 వివాదంతో కూడుకుని, యజమానులకు నష్టాలను కలిగించే సెక్షన్లుగా పరిగణించాలని వక్తలు పేర్కొన్నారు. రాష్ట్రంలో 535 సివిల్ కోర్టులు ఉన్నా, అధికారులతో ఏర్పాటు చేసిన 26 రెవెన్యూ ట్రిబ్యునల్‌తో వివాదాలను పరిష్కరించడం ఎలా సాధ్యమని వక్తలు ప్రశ్నించారు. కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన విధంగా ఎపి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమ బాట పట్టాలని వక్తలు పిలుపునిచ్చారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, మర్రాపు సూర్యనారాయణ, ఎపి కౌలు రైతుల సంఘం నాయకులు పి జమలయ్య, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాసరెడ్డి, ప్రత్యేక హోదా సాధన కమిటీ కన్వీనరు చలసాని శ్రీనివాసరావు, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు యు వీరబాబు, జాగృతి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరీదు ప్రసాద్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చలసాని అజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు నామాల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెబి సుందర్ పాల్గొన్నారు.

హెల్త్ టెండర్‌లో 'వయసు' నిబంధన తొలగించండి

- టిటిడి ఇంజనీర్‌కు ఛైర్మన్ ఆదేశం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టిటిడి హెల్త్ టెండర్‌లో వయస్సు నిబంధన తొలగించి, ఏ ఒక్క కార్మికుడ్ని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని టిటిడి చీఫ్ ఇంజనీర్‌కు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆదేశించారు. టిటిడి హెల్త్ టెండర్లో 45 ఏళ్లు పైబడిన కార్మికులను విధుల్లోకి తీసుకోకూడదంటూ కొత్తగా పెట్టిన నిబంధనను తొలగించాలని, విధుల్లో ఉన్న కార్మికులను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో టిటిడి బోర్డు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు టి సుబ్రమణ్యం మాట్లాడుతూ టిటిడి హెల్త్ విభాగంలో 75 శాతం మంది మగవారిని, 25 శాతం మంది మహిళలను తీసుకోవాలని కొత్త నిబంధనలు పెట్టారని, కాంట్రాక్టర్లు కొత్త నిబంధనలను పాటిస్తే హెల్త్ విభాగంలోనూ, ఎఫ్ఎంఎస్ విభాగంలోనూ పనిచేస్తున్న దాదాపు మూడు వేల మంది కార్మికులను విధులకు దూరమవుతారని తెలిపారు. దీనిపై టిటిడి ఛైర్మన్ స్పందిస్తూ కొత్త నిబంధనలు పెట్టిన విషయం తనకు తెలియదని చెప్పారు. వెంటనే టిటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావుకు ఏ ఒక్క కార్మికుడిని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె వేణుగోపాల్, నాయకురాలు పి బుజ్జి ఉన్నారు.

ప్రపంచతంత్రంలో విద్యార్థుల ప్రదర్శన

ఒకే రోజు ఏడు నాటికలు

- నంది నాటకోత్సవాల్లో అద్భుత నటనతో ఆకట్టుకుంటున్న నటీనటుల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రదర్శిస్తున్న నంది నాటకోత్సవాలు బుధవారం ఐదో రోజు ఆహ్లాదభరితమైన వాతావరణంలో కొనసాగాయి. నాటక ప్రదర్శనలను తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఐదో రోజు ఏడు నాటికలు ప్రదర్శించారు. మొదటి తెలుగు వచన వాఙ్మయాచార్యుడిగా గుర్తింపు పొందిన రచయిత మిరియాల లక్ష్మీపతి శ్రీకాంత కృష్ణమాచార్యులు జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'కృష్ణమాచార్యులు' నాటకం సభికులను ఆకట్టుకుంది. 'ప్రపంచతంత్రం' బాలల నాటికను విజయవాడకు చెందిన న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ప్రదర్శించారు. విన్నకోట రాజేశ్వరి రచనకు డాక్టర్ ఎంఎస్ చౌదరి దర్శకత్వం వహించారు. డాక్టర్ రామన్ ఫౌండేషన్, సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారి విజ్ఞాన భారతం సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. గుంటూరు వారు అభినయ ఆర్ట్స్ రూపొందించిన 'అతీతం' నాటికలో వింత జబ్బులా తయారైన ప్రంచీకరణను, దాని ఫలితాలను విశ్లేషిస్తూ ప్రదర్శించారు. అహంకారం, అపార్థం ఎంతటి పతనానికైనా దారితీస్తాయని రుజువు చేసిన 'కపిరాజు' నాటిక సభికులను ఆకట్టుకుంది. మనుషుల్లో మానవత్వం మంటగలసిపోయి, జాతి, మత ద్వేషాలతో దేశాలు రగిలిపోతున్న అంశాల ఆధారంగా రూపొందించిన 'కొత్తపరిమళం' నాటిక సందేశాత్మకంగా సాగింది. పిన్నమనేని మృత్యుంజయరావు రచనకు ఆర్.వాసుదేవరావు దర్శకత్వం వహించిన 'రాతిలో తేమ' నాటిక విశేషంగా ఆకట్టుకుంది. మానవత్వానికి, దానవత్వానికి మధ్య జరిగిన సంఘర్షణను ఇతివృత్తాంతంతో ంచి సందేశమిచ్చింది. నాటికల ప్రదర్శనల్లో ఎఫ్‌డిసి ఛైర్మన్ పోసాని కృష్ణమురళీ తదితరులు పాల్గొన్నారు.

భారీగా గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - చింతపల్లి, సీలేరు, కొయ్యూరు (అల్లూరి జిల్లా)

ఒడిశా నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలుతున్న 725 కిలోల గంజాయిని విశాఖ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ కోటిన్నర రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేసు వివరాలను చింతపల్లిలో జిల్లా అదనపు ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన సోనాల్ కిషన్ కాలే, సచిన్ లక్ష్మణ్ కాలే, మరో ముగ్గురు కలిసి అశోక్ లేలాండ్ గూడ్స్ ట్రక్‌లో గంజాయిపై చెట్టు కొమ్మలు కప్పి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టిఆర్‌సి క్యాంపు వద్ద పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా 28 గోనె సంచుల్లో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు పరారీలో ఉండగా వారి కోసం గాలిస్తున్నారు. నిందితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1300 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న జికె.వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణలను ఎఎస్‌పి అభినందించారు.

చీడిపాలెం జంక్షన్ వద్ద..

కొయ్యూరు మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద 88 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను ఎస్ఐ రాజారావు మీడియాకు వెల్లడించారు. ఒడిశా నుంచి అనకాపల్లి జిల్లా తుని వైపునకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నామని, ఐదుగురిని అరెస్టు చేశామని తెలిపారు.

సంపాదకీయం

ఉద్యమాంధ్ర

రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. కొద్ది రోజుల క్రితం వరకు వైసిపి, టిడిపిల రాజకీయ వ్యూహ, ప్రతి వ్యూహాలకే పరిమితమైన రాష్ట్ర ముఖ చిత్రం అనూహ్యంగా కొత్తరూపు నంతరించుకుంది. విమర్శలు, ప్రతి విమర్శలు, అరెస్టులు, బెయిళ్ల వార్తలు, యాజమాన్యాల సొంత అజెండాలతో నిండిపోయిన దినపత్రికలు, టివి ఛానళ్లలో ఒక్కసారిగా బడుగుజీవుల వెతలు ప్రత్యక్షమయ్యాయి. పెరుగుతున్న ధరలు, చాలీచాలని జీతాలు, పేదలకు అందని విద్య, వైద్యం తదితర అంశాలు చర్చనీయాంశంగా మారాయి. సామాన్యుల నిరసనలు, నినాదాలు వార్తాంశాలుగా మారాయి. పరస్పర దాడులకే పరిమితమై ప్రజల సమస్యలను విస్మరించిన అధికార, ప్రధాన ప్రతిపక్షాలు అనివార్యంగా వాటి గురించి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆడిందే ఆటగా సాగిన అధికార పక్షానికి ఒక్కసారిగా ఉక్కపోత ప్రారంభమైంది. పదిహేను రోజుల క్రితం అంగన్‌వాడీల సమ్మెతో ప్రారంభమైన ఈ పరిస్థితి రోజురోజుకీ ఉధృతమౌతోంది. ధరాభారం, ఆదాయ పంపిణీలో అసమానతలు సామాన్యులు భరించలేని స్థితికి చేరిన విషయం అంతకు కొద్ది రోజుల ముందునుండే కనిపిస్తున్నప్పటికీ పిల్లికి గంట కట్టిన ఘనత మాత్రం అంగన్‌వాడీలదే! ఇప్పుడు ఒకరి తరువాత ఒకరుగా సామాన్యులు గళం విప్పుతున్నారు. ఇన్నాళ్లు పంటిబిగువున భరించిన కష్టాలను ఇంకా మోయడం తమ వల్ల కాదని తేల్చి చెబుతున్నారు. సమస్యల చిట్టాను సర్కారు ముందు పెట్టి పరిష్కరించి తీర్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ఫలితంగా రాష్ట్రం ఇప్పుడు సమ్మె జెండాను ఎత్తింది. ఆందోళనా ప్రదేశ్‌గా, ఉద్యమాంధ్రగా మారింది.

అంగన్‌వాడీలు, వారి తరువాత సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, ఇప్పుడు మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి దిగారు. వీరి ఆందోళనలు రోజురోజుకీ తీవ్రమౌతున్నాయి. అదే సమయంలో వివిధ తరగతులకు చెందిన చిరుద్యోగులు, కార్మికులు కూడా పోరాట పథం వైపు అడుగులు వేస్తున్నారు. ఆశా, విద్యుత్, కెజిబివి, పంచాయతీ రాజ్ ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. వివిధ విభాగాలకు చెందిన పనిని తమకే అప్పగించి మోపలేని భారాన్ని మోపుతున్నారన్న అసంతృప్తిలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్న సంగతి తెలిసిందే. సమ్మెలో ఉన్న అంగన్‌వాడీల బాధ్యతలను తమకు అప్పగించడాన్ని వారు బాహాటంగానే తప్పుపట్టారు. అనేక చోట్ల ఆ పనులను చేయడానికి నిరాకరించినట్లు కూడా వార్తలు వచ్చాయి. వీరిలో నెలకొన్న అసంతృప్తి ఎప్పుడు బద్దలవుతుందో తెలియని స్థితి నెలకొంది. గత ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాత పెన్షన్ స్కీమ్ అమలు విషయంలో మారిన ప్రభుత్వ వైఖరిపట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో నెలకొన్న ఆగ్రహాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనవసరం లేదు. వీరందరి విషయం ఒక తీరైతే వాలంటీర్ల అంశం మరోతీరు. ముఖ్యమంత్రి నుండి మంత్రులు,ఎంఎల్‌ఏల వరకు వాలంటీర్లకు తమ పార్టీ కార్యకర్తలుగా పదేపదే సర్టిఫికేట్లు ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ వాలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసిందంటే వారిపై వైసిపి ముద్ర ఎంతో అర్థం చేసుకోవచ్చు. ఆ వాలంటీర్లే ఇప్పుడు తిరుగుబావుటా ఎగురవేస్తూ సమ్మె నోటీసులు ఇస్తున్నారు.

వివిధ తరగతులకు చెందిన శ్రమజీవుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం భిన్నమైన వైఖరి తీసుకుంటుండటం ఆందోళనకరం. అంగన్‌వాడీలతో తాజాగా జరిపిన చర్చలు, బుధవారం నాటి ఆందోళనల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు వ్యవహరించిన తీరు, విజయవాడలో నిరసన శిబిరాన్ని కూల్చివేసిన వైనం తీవ్ర అభ్యంతరకరం. చర్చల సందర్భంగా అంగన్‌వాడీల సమస్యలు ముఖ్యమంత్రికి తెలియవని మంత్రులు చెప్పడం బాధ్యతారాహిత్యం! ఉష్ట్రపక్షుల మాదిరి నటించాలని ప్రభుత్వ పెద్దలు అనుకుంటే అనుకోవచ్చు. కానీ, ప్రజలు అమాయకులు కారు. వారు ప్రతివిషయాన్ని గమనిస్తూనే ఉంటారు. ధరాఘాతానికి దుర్భరమౌతున్న జీవితాలను వారు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు. అందుకే అంగన్‌వాడీల పట్ల ఆ సౌహార్ధత, సంఘీభావం వ్యక్తమవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని సమస్యలు పరిష్కరిస్తారో... తెగేదాకా లాగి సామూహిక ఆగ్రహానికి గురవుతారో ఏలినవారే తేల్చుకోవాలి.

మహనీయుల మాట



అమెరికా ఆరోగ్యవంతమైన శరీరంలా కనిపించడానికి మూడు నిరోధకాలు పనిచేస్తున్నాయి. అవే దేశ భక్తి, నైతికత, ఆధ్యాత్మిక జీవితం. వీటి డొల్లతనాన్ని బట్టబయలు చేయగలిగితే అమెరికా లోపలి నుంచే కూలిపోతుంది.

-జోసెఫ్ స్టాలిన్

వ్యాఖ్య

కేరళ గవర్నర్ దిక్కుమాలిన చర్యలు

> ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రవర్తన రాజ్యాంగబద్ధమైన ఆ పదవిలో ఉండే వ్యక్తి పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటినీ ఉల్లంఘించేదిగా ఉంది. ముఖ్యమంత్రిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా ఆయన చేస్తున్న బెదిరింపులు, దూషణలను కేరళ ప్రజలు సహించరు. గవర్నర్ దిక్కుమాలిన చర్యలను ఉపయోగించుకుని రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచుకోవచ్చని భాజపా భావిస్తే అంతకంటే దారుణమైన పొరపాటు ఇంకొకటి ఉండదు.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లోని గవర్నర్లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లే సాధనాలుగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివద్ధి కార్యకలాపాలు నెరవేరకుండా ఇబ్బందులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు.

కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పాత్ర తీవ్ర విఘాతం కలిగించేదిగాను, అసహ్యకరంగాను ఉంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఎనిమిది బిలులను ఆయన ఆమోదం తెలపడం కానీ, బిల్లులను పున్ణ పరిశీలన కోసం అసెంబ్లీకి తిరిగి పంపడం కానీ చేయకుండా అలానే తొక్కిపట్టి ఉంచుతున్నారు. వీటిలో రెండు బిల్లులను రెండేళ్లుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీ ఆమోదించిన బిలులను తొక్కిపట్టుకు కూర్చొన్న పంజాబ్ గవర్నర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పందిస్తూ, గవర్నర్‌కు అలాంటి హక్కు లేదని స్పష్టం చేసింది.

ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని రాజ్‌భవన్ కార్యదర్శిని ఆదేశించింది. ఇంతలో గవర్నరు ఒక బిల్లుకు ఆమోదం తెలిపి, మిగతా ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 ప్రకారం, కొన్ని బిల్లులను మాత్రమే రాష్ట్రపతికి పంపవచ్చు కాబట్టి ఇది ఒక మోసపూరిత చర్య. ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపడం ద్వారా, వాటిని శాశ్వతంగా పాతర వేయడానికి వీలు కల్పించడమే. రాష్ట్రపతికి నివేదించిన బిల్లులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలీదు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ లేనందున వాటిని నిరవధికంగా నిలిపివేయబడతాయి.

ఇటువంటి చర్యల ద్వారా అసెంబ్లీ శాసన నిర్మాణ అధికారాలను అడ్డుకోవడంతో పాటు, ఖాన్ ఇప్పుడు ఆరెస్సెస్- బిజెపి సిబ్బందితో విశ్వవిద్యాలయ నిర్ణయాధికార సంస్థలను నింపేందుకు బరితెగించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో గవర్నర్ విశ్వవిద్యాలయ సెనేట్‌లో నిర్దిష్ట సంఖ్యలో నామినేటెడ్ సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. కేరళ యూనివర్శిటీ విషయానికి వస్తే, 23 మంది నామినేటెడ్ సభ్యులలో, 17 మందిని ఛాన్సలర్, ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. 17 నామినేటెడ్ సీట్లలో ఇద్దరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు, సాంస్కతిక సంస్థలు, మీడియాకు చెందినవారు ఉన్నారు. సాధారణంగా, నామినేషన్ ప్రతిపాదనలను విశ్వవిద్యాలయంపంపుతుంది. అలా వచ్చిన జాబితాను ఛాన్సలర్ ఆమోదిస్తారు. ప్రత్యేకించి ఈ విషయంలో యూనివర్సిటీలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులనే వర్శిటీ అధికారులు ప్రతిపాదించడం జరిగింది.

అయితే, ఈ కేసులో ఛాన్సలర్‌గా, అన్ని సంప్రదాయాలు, ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా అన్ని సెనేట్ సీట్లను సంఘ్ పరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపేశారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యుమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగాల్లో మెరిట్ ప్రాతిపదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఎబివిపికి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం.

కాలికట్ యూనివర్శిటీ సెనేట్‌కు కూడా అదే పద్ధతిలో నామినేట్ చేశారు. ఇక్కడ కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన వారే నామినేట్ అయ్యారు.

కేరళలోని ఉన్నత విద్యాసంస్థలను కాషాయీకరించేందుకు గవర్నరు ఈ విధంగా బరితెగించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), యువజన, ఉపాధ్యాయ సంఘాలు, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ తీవ్రంగా నిరసించాయి. కాలేజీలు, యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ఆందోళనలు ఉధృతమయ్యాయి. నలుగురు ఎబివిపి విద్యార్థులను సెనేట్‌కు ఎంపిక చేసిన గవర్నరు చర్యపై హైకోర్టు ఇప్పటికే స్టే విధించింది.

విద్యార్థులనుంచి పెద్దయెత్తున నిరసనలు వ్యక్తమవడంపై గవర్నర్ అసహనంతో రగిలిపోయారు. తన దురుసు ప్రవర్తనతో ఘర్షణలు సృష్టించేందుకు యత్నించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రాయోజిత ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాలికట్ యూనివర్సిటీని సందర్శిస్తానని ఆయన ప్రకటించారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కాకుండా క్యాంపస్‌లోని యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో బస చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. విద్యార్థులు నిరసన తెలిపితే వారిని ముఖ్యమంత్రి పంపిన క్రిమినల్స్ అంటూ వారిని దుర్భాషలాడనారంభించారు.

గెస్ట్ హౌస్‌లో బిజెపి నేతలతో సమావేశమైన అనంతరం ఆయన రాజ్‌భవన్ ద్వారా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు, అందులో "రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం పతనానికి ఇది నాంది" అని పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం ఆయన రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని ప్రకటించే విషయం గురించి మాట్లాడారు.

ఉన్నత విద్యను కాషాయీకరించేందుకు గవర్నరు చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి ఫెడరేషన్, ఇతర ప్రజాస్వామిక సంస్థలు నిరంతర పోరాటం సాగిస్తుండగా, కాంగ్రెస్ , దాని అనుబంధ విద్యార్థి సంఘం అత్యంత గర్హనీయమైన వైఖరిని తీసుకున్నాయి. నామినేటెడ్ సీట్లను ఆర్‌ఎస్‌ఎస్‌తో భర్తీ చేసిన గవర్నర్ చర్య తప్పు అని కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) కానీ, కాంగ్రెస్ పార్టీ కానీ ఇప్పటివరకు ఖండించిన పాపాన పోలేదు.. వారి గుడ్డి మార్క్సిస్ట్ వ్యతిరేక వైఖరి ఆరెస్సెస్ సిబ్బంది ఉన్నత విద్యలో చొరబాటును, దాని వల్ల ఉన్నత విద్యకు ఎదురయ్యే ముప్పును విస్మరించేలా చేస్తుంది.

ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రవర్తన రాజ్యాంగబద్ధమైన ఆ పదవిలో ఉండే వ్యక్తి పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటినీ ఉల్లంఘించేదిగా ఉంది. ముఖ్యమంత్రిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా ఆయన చేస్తున్న బెదిరింపులు, దూషణలను కేరళ ప్రజలు సహించరు. గవర్నర్ దిక్కుమాలిన చర్యలను ఉపయోగించుకుని రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచుకోవచ్చని భాజపా భావిస్తే అంతకంటే దారుణమైన పొరపాటు ఇంకొకటి ఉండదు.

– పీపుల్స్ డెమొక్రసీ సంపాదకీయం
(డిసెంబర్ 20, 2023)

కవితలు

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..!

మాట తప్ప ను..మడమ తిప్పనని
అంగన్వాడీల ఆడ బిడ్డలకు కూడా
అందమైన శుద్ధ అబద్ధాలు చెప్పి
అందలమెక్కిన అధికారమా..!

ఎన్ని కల కు ముందు ఊరూరా తిరిగి
వేతనాలను పెంచుతానని మమ్మల్ని ఊరించావు..!
ఐదేళ్లు గడిచినా మా డిమాండ్లు ను
నెర వేర్చమని మూకుమ్మడిగా నిరసనలకు దిగితే
మీ నోట మాటరాదు ...ఇదేమి చోద్యం..?

మా హామీ లు భగవద్గీత అని అంటివి
మా వాగ్దానాలు పరిశుద్ధ గ్రంథం అన్నావు
మా మాట తిరుగు లేని ఖురాన్ అని కితాబు నిచ్చావు
ఇపుడు మా కిచ్చిన హామీ లను తక్షణం
అమలు చేయమంటే నీళ్ళు నములు తున్నారెందుకు??

అంగన్వాడీ కేంద్రాలలో అనాదిగా
అతి తక్కువ జీతాలతో తల్లీ బిడ్డలకు
అలు పెరుగక సేవ లందిస్తున్న చిరుద్యోగులం..!
సేవలు లేకుండా దోవన పోయే దానయ్యలకు
హాయిగా వేలాది కోట్లు తాయిలాలు అందిస్తున్నావు ..!
పెరుగుతున్న ధరలకు సరి సమానంగా
మా వేతనాలు పెంచమని ప్రాధేయపడుతుంటుంటే
మీలో కాస్త కనికరం లేదు ..? మా పై మమకారం మగ్యం ??
మా ఆందోళనలను తీవ్రంగా ఉధతం చేస్తాం ..!
మహిళా శక్తి ఏమిటో... మీకు తెలిసేలా చేసి చూపుతాం..!!!

– జి.సూర్యనారాయణ, దివిసీమ.
(అంగన్వాడీ ఉద్యోగులు ఆందోళన కు మద్దతుగా)

విశ్లేషణ

సంక్షోభంలో కూరుకుపోతున్న భారతీయ వైద్యరంగం

> కోవిడ్ సమయంలో వైద్యరంగంపై ప్రజల్లో దారుణమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఆ సంక్షోభాన్ని డబ్బుగా మార్చుకునే ప్రయత్నాలు చేశారని బాధ్యతగల పౌరులు డాక్టర్లను విమర్శించారు. కోవిడ్ ముగిసిన తర్వాత కూడా ఆనాటి స్థాయిలోనే ఆదాయాలను డాక్టర్స్ ఆశిస్తున్నారని చాలామంది సామాన్యులు నమ్ముతున్నారు. ఎంత చిన్న సమస్యతో డాక్టర్ని కలిసినా కొన్ని వేల రూపాయలు కేవలం పరీక్షల పేరిట ఖర్చు అవుతుంది అనే అపవాదును వైద్యులు పోగొట్టుకోవాలి. ప్రతి వైద్య విద్యార్థి తప్పనిసరిగా తమ యొక్క విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. జబ్బులను లోతుగా అధ్యయనం చేయాలి. వీలైనంత తక్కువ, తప్పనిసరైన పరీక్షలతో క్లినికల్ డయాగ్నోసిస్ చేసే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే డాక్టర్లను తమకు మేలు చేసేవారిగా ప్రజలు భావిస్తారు. లేకపోతే డాక్టర్లు, హాస్పిటల్స్ సమాజానికి గుదిబండలు అని ప్రజలు నిశ్చయించు కొంటారు.

డా॥ యనమదల మురళీకష్ణ

మనదేశంలో మూడు, నాలుగు దశాబ్దాల క్రితం, వైద్య రంగంలో సంక్షోభం అంటే... తగిన సంఖ్యలో వైద్యులు – అనుబంధ సిబ్బంది లేకపోవడం మూలాన రకరకాల జబ్బులు విజంభించడం... మౌలిక వసతులు లేక వైద్యరంగం పూర్తిస్థాయిలో పనిచేయలేక పోవడంగానే అందరికీ తెలుసు. అయితే ప్రైవేట్ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు గాను కావలసిన హాస్పిటల్ పడకల సంఖ్యను తగ్గించడంతో పాటు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన నిబంధనలు సడలించడంతో ఇబ్బడిముబ్బడిగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలు పుట్టుకొని వచ్చాయి. ఇంకా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చెయ్యాలి అనే విధానపరమైన నిర్ణయంతో మరిన్ని మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. ఎంబీబీఎస్ సీట్లతో పాటు, పోస్ట్ గ్రాడ్యుయేషన్, సూపర్ స్పెషాలిటీ మెడికల్ సీట్లు కూడా చాలా ఎక్కువగా పెరిగాయి.

2021 నవంబర్ నాటికి మనదేశంలో 13 లక్షల మంది డాక్టర్లు భారత మెడికల్ కౌన్సిల్ తో రిజిస్టర్ అయి ఉన్నారు. ప్రస్తుతం మనదేశంలో పదివేల మంది ప్రజలకు 13 మంది వైద్యులు (వెయ్యికి 1.3 డాక్టర్స్) అందుబాటులోకి వచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించే వెయ్యి జనాభాకు ఒక డాక్టరు కంటే ఇప్పటికే ఇక్కడ ఎక్కువగా డాక్టర్లు ఉన్నారు.

2009 సంవత్సరంలో దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 35,000 కాగా, 2023 నాటికి అది 1 లక్షా 8,500 సీట్లకు చేరుకొంది. వీటిలో దాదాపు సగం ప్రైవేటు కాలేజీలవి. సగం ప్రభుత్వ మెడికల్ కాలేజీలవి. అనగా 13,000 మంది ప్రజలకు ఒక ఎంబీబీఎస్ సీటు చొప్పున అందుబాటులోకి వచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో వైద్యులు ఉన్నప్పటికీ, మన దేశంలోనే అత్యధికంగా ఉండే అనేక సాంక్రమిక వ్యాధుల విషయంతో సహా ఏ జబ్బుకీ... ప్రపంచం అంతా అనుసరించగల ఏ వైద్య చికిత్స మార్గదర్శకాలనూ... మన వైద్యులు రూపొందించకపోవడం అవమానకరమైన విషయం. దీనితోనే మన వైద్యుల, చదువుల నాసితనాన్ని తెలుసుకోవచ్చు.

2025 – 26 నుండి పది లక్షల మందికి 100 ఎంబీబీఎస్ సీట్లు చొప్పున అందుబాటులోకి తేవాలని నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయించింది. అంటే పదివేల మంది ప్రజలకు ఒక ఎంబీబీఎస్ సీటు... రెండవ బ్యాచ్ బయటికి వచ్చే సరికల్లా 5000 మంది జనానికి ఒక ఎంబిబిఎస్ సీట్ అవుతుంది... మరో బ్యాచ్ బయటకు వస్తే 2500 మందికి ఒక వైద్యుడు అవుతాడు. అలా రాను రాను తక్కువ మంది ప్రజలకి ఎక్కువ మంది డాక్టర్లు కానున్నారు. వీరంతా ఇప్పటికే ఉన్న డాక్టర్లకు అదనం. రానున్న సంవత్సరాలలో డాక్టర్లకు తగినంత మంది పేషెంట్లు వచ్చే అవకాశాలు తక్కువ.

గతంలో మన రాష్ట్రంలో ఇదేవిధంగా ఇబ్బడి ముబ్బడిగా వచ్చిన బిఈడి కాలేజీలు, లా కాలేజీలు, ఇంజినీరింగ్, బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలతో అనేకమంది ఆయా పట్టాలను పొందారు. అయితే వారిలో అనేకమంది నిర్దేశితమైన వత్తిలో కాకుండా... నిరుద్యోగులు గానూ, గుమస్తాలు – సూపర్వైజర్లు వంటి చిరు ఉద్యోగులుగానూ ఉండిపోవడం మనందరికీ తెలిసిందే. నిజానికి, సమాజం యొక్క అవసరాలకి మించిన సంఖ్యలో వత్తిదారులను – నిపుణులను తయారు చేసుకోవడం అనేది ప్రభుత్వ / సమాజ వనరులను దుర్వినియోగపరచటమే, వధా చేయడమే.

తక్కువ వైద్యశాల పడకలు – పేషెంట్లు మాత్రమే ఎక్కువ మంది విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకోవడానికి లభ్యం కావడం ఇబ్బందికరమైన పరిణామం. అందుమూలంగానే, మన వైద్య విద్యార్థులలో ప్రమాణాలు రాను రాను తీసికట్టుగా ఉంటున్నాయి. పరీక్షలలో మంచి మార్కులు పొంది వైద్యులైన వారు కూడా, తమ విద్యార్థి కాలంలో చూడని జబ్బు ఎదురైనప్పుడు దానిని గుర్తించే పరిస్థితి అరుదు. తక్కువ మంది ఎంబిబిఎస్ స్టూడెంట్స్ కి ఎక్కువ మంది పేషెంట్లను తమ విద్యార్థి దశలోనే పరీక్షించే అవకాశం ఉండి తీరాలి. అప్పుడు మాత్రమే తమ ప్రాంతంలోనూ, దేశంలోనూ తలెత్తే అనేక రకాల జబ్బులను చూసే అవకాశం ఉంటుంది. తదుపరి వత్తిలో రాణించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించగల అవకాశాలు ఉంటాయి.

వైద్య వత్తి అనేది ప్రధానంగా పేషెంట్లను చూసి, పరీక్షించి తెలుసుకొనేది, పుస్తకాలలో చదివి నేర్చుకొనేది కాదు. పేషెంట్ యొక్క లక్షణాలను తెలుసుకొని, చిహ్నాలను గుర్తించి, తప్పనిసరి అయిన కొన్ని రక్త – ఇతర పరీక్షలను చేసి వ్యాధి నిర్ధారణ చేసే 'క్లినికల్ డయాగ్నోసిస్' అనేది ఇప్పటి తరం డాక్టర్లకు దాదాపుగా తెలియదు. కేవలం పైపైన ప్రశ్నలతో, అరకొర శరీర పరీక్షతో తమ పని ముగిసింది అనుకుంటున్నారు. లెక్కకు మిక్కిలిగా పరీక్షలను సూచించి, పేషంటు పైన మోయలేని ఆర్థిక బరువుని మోపుతున్నారు. వైద్యరంగంతో సమాంతరంగానో, అంతకంటే ఎక్కువగానో వ్యాధి నిర్ధారణ (డయాగ్నొస్టిక్) రంగం పెద్ద పరిశ్రమగా వర్ధిల్లుతున్నది.

తక్కువ మంది పేషెంట్ల నుండే తమకు సరిపడా ఆదాయం సంపాదించడం కోసం, కొన్ని పెద్ద హాస్పిటల్స్ పెడధోరణులను అవలంబిస్తున్నాయని ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. కొన్ని అధ్యయనాలలో వెల్లడైన అంశాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. 'బ్రిటిష్ మెడికల్ జర్నల్ గ్లోబల్ హెల్త్' లో 2020 లో ప్రచురితమైన అధ్యయనం మేరకు... 55% మేరకు గుండె ఆపరేషన్లు, వందకు 48 గర్భసంచి ఆపరేషన్లు, 47 శాతం క్యాన్సర్ కు సంబంధించిన ఆపరేషన్లు, 48 శాతం మోకాలి చిప్ప మార్పిడి, నూటికి నలభై ఐదు సిజేరియన్ ఆపరేషన్లు అవసరం / సూచనలు లేకుండానే చేస్తున్నారని వెల్లడైనది. ఇక అనవసరంగా చేసే ఖరీదైన పరీక్షలు ఏ మేరకు వుంటాయో ఊహించుకొంటేనే భీతి కలుగుగుతుంది. మహారాష్ట్రలో నిర్వహించిన ఈ అధ్యయనంలో తేలిన అంశాలు దేశంలోని దాదాపు అన్ని పెద్ద హాస్పిటల్స్ కీ వర్తిస్తాయి. ఈ పరిణామాలు వైద్య వత్తి పట్ల దారుణమైన అభిప్రాయాలను కలుగచేస్తున్నాయి. వైద్య సేవల కార్పొరేటీకరణ అనేది ఈ పరిణామాలకు మూలంగా చెప్పుకున్నప్పటికీ, వీలైనంత పెద్ద స్థాయిలో ఆధునిక వైద్య పరికరాలు తెచ్చుకొని, ఎక్కువ బ్యాంకు లోనులతో, మరింత ఎక్కువ ఆర్థిక భారంతో... పేషంట్స్ నుండి ఎక్కువ ఆదాయాన్ని ఆశించే చాలా హాస్పిటల్స్ లో కూడా ఇవే పరిణామాలు వుండే అవకాశాలు వున్నాయి.

రానున్న కాలంలో పెద్ద సంఖ్యలో వచ్చే వైద్యులకు తగిన సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉద్యోగాలు అంతకంటే ఉండవు. ఇప్పటికే ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు కొన్ని హాస్పిటల్స్ లో డ్యూటీ డాక్టర్లుగా 20 – 30 వేల రూపాయల కనీస జీతానికి పనిచేస్తున్నారు.

ధనిక దేశాలలో వైద్య రంగంలో వచ్చిన సాంకేతికతను మన దగ్గర అందుబాటులోకి తీసుకుని వచ్చి... మన పేషంట్లపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఆయా ధనిక దేశాల ఆదాయాలకు, వారికుండే ఆరోగ్య వ్యవస్థలకు కూడా ఈ అత్యాధునిక పరికరాలు, పరీక్షలు, వైద్యమూ ఆర్థికంగా భారమైనవి. అటువంటిది, వద్ధిలో ఉన్న భారతదేశం వంటి చోట్ల ఈ ఆధునిక సాంకేతికత వల్ల ఖర్చు మరింతగా మోయలేని భారం అవుతున్నది. అయితే ఆరోగ్యం, మానవ ప్రాణం అనేవి భావోద్వేగాలతో ముడిపడి వున్న అంశాలు కావడంతో నిష్టురంగానో – కష్టంగానో ప్రజలు భరిస్తున్నారు. అనేక సందర్భాలలో, ప్రభుత్వ సహకారం లేని వ్యవస్థలలో పెద్ద అనారోగ్య సమస్య బారిన పడిన వారి కుటుంబం ఆర్థికంగా చితికిపోతుంది అనే విషయం అందరికీ తెలిసిందే. ఇటువంటి పరిస్థితులలో, వైద్యులు తమ వత్తి నైపుణ్యాలను పెంచుకొని, ప్రజల ఆదాయాలకు తగ్గట్టుగా వారి వైద్య ఆరోగ్య ఖర్చులు ఉండేటట్టుగా కషి చేయాలి.

కోవిడ్ సమయంలో వైద్యరంగంపై ప్రజల్లో దారుణమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఆ సంక్షోభాన్ని డబ్బుగా మార్చుకునే ప్రయత్నాలు చేశారని బాధ్యతగల పౌరులు డాక్టర్లను విమర్శించారు. కోవిడ్ ముగిసిన తర్వాత కూడా ఆనాటి స్థాయిలోనే ఆదాయాలను డాక్టర్స్ ఆశిస్తున్నారని చాలామంది సామాన్యులు నమ్ముతున్నారు. ఎంత చిన్న సమస్యతో డాక్టర్ని కలిసినా కొన్ని వేల రూపాయలు కేవలం పరీక్షల పేరిట ఖర్చు అవుతుంది అనే అపవాదును వైద్యులు పోగొట్టుకోవాలి. ప్రతి వైద్య విద్యార్థి తప్పనిసరిగా తమ యొక్క విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. జబ్బులను లోతుగా అధ్యయనం చేయాలి. వీలైనంత తక్కువ, తప్పనిసరైన పరీక్షలతో క్లినికల్ డయాగ్నోసిస్ చేసే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే డాక్టర్లను తమకు మేలు చేసేవారిగా ప్రజలు భావిస్తారు. లేకపోతే డాక్టర్లు, హాస్పిటల్స్ సమాజానికి గుదిబండలు అని ప్రజలు నిశ్చయించు కొంటారు.

ఇటీవల వైద్య విద్యలో, గతంలో ఉన్న 50 శాతం మార్కుల స్థానంలో 40% మార్కులకే ఉత్తీర్ణులను చేసే మార్పు తీసుకు రాబోయారు. తర్జనభర్జనల తర్వాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు. ఇతర దేశాలలో మెడిసిన్ డిగ్రీ చేసిన వారికి, ఇక్కడ ఎంబిబిఎస్ చేసిన వారికన్నా ఒక సంవత్సర కాలం అదనంగా ఇంటర్న్ షిప్ చేయిస్తున్నారు. దానివల్ల మన దేశంలో వుండే వ్యాధులను ఎక్కువగా చూడగల అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రస్తుతం ఉన్న 300 కంటే ఎక్కువ పడకలు... కనీసం 1000 పడకలు గల హాస్పిటల్ ఉండాలని నియమం చేయాలి. మన ప్రజల అనారోగ్యాలు, ఆర్థిక స్థితుల మేరకు ప్రతి వైద్యుడు క్లినికల్ డయాగ్నోసిస్ లో తగిన మెళుకువలు నేర్చుకోవాలి. వీలైనంత తక్కువ పరీక్షలను ఉపయోగించి వైద్యం చేసే పరిస్థితి రావాలి. అప్పుడు మాత్రమే భారతీయ వైద్యరంగం సంక్షోభం నుండి బయటపడుతుంది./ ఎండి, సాంక్రమిక వ్యాధుల నిపుణులు, కాకినాడ

(peopleagainstaids@yahoo.co.in)

ఓ ఆకలి చావు

మానవ విలువలు కర్పూరమయ్యాక
ఆకలి కేకలు ఏ మానవత్వానికి వినపడవు
ఎండిన డొక్కల్లో ఆకలి చేస్తున్న రణం
మలిన పడిన మనసుల సాక్షిగా
మరణ శాసనాల్ని లిఖిస్తుంది

బతుకు సంద్రంలో
ఆకలి ఆనారోగ్య చింతనలతో మగ్గుతున్న
అన్నార్తుల కన్నీటి విలవిలలు
నీటి బుడగలై చితికి పోతున్నాయి

వైరాశ్యం గూడు కట్టుకుని
కాలంతో పోటీ పడలేక
ఓ ఆకలి చావు
ఆఖరి చూపై
సమాజ నిస్సహాయతను అవహేళన చేస్తుంది

ఓ మనసున్న మనిషి

నీ అంతరంగపు అట్టడుగు
పొరల్లోకి ఒక్కసారి తొంగి చూడు
అభయ హస్తాలు అందించే చేతులు
అక్కడ మొలిచే ఉంటాయి
ఆకలి కడుపుకు పట్టెడన్నం పెట్టే మనసు
అక్కడ పరిమళిస్తూనే ఉంటుంది
చేతనత్వంతో చేయూతనిచ్చే మనిషి
యోగ నిద్రలో ఉండే ఉంటాడు
నిస్సహాయులకు నేనున్నాననే
ఆత్మ అక్కడ సంచరిస్తూనే ఉంటుంది
నీలో మార్మికమైన ఈ నిగూఢాలను
నీ మనోనేత్రంతో దర్శించు
మనిషిలో దాగున్న దేవుడు కనిపిస్తాడు
మానవత్వం గుబాళిస్తుంది

నెల్లుట్ల సునీత
7989460657

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

ఒక్క రోజులో 529 కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మంగళవారం ఒక్కరోజులోనే దేశవ్యాప్తంగా 529 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య 4093కు చేరింది. అలాగే, గత 24గంటల్లో కర్ణాటకలో ఇద్దరు, గుజరాత్‌లో ఒకరు వైరస్‌తో మరణించారు. ఈ వివరాలను కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం వెల్లడించింది. అలాగే, కోవిడ్ కొత్త ఉపరకం జేఎన్.1 కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఒక్కరోజులోనే 40పైగా కొత్త కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా జేఎన్.1 పాజిటివ్ కేసుల సంఖ్య 109కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ కేసులు గుజరాత్‌లో అత్యధికంగా 36 కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో 34, గోవాలో 14, మహారాష్ట్రలో తొమ్మిది, కేరళలో ఆరు, రాజస్థాన్, తమిళనాడులలో నాలుగు చొప్పున, తెలంగాణలో రెండు కేసులు నిర్ధారణ అయ్యాయి. వీరంతా ప్రస్తుతం హెూం ఐసోలేషన్‌లోనే ఉన్నారు.

కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. బాధితుల్లో 92శాతం మంది ఇంటి వద్దే చికిత్స తీసుకుంటున్నారని తెలిపింది. ఆసుపత్రిలో చేరే పరిస్థితి కూడా తక్కువేనని, కేవలం ఇతర ఆరోగ్య సమస్యలతో చేరుతున్న వారిలోనే యాదృచ్ఛికంగా కొవిడ్ బయటపడుతోందని వెల్లడించింది.

ప్రజలకు అందుబాటులో జిఓలు

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వం జారీ చేసే జిఓలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఎబిసిడి కేటగిరీలుగా వర్గీకరణ చేసి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేందుకు గైడ్‌లైన్స్ రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనివల్ల పారదర్శకత ఏర్పడుతుందని అభిప్రాయపడింది. గోప్యంగా ఉంచాల్సిన వాటిని కాన్ఫిడెన్షియల్ అని పేర్కొంటే సరిపోతుందని చెప్పింది. సీక్రెట్, కాన్ఫిడెన్షియల్‌గా ఉంచేందుకు అనుసరించే విధానం ఏమిటో చెప్పాలంది. ఒకటి తర్వాత 18వ నెంబర్ జిఓ అప్‌లోడ్ చేస్తే ఎలాగని ప్రశ్నించింది. జిఓలను జిఓఐఆర్ వెబ్‌సైట్‌లో పొందుపర్చకపోవడం, గెజిట్ వెబ్‌సైట్‌లో అన్నింటినీ అప్‌లోడ్ చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ నెల్లూరు, గుంటూరు, బాపట్ల ప్రాంతాలకు చెందిన పలువురు వేర్వేరుగా పిల్స్ వేశారు. వీటని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారణ జరిపింది. సమగ్ర విచారణ నాలుగు వారాల తర్వాత చేస్తామని చెప్పింది.

'ఉండవల్లి' పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కేసును సిఐడి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని కోరుతూ మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కొంతమంది నోటీసులు తీసుకోలేదని, కొందరు నోటీసులకు స్పందించలేదని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కెజి కృష్ణమూర్తి పేర్కొన్నారు. పత్రికల ద్వారా నోటీసులు జారీకి అనుమతించాలని కోరారు. అనుబంధ పిటిషన్ల విచారణ తర్వాత తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది.

ఎన్‌ఒసిపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

పశువుల మేత నిమిత్తం నిర్దేశించిన భూమిలో మైనింగ్ చేపట్టేందుకు అనుమతి ఎలా ఇస్తారని అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. ఈ అంశంపై ఎన్‌ఒసి ఎలా ఇస్తారని తహశీల్దారును నిలదీసింది. తహశీల్దారుతోపాటు మైనింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లను వ్యక్తిగత ప్రతివాదులుగా చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణను 3 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కదిరివేడులోని పలు సర్వే నెంబర్లలో భూమి పశువుల మేత భూమిగా ఉంది. ఇందులో గ్రావెల్ తవ్వకాలకు అనుమతినిస్తూ జారీ అయిన ఉత్తర్వులను శివకుమార్ సవాల్ చేస్తూ పిల్ దాఖలు చేశారు. విచారణ వాయిదా పడింది.

కౌంటర్ వేసేందుకు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి

ఎపికి జగనే ఎందుకు కవాలంటే.. కార్యక్రమంలో దాఖలైన పిటిషన్‌లో కౌంటర్ వేసేందుకు గడువు కావాలని ప్రభుత్వ వినతిపై హైకోర్టు అనుమతి నిచ్చింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ కార్యక్రమం తరహాలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఇందులో ప్రభుత్వ సిబ్బంది, అధికారులు హాజరు కాకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మంగళగిరికి చెందిన కె వెంకయ్య ఇతరులు పిల్ దాఖలు చేశారు. ఆర్‌టిఐ ద్వారా లభించిన వివరాల మేరకు ఆ కార్యక్రమానికి ప్రభుత్వ ధనాన్ని విడుదల చేశారని పిటిషనరు తరపున న్యాయవాది పేర్కొన్నారు.

'వ్యూహం' సినిమాను అడ్డుకోండి

- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పిల్

ప్రజాశక్తి-అమరావతి

రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో నిర్మించిన 'వ్యూహం' సినిమా ప్రదర్శనను అడ్డుకోవాలంటూ టిడిపికి చెందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారణ చేపట్టింది. అయితే, పిటిషనరు తరపున న్యాయవాది విచారణ సమయంలో కోర్టులో లేకపోవడంతో విచారణ జనవరి 24కు వాయిదా పడింది.

పరిహారం అందని వారి వివరాలివ్వండి

- పిటిషనరుకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు వరదలకు దెబ్బతినడంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందని వారుంటే వారి వివరాలు అందజేయాలని పిటిషనరును హైకోర్టు ఆదేశించింది. వరద బాధితులకు పరిహారం ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ ఎన్ రమేష్‌నాయుడు వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారణ జరిపింది. బాధిత కుటుంబాలకు పరిహారం ఇచ్చామని ప్రభుత్వం తరపున న్యాయవాది సుమన్ చెప్పారు. చాలా మందికి అందలేదని పిటిషనరు తరపున న్యాయవాది గోపాలకృష్ణ అన్నారు. దీంతో ఆ వివరాలు ఇవ్వాలని ఆదేశించిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

అవినీతిలో 'హెూమ్' ఫస్ట్

- పంచాయతీ విభాగం సెకండ్
- గుజరాత్ ఎసిబి గణాంకాలు

అహ్మదాబాద్: రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతిపై గుజరాత్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) గణాంకాలు విడుదల చేసింది. అవినీతిలో రాష్ట్ర హెూంశాఖ మొదటి స్థానంలో ఉండగా, పంచాయతీ శాఖ రెండో స్థానంలో ఉన్నది.ఏసీబీ ఏడాది గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది డిసెంబర్ 20 వరకు అహ్మదాబాద్, గాంధీనగర్, వడోదర, పంచమహల్, సూరత్ రాజ్‌కోట్, భావ్‌నగర్, జునాగఢ్, సరిహద్దు ప్రాంతాల్లోని 37 పోలీస్ స్టేషన్లలో 199 అవినీతి కేసులు నమోదయ్యాయి. ఇందులో క్లాస్-1 ప్రభుత్వ అధికారులపై 7, క్లాస్-2 అధికారులపై 28, క్లాస్-3 అధికారులపై 130, క్లాస్-4 అధికారులపై 7 కేసులు రికార్డయ్యాయి. మధ్యవర్తులుగా పనిచేస్తున్న 104 మంది ప్రయివేట్ వ్యక్తులపై కూడా అవినీతికి సంబంధించిన ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇలా ఒక్క ఏడాదిలోనే ఏసీబీ 276 మందిపై అవినీతి ఆరోపణలు చేసింది.గుజరాత్‌లో హెూం శాఖపై 66 అవినీతి ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ కేసులలో రెండు కేసులు క్లాస్-2 ప్రభుత్వ అధికారులు, 63 కేసులు క్లాస్-3 అధికారులతో పాటు 29 ప్రభుత్వేతర వ్యక్తులు ఉన్నారు. ఇలా ఏడాది వ్యవధిలో హెూం శాఖతో సంబంధం ఉన్న 94 మంది ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులపై ఏసీబీ కేసు నమోదు చేసి రూ.38 లక్షలకుపైగా లంచం స్వాధీనం చేసుకుంది.అవినీతి ఫిర్యాదుల పరంగా రెండో స్థానంలో ఉన్న రాష్ట్ర పంచాయతీ విభాగంలో 2023లో వివిధ అధికారులపై 35 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో ఒకటి క్లాస్-1 అధికారి, 16 ఫిర్యాదులు క్లాస్-3 అధికారులపై ఉన్నాయి. వీటితో పాటు 29 మంది ప్రభుత్వేతర వ్యక్తులతో సహా. రూ.14,98,520 లంచం ఏసీబీకి పట్టుబడింది. గుజరాత్‌లో అవినీతికి సంబంధించిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖ మూడో స్థానంలో ఉన్నది. రూ. 15 లక్షలకుపైగా లంచాన్ని ఏసీబీ స్వాధీనం చేసుకున్నది.

'నకిలీ' ప్రచారాలు

- 'డీప్‌ఫేక్' టెక్నాలజీ మాయాజాలం
- 'ఏఐ'తో లేనిది ఉన్నట్టుగా వీడియోలు, ఆడియోలు తయారు
- ప్రత్యర్థులపై అడ్డదారుల్లో దుష్ప్రచారాలు
- ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే ఎత్తుగడలు
- ఇందుకోసం ఎంత ఖర్చుకైనా వెనకాడని నేతలు
- డిజిటల్, టెక్ సంస్థలకు రూ. లక్షల్లో చెల్లింపులు
- 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారాలపై
- ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తులో బహిర్గతం

ప్రముఖ సాంకేతిక నిపుణులు, దిగ్గజ టెక్ సంస్థల అధినేతలు చెప్పినట్టుగానే కృత్రిమ మేధ (ఏఐ) ప్రమాదకరంగా మారుతున్నది. 'డీప్‌ఫేక్'తో నకిలీ వీడియోలు, ఆడియోలు తయారు చేస్తున్న తీరు ఈ మధ్యకాలంలో అధికమైంది. అది క్రమంగా రాజకీయ రంగానికీ పాకింది. భారత్‌లో 2024 లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు ముందు డీప్‌ఫేక్ టెక్నాలజీని కృత్రిమంగా ఉపయోగించటం ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయటానికి డిజిటల్ మానిప్యులేటర్లు రహస్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక జాతీయ ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తులో ఇది బహిర్గతమైంది.

న్యూఢిల్లీ : ప్రపంచంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్నది. పరిశోధకులు, టెక్ సంస్థలు అనేక నూతన ఆవిష్కరణలు మనిషికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే, సదరు టెక్నాలజీ మనిషి పురోగతికి ఉపయోగపడాలి. కానీ, టెక్నాలజీని చెడు దారిలో ఉపయోగిస్తుండటంతో దాని ప్రతికూల ప్రభావం తిరిగి సమాజం పైనే పడుతున్నది. ఏఐతో రూపొందిస్తున్న డీప్‌ఫేక్ కంటెంట్ దీనికి ఉదాహరణ అని టెక్ నిపుణులు తెలుపుతున్నారు. భారత్‌లో వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు డీప్‌ఫేక్ వినియోగం అధికమైందని చెప్తున్నారు.

ఆంగ్ల వార్త సంస్థ దర్యాప్తు ప్రకారం.. నోయిడాలోని ది డిజిటల్ పబ్లిసిటీ వ్యవస్థాపకుడు రోహిత్ పాల్‌తో విచారణ ప్రారంభమైంది. ఆయన 2024 ఎన్నికలకు బరిలో ఉండగలికే అభ్యర్థులను గుర్తించటం, వారి ప్రచారాలను వ్యూహాత్మకంగా ప్లాన్ చేయడం వంటి తన కార్యకలాపాలను వివరించాడు. ప్రత్యర్థులను కించపరిచేలా డీప్‌ఫేక్ వీడియోలను రూపొందించటంపై పాల్ ప్రాథమిక దృష్టి ఉన్నది. "మేము ఆన్‌లైన్ చిత్రాలను మెరుగుపర్చి వాటిని సానుకూల చిత్రాలుగా రూపొందిస్తాం. యానిమేటెడ్ వీడియోలను తయారు చేస్తాం. ఇతర పార్టీల అభ్యర్థుల తప్పులను ప్రదర్శిస్తాం. వారిని మూర్ఖులుగా చూపుతాం" అని ఆయన అన్నారు. ఈ ఏఐ రూపొందించిన వీడియోల గుర్తింపు గురించి అడిగినప్పుడు.. "వ్యక్తులు కంటెంట్‌ను నకిలీ అని గుర్తించడం సవాలుతో కూడుకున్నది. సగటు వ్యక్తి దానిని గుర్తించలేరు. ఇది పూర్తిగా ప్రామాణికమైనదిగా కనిపిస్తుంది" అని తెలిపారు. డీప్‌ఫేక్ మెటీరియల్‌ని రూపొందించడానికి ఎంత సమయం పడుతుందో కూడా పాల్ చెప్పారు. "మొత్తం పనిని ఏఐ నిర్వహిస్తుంది కాబట్టి ఇది ఎక్కువ సమయం తీసుకోదు. మేము కేవలం ఆదేశాలను జారీ చేస్తాం. సాధనాలు వాటికవే మిగిలిన పనిని నిర్వహిస్తాయి" అని అతను స్పష్టం చేశాడు.

ప్రతి అభ్యర్థి నెలకు రూ. 5 లక్షలు చెల్లిస్తాడని పాల్ చెప్పాడు. అభ్యర్థి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి ఇంటిమేట్ వీడియోలను రూపొందిస్తామన్నాడు. "మేము మొదట వాటిని సోషల్ మీడియాలో ఉపయోగించుకుంటాం. వ్యూహాత్మకంగా డీప్‌ఫేక్‌లు, కాల్ రికార్డింగ్‌లను ఎప్పుడు విడుదల చేయాలనే దానిపై మేము అభ్యర్థుల నుంచి ఆదేశాలు అందుకుంటాం" అని పాల్ వివరించారు. ఈ అప్‌లోడ్‌ల మూలాల గురించి ఆందోళనలు తలెత్తితే.. మేము భారత్‌లో పని చేస్తున్నప్పుడు యూఎస్‌లో ఉన్నాము అనే అభిప్రాయాన్ని సృష్టించటానికి మా ఐపీ చిరునామాను మారుస్తామని తెలిపాడు.

ఎన్నికల సమయంలో ప్రత్యర్థి అభ్యర్థికి చెందిన వాయిస్ ఏదైనా సృష్టించగలమనీ, ఇది కచ్చితంగా సదరు అభ్యర్థి వాయిస్‌ను పోలి ఉంటుందని చెప్పాడు. ఇలాంటి టెక్నాలజీతో ఎన్నికల ప్రసంగాలను తారుమారు చేస్తున్నారని రోహిత్ వివరించాడు. ఇలాంటివి చాలా సులభమని చెప్పాడు. పొలిటికల్ డీప్‌ఫేక్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉన్నదన్నాడు. "విపక్షాలను మట్టికరిపించాలనే డిమాండ్ రాజకీయ పార్టీల్లో ఉన్నది. మీరు వేరొకరి వాయిస్‌ని ట్యాంపర్ చేస్తే, అది పట్టుకోవచ్చు. పూర్తిగా ఏఐతో రూపొందించిన వీడియోలను నకిలీవని గుర్తించటం అంత సులభం కాదు" అని ఆయన వివరించారు. ఈ డిజిటల్ మాయా విద్యకు సంబంధించి అనేక సంస్థలు పని చేస్తుండటం గమనార్హం.

'ఉపాధి హామీ'కి డిమాండ్

- వచ్చే ఏడాది బడ్జెట్‌లో కేటాయింపులు పెరిగేనా?

న్యూఢిల్లీ : కరోనా వంటి మహమ్మారి విజృంభించి లాక్‌డౌన్ సమయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించి బాసటగా నిలిచింది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ ఆర్ఈజీఏ). విపత్కర సమయంలో అనేక రంగాలు ప్రభావితమవు తుండగా కొంతలో కొంత ప్రజలకు ఆర్థికంగా బలాన్ని అందించగలిగింది. ఇటు కేంద్రం ఈ పథకంలో పలు మార్పులను తీసుకొస్తున్నది. ఉపాధి కార్మికుల హాజరు, చెల్లింపులకు సంబంధించి కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నది. ఇలాంటి తరుణంలో ఎంజీఎన్ఆర్ఈజీఏకు డిమాండ్ పెరగటంతో రాబోయే కేంద్ర బడ్జెట్ 2024-25 కోసం ఉపాధి హామీ పథకం కింద గణనీయమైన మొత్తాన్ని కేటాయించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

బడ్జెట్ కేటాయింపులు

బడ్జెట్ కేటాయింపులు 2019-20లో రూ. 71,002 కోట్ల వాస్తవ వ్యయంతో పోలిస్తే 2020-21లో రూ. 61,500 కోట్లకు పడిపోయాయి. అంటే 13 శాతం తగ్గుదల నమోదైంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఈ పథకం కింద డిమాండ్ బాగా పెరిగింది. ఈ సంక్షోభ సమయంలో ఈ పథకానికి ఆత్మనిర్భర్ భారత్ ఉద్దీపన ప్యాకేజీ కింద దాని కేటాయింపును రూ.1.11 లక్షల కోట్లకు పెంచారు. 2022-23లో ఎంజీఎన్ఆర్ఈజీఏకు బడ్జెట్ కేటాయింపులు రూ. 89,400 కోట్లకు సవరించిన అంచనాల నుంచి 2023-24కి 33 శాతం తగ్గి రూ. 60,000 కోట్లకు పడిపోవటం గమనార్హం. అయితే, ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 'ఉపాధి హామీ'కి డిమాండ్ పెరిగింది. రుతుపవనాల అనిశ్చితితో పాటు పట్టణ ఉద్యోగాల్లో సంక్షోభం కూడా ఉన్నది. ఎంజీఎన్ఆర్ఈజీఏ గ్రామీణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ.. మోడీ సర్కారుకు ఈ పథకంపై ఎప్పుడూ చిన్న చూపేనని విశ్లేషకులు చెప్తున్నారు. ఇందుకు గత కొన్నేండ్లుగా బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు, పథకంలో సంక్లిష్ట విధానాలు తీసుకురావటం వంటి వాటిని వారు ఉదహరిస్తున్నారు. ఒకవేళ కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచినా వచ్చే ఏడాది రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే చేస్తుందని తెలిపారు.

ఎన్ఐఒతో గీతం అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి-మధురవాడ

దేశంలోని ప్రఖ్యాత సముద్ర పరిశోధన సంస్థలలో ఒకటైన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ఐఒ)తో సంయుక్త పరిశోధనలు జరపడానికి, పరస్పర సహకారానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఎన్ఐఒ ఇన్‌ఛార్జి శాస్త్రవేత్త ప్రొఫెసర్ వివిఎస్ఎస్.శర్మ అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రెండు సంస్థలు మధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం, విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు ఎన్ఐఒ శాస్త్రవేత్తల మార్గదర్శకం వహించడం, గీతం అధ్యాపకులకు వర్క్‌షాప్‌లు, సదస్సుల నిర్వహణలో సహకరించడం, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, సమాజహిత పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టాలని నిర్ణయించారు. కాగా ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ విశాఖలో సముద్ర సంబంధ పరిశోధనలకు గల విస్తృత అవకాశాల దృష్ట్యా ఎన్ఐఒ మరియు సిఎమ్ఎఫ్ఆర్ఐ వంటి కేంద్ర పరిశోధన సంస్థల సహకారాన్ని తీసుకోనున్నామని తెలిపారు. గీతం బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.కిరణ్మయి మాట్లాడుతూ గీతంలో దాదాపు 30 మంది అధ్యాపకులు సముద్ర అధ్యయనాలపై పరిశోధనలు జరుపుతున్నారని, 35 పరిశోధన ఫలితాలపై పేటెంట్ హక్కులకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఐదు భారీ పరిశోధన ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయన్నారు. గీతంలో ప్రారంభించనున్న బయోనెస్ట్ ప్రాజెక్టు వివరాలను ప్రొఫెసర్ ఎమ్.అనిత వివరించారు. కార్యక్రమంలో రీసెర్చి డెవలప్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తదితరులు పాల్గొన్నారు.

పిఎంఎ ఎజివైకు కాలపరిమితి నిర్ణయించండి

- కేంద్రానికి పార్లమెంటరీ కమిటీ సూచన

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామ యోజన (పిఎంఎఎజివై) పథకం అమలకు కాలపరిమితిని నిర్ణయించాలని, సమస్యలకు పరిష్కారాలు సాధించాలని పార్లమెంటరీ కమిటీ కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సూచించింది. ఈ ప్రాజెక్ట్ కింద గత రెండు సంవత్సరాల కాలంలో గుర్తించిన 36,428 గ్రామాలలో కేవలం 24% గ్రామాలకు మాత్రమే అభివృద్ధి ప్రణాళికలు ఆమోదం పొందాయని తెలిపింది. దేశంలోని 36 వేలకు పైగా గిరిజన గ్రామాలలో అవసరమైన ప్రాథమిక వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. గత సంవత్సరం ఈ పథకం పేరును మోడీ ప్రభుత్వం 'గిరిజన ఉప పథకానికి ప్రత్యేక కేంద్ర సాయం'గా మార్చింది. సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటు చేసిన కమిటీ తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లను ఈ కమిటీ మదింపు చేసింది. పథకం అమలు నత్తనడక నడుస్తుండడంపై మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కమిటీ అంగీకరించలేదు. సమస్యల పరిష్కారానికి మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలను తీసుకోవడం లేదని కమిటీకి నేతృత్వం వహించిన బిజేపీ ఎంపీ రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు కనుగొని, వాటి అమలుకు కాలపరిమితి నిర్ణయించాలని సూచించారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు అందజేస్తుంది. అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి గ్రామానికి రూ.20.38 లక్షలు అందజేస్తారు. దశలవారీగా గ్రామాలను గుర్తించి, అభివృద్ధి పనులు చేపడతారు. మొత్తం గ్రామాలలో ప్రతి సంవత్సరం ఐదో వంతు గ్రామాలను ఎంపిక చేస్తారు. ఈ పథకం కింద మొత్తం 36,428 గ్రామాలను గుర్తించగా తొలి రెండు సంవత్సరాలలో 16,554 గ్రామాలను (52%) ఎంపిక చేశారు. ఈ సంవత్సరం ప్రారంభం నాటికి 8,707 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలను ఆమోదించారు. రెండు సంవత్సరాల కాలంలో సమీకృత అభివృద్ధి ప్రణాళిక కింద గుర్తించిన గ్రామాలలో 24% గ్రామాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది.

రెండేళ్లలో 4.25 లక్షల మంది ఐటి ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పుణ్యమా అని ఐటీ కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను ఇంటికి సాగనంపుతున్నాయి. గత రెండు సంవత్సరాల కాలంలో ఐటీ కంపెనీలు 4.25 లక్షల మందిని ఉద్యోగాల నుండి తొలగించాయని లేఆఫ్-ఫై అనే వెబ్‌సైట్ తెలిపింది. ఐటీ రంగంలో ఉద్యోగాల పరిస్థితిపై ఈ వెబ్‌సైట్ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ ఉంటుంది. 2021, 2022 సంవత్సరాలలో తలెత్తిన కోవిడ్, అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా ఐటీ కంపెనీలు ఉద్యోగులను ఇంత పెద్ద సంఖ్యలో తొలగించలేదు. ముఖ్యంగా హాలిడే సీజన్‌లో ఉద్యోగాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. తాజాగా ఇంటెల్ కంపెనీ అమెరికాలోని తన హార్డ్‌వేర్ విభాగంలో 300 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. లాస్ ఏంజెల్స్‌లో ఎలన్ మస్క్ చేపట్టిన హైపర్‌లూప్ వన్ ప్రాజెక్ట్ అనుకున్న విధంగా ప్రారంభం కాలేదు. దీంతో ఈ కంపెనీ గత వారం తన కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసింది. ఫలితంగా అందులో పనిచేస్తున్న ఉద్యోగులందరూ రోడ్డున పడ్డారు. తాజాగా మన దేశంలో కూడా 36 వేల మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. ఈ ఏడాది తొలి మూడు త్రైమాసికాలలో దేశంలో 28 వేల మంది ఐటీ నిపుణులను ఉద్యోగాల నుండి తొలగించారని లాంగ్‌హౌస్ కన్సల్టింగ్ సంస్థ తెలిపింది.

ఉద్యోగుల తొలగింపునకు అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులే కారణమని ఐటీ కంపెనీలు, స్టార్టప్ కంపెనీలు చెబుతున్నాయి. ఫిన్‌టెక్ కంపెనీలు, కన్స్యూమర్ టెక్ కంపెనీలు, రిటైల్ టెక్ కంపెనీలు ఈ ఏడాది ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించాయి. ఖర్చును తగ్గించుకొని, వ్యాపారాలను తిరిగి గాడిలో పెట్టే పేరుతో 'పేటీఎం' ఇటీవలే వెయ్యి మంది ఉద్యోగులపై వేటు వేసింది. ఆర్‌బీఐ విధించిన ఆంక్షల కారణంగా కొన్ని కార్యకలాపాల నుండి పేటీఎం వైదొలిగింది. ఫలితంగా ఉద్యోగులపై వేటు పడింది.

రూ.3 లక్షల కోట్లకు పైనే..

- బడ్జెట్‌పై భారీగా వచ్చిన ప్రతిపాదనలు
- అవాక్కవుతున్న ఆర్థికశాఖ అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వార్షిక బడ్జెట్ కోసం వస్తున్న ప్రతిపాదనలు ఏకంగా రూ.3 లక్షల కోట్లు దాటిపోయాయి. చివరకు ఈ మొత్తం రూ.3.50 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికారుల అంచనా. ఇప్పుడు ఈ ప్రతిపాదనలను వార్షిక లక్ష్యానికి కుదించడం ఎలా అన్నదే ఆర్థికశాఖ ముందున్న ప్రధాన ప్రతిబంధకంగా కనిపిస్తోంది. దాదాపు అన్ని శాఖలతో కసరత్తు భేటీలు పూర్తికావడంతో ఇక అంతర్గత కూర్పునకు ఆర్థికశాఖ ప్రయత్నాలు ప్రారంభించనుంది.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శాఖలతో బడ్జెట్ కసరత్తు ప్రక్రియ దాదాపు పూర్తయిపోయింది. అనేక శాఖలు తమకు కావాల్సిన నిధులపై ప్రతిపాదనలు కూడా సమర్పించాయి. వాస్తవాలకు దూరంగా బడ్జెట్ ప్రతిపాదనలు వద్దంటూ ఆర్థికశాఖ పదేపదే చెప్పినా శాఖల నుంచి మాత్రం ఇబ్బడిముబ్బడిగానే వచ్చాయి. కావాల్సినంత ప్రతిపాదిస్తే ఆర్థికశాఖ నుంచి కోతలు పడతాయని, అందుకే కావాల్సిన దానికన్నా ఎక్కువ నిధులు కోరుతున్నామని కొంతమంది అధికారులు చెబుతున్నారు. ఇలా అన్ని శాఖల నుంచి వచ్చిన మొత్తం శాసనసభలో పెట్టే బడ్జెట్ కన్నా రూ.లక్ష కోట్లు వరకు అధికంగా ఉంది. బడ్జెట్ ప్రతిపాదనల్లో ఎక్కువగా సంక్షేమ రంగానికి సంబంధించినవే. ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న బడ్జెట్ కావడంతో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయాలని ఆర్థికశాఖ నుంచి సూచనలు వెళ్లినట్లు తెలిసింది. ఎక్కువగా బిసి, సాంఘిక సంక్షేమ శాఖల నుంచి భారీ ప్రతిపాదనలు వచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో పాలన, నిర్వహణ, జీతభత్యాలకు కూడా వేలాది కోట్లకు అనేక శాఖలు ప్రతిపాదనలు సమర్పించాయి. ఇక అత్యవసర వ్యయం పేరుతో ఆర్థిక-ప్రణాళిక శాఖలు కూడా సొంతంగా పెద్ద మొత్తాన్నే కేటాయించుకునేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈసారి డ్జెట్‌లో పెట్టుబడి వ్యయం నామమాత్రంగానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత ప్రతిపాదనల్లో నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ వంటి శాఖలకు గత బడ్జెట్ కన్నా పెద్దగా పెరుగుదల కనిపించలేదని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నిట్ నం.387 నుండి 393/టిఓ/2023-24, తేది : 23.12.2023

కృష్ణాజిల్లాలో రూ.70.00 లక్షల అంచనా విలువతో కమ్యూనిటీ హాళ్లు, సిసి రోడ్లు మరియు రోడ్ల అభివృద్ధి 7 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. బిడ్ డౌన్లోడ్ కొరకు ప్రారంభ తేది : 29.12.2023 నుండి. తదుపరి వివరాలు ఇ మార్కెట్ ప్లేస్ : www.tender.apeprocurement.gov.in చూడగలరు. ఫోన్ నం.:9866062101.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పిఆర్ఐ డివిజన్, మచిలీపట్నం.

DIPR No.12166/CL/ADVT/1/1/2021-22

TMB Tamilnad Mercantile Bank Ltd
Be a step ahead in life
L65110TN1921PLC001908

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్.
నరసరావుపేట్ బ్రాంచ్: డోర్ నెం.9-7-40, 9-7-40ఏ & 9-7-41, అరుండేల్‌పేట, నరసరావుపేట్ బ్రాంచ్, పిన్-522601. ఫోన్: 08647-220507
Email.id.:narasaraopet@tmbank.in

అమ్మకపు ప్రకటన

రుణగ్రహీతలు/ తనఖాదారులు/హామీదారులకు జారీచేసిన సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంగ్ రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద స్థిరా సెక్యూర్డు అసెట్ అమ్మకంకు ఉద్దేశించిన ప్రకటన

టు, **రుణగ్రహీత/ భాగస్వాములు/తనఖాదారు/హామీదారు: 1) శ్రీ సుంకర వీర వెంకట నాగ వేణు ఆంజనేయ చారి, తండ్రి వీర బ్రహ్మాచారి, ప్రొప్రైటర్ మెసర్స్ హేమ శేషు మెడికల్ ఏజెన్సీస్,** నెం.3-6-32/14, పాతూరు, నరసరావుపేట-522601, ఆంధ్ర ప్రదేశ్. **2) శ్రీ సుంకర వీర బ్రహ్మ చారి, తండ్రి షణ్ముకాచారి,** నెం.3-6-32/14, పాటూరు, నరసరావుపేట-522601, ఆంధ్ర ప్రదేశ్. 3) శ్రీ సుంకర వీర వెంకట నాగ వేణు ఆంజనేయ చారి, తండ్రి వీర బ్రహ్మ చారి, నెం.3-6-32/14, పాటూరు, నరసరావుపేట-522601, ఆంధ్ర ప్రదేశ్.

విషయం: అమ్మకం కొరకు ప్రకటన

రుణగ్రహీత/ హామీదారు/తనఖాదారు నుండి బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి చట్టం, 2002లోని నియమాల క్రింద **తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట్ బ్రాంచ్**కు తనఖాపెట్టిన స్థిరాస్తి యొక్క వేలం అమ్మకం.

ఏదైతే పై పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి పూర్తి బకాయిల తిరిగిచెల్లింపుకు డిమాండ్ చేస్తూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ &ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.07.10.2023నాటి డిమాండ్ నోటీసు**ను అధీకృత అధికారి జారీచేశారు. చెల్లించని కారణంగా, సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి దిగువ సెక్యూరు అసెట్స్‌ను సెక్షన్ 13(4) క్రింద దిగువ ఇచ్చిన సెక్యూర్డు స్థిరా అసెట్స్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు. దానిని మీకు **తేది.14.12.2023నాటి స్వాధీనతా ప్రకటక/** లేఖ ద్వారా తెలియజేయబడినది.

సదరు ఖాతాకు సంబంధించి **30.11.2023**నాటికి బ్యాంకు యొక్క పూర్తి బకాయిలు **రూ.25,34,052.92 (సిసి-రూ.15,57, 612.43, టిఎల్-రూ.39,357.00 & గృహ రుణం-రూ.9,37,083.49) (రూపాయలు ఇరవైఐదు లక్షల ముప్పైనాలుగువేల యాభైరెండు & తొంభైరెండు పైసలు మాత్రమే).** గమనించాల్సిందేమనగా, దిగువ పేర్కొన్నట్లుగా పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రిటీ నుండి కోటేషన్లు లేదా టెండరు ఆహ్వానించుట లేదా బహిరంగ వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా బ్యాంకు వారికి సదుపరి వడ్డీ మరియు ఖర్చులతోసహా పై పేర్కొన్న పూర్తి మొత్తాలను చెల్లించకుంటే, దిగువ పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారంసదరు చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8యొక్క సబ్-రూల్(5)క్రింద కల్పించినట్లు బహిరంగ వేలంలో దిగువ సంతకందారు/అధీకృత అధికారిచే దిగువ ఇచ్చిన సెక్యూర్డు అసెట్స్ విక్రయించబడును.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి చట్టం, 2002 క్రింద ఫ్రేమ్‌చేసిన ది సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం, **30 రోజుల** అమ్మకం కొరకు ఉద్దేశించిన నోటీసు ఇవ్వడం అవసరంఅయినది మరియు కావున ఈ నోటీసును జారీచేస్తున్నాం. మొత్తం బకాయిలు **30.11.2023** నాటికి **రూ.25,34,052.92 (రూపాయలు ఇరవైఐదు లక్షల ముప్పైనాలుగువేల యాభైరెండు & తొంభైరెండు పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర చార్జీలు మరియు వ్యయాలతో.

దయచేసి **30 రోజుల ప్రకటన**ను గమనించగలరు మరియు **30 రోజుల** తరువాత ఏదేని సమయానికి క్రింది సంతకందారు/ అధీకృత అధికారిచే చట్టం క్రింద దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులు విక్రయించబడును.

దిగువ పేర్కొన్న ఆస్తిని వడ్డీ మరియు ఖర్చులతోసహా **30.11.2023** నాటికి **రూ.25,34,052.92** రికవరీ కొరకు బహిరంగ వేలంలో విక్రయించబడును.

విక్రయించబడు స్థిరాస్తుల యొక్క వివరణ:

శ్రీ.సుంకర వీర బ్రహ్మాచారి తండ్రి షణ్ముకచారి వారిపేరునగల గ్రౌండ్‌ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులలో 289.00చ.అ.ల చొప్పున విస్తీర్ణపు నివాసిత బిల్డింగ్ మరియు (పత్రం ప్రకారం 45.50చ.గ.లు లేదా 38.04 చ.మీ.ల) విస్తీర్ణం ప్రకారం 38.09చ.గ.ల విస్తీర్ణపు స్థలంతో డోర్ నెం.355/ఏ ఆఫ్ నరసరావుపేట్, టి.ఎస్.నెం.193/3, పాతవార్డు నెం.1, న్యూ వార్డు నెం.3, లొకాలిటి నెం.3, అసెస్ నెం.1024002743, డోర్ నెం.3-6-32/14, పాతూరు వెజిటేబుల్ గార్డెన్ లొకాలిటీ, కరెంట్ ఆఫీసు వెనుకవైపు, 2వ లైన్, పాతూరు, నరసరావుపేట్ మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా వద్దగల స్థలం మరియు బిల్డింగ్ మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం**: కె గోపాల్ రావు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** ఓ వెంకట సుబ్బరావు, **పడమర:** ఓ వెంకట సుబ్బరావు.

ప్రదేశం: నరసరావుపేట్
తేదీ: 18-12-2023
సం/- అధీకృత అధికారి
తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట్ బ్రాంచ్ తరపున

ADITYA BIRLA CAPITAL
ఆర్థిక పెట్టుబడుల రక్షిత సలహా

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం:- ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్స్ అండ్ లీసింగ్ బిల్డింగ్ (కెబిసిఎల్), డో.నం.40-1-52సి, ఆచార్య రంగా నగర్, కెఎఫ్‌సి ప్రక్కన, ఎమ్‌జి రోడ్డు, బెంజిసర్కిల్ వద్ద, విజయవాడ-520010

డిమాండ్ నోటీసు U/S 13(2)

మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు మరియు మీరు ఈ క్రింది ప్రస్తావన రుణ ఒప్పందానికి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత హామీదారుగా నిలిచారు. మీరు చేసిన ఎగవేతదారుల పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (సంక్షిప్త SARFAESI చట్టం) క్రింద మీ రుణ ఖాతా **"14.12.2023"**న నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్‌గా వర్గీకరించడమైనది. మేము ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మీరు అందించిన చిరునామాకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13)తో చదివిన డిమాండ్ నోటీసు U/S 13/2 ను జారీ చేసాము. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు తిరిగి స్వీకరించబడ్డాయి మరియు అందుకోకపోవడంవలన తిరిగివచ్చినవి. చెప్పిన నోటీసుల యొక్క విషయాలు ఏమిటంటే, మీకు హామీ ఇచ్చిన వివిధ రుణాల చెల్లింపులో మీరు డిఫాల్ట్ అయ్యారు. అందువల్ల, ప్రస్తుత ప్రచురణ SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నిబంధనగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నియమం 3(1) కు నిబంధనల ప్రకారం నోటీసును అందించడం జరిగింది:

క్ర. సం	లోను ఎ/సి/ఖాతా, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు మరియు చిరునామా	అమలుచేయబడిన సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1.	**లోన్ ఎకౌంట్ నం.: ABFLVJWLAP0000136621** **1.శ్రీ.శ్రీమన్నారాయణన్ తిరుక్కొవల్లూరి,** డో.నం.48-12-1, రింగు రోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027....**(రుణగ్రహీత)** **2. శ్రీమతి. టి. శిరీష,** డో.నం.48-12-1, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027 ....**(సహ రుణగ్రహీత)** **3. మెసెర్స్. శ్రీరికాన్ ఇంజినీర్స్,** డో.నం.48-12-1, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఆంధ్రా బ్యాంక్ భవనం, రామవరప్పాడు, రింగురోడ్డు కార్నర్, గుణదల, విజయవాడ-520004. ఇక్కడ కూడా : ఫ్లాట్ నం.304, 3వ అంతస్తు, శ్రీనివాస టవర్స్, తిరుమల హిల్స్, అస్మన్‌గఢ్, మలక్‌పేట, టిటిడి గుడి వద్ద, హైదరాబాద్-500027....**(సహ రుణగ్రహీత)**	కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట యొక్క ఆర్.ఎస్.నం.25/1, 25/2, 25/3, 25/4, రివైజ్డ్ వార్డు నం.41, పాత మున్సిపల్ వార్డు నం.28సి, ఫ్లాట్ నం.27, డో.నం.40-9-23 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆస్తి బేరింగ్ అవిభక్త వాటా విస్తీర్ణం 58 చ.గ.లు. (48-49 చ.మీ.లు.) సైట్ మొత్తం విస్తీర్ణం 420 చ.గ.లు. (351-16 చ.మీ.లు.) తో పాటు శంకర సాయి సుధా రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో బేరింగ్ ఫ్లాట్ నం.జిఎఫ్-1 తో ప్లింత్ ఏరియా 1200 చ.అ.లు., కామన్ ఏరియా 300 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : కె.పద్మజ ప్లాట్ నం.34, దక్షిణం : యు.వి.సర్వేశ్వరరావు ప్లాట్ నం.26, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : కారిడార్ మరియు మెట్లకేస్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	20 డిసెంబర్, 2023	15.12.2023 వరకు రూ. 95,19,713.38/- (తొంభై ఐదు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల పదమూడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) బాకీ ఉన్న అసలు, బకాయిలు (ఆలస్యమైన ఛార్జీలతో సహా) మరియు వడ్డీ.

వడ్డీ మరియు వ్యయంతో సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సురక్షితమైన ఆస్తులకు వ్యతిరేకంగా ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్య తీసుకుంటుంది. ఈ చట్టం ప్రకారం ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లభించే అధికారాలు (1) రుణగ్రహీతలు/హామీదారుల యొక్క సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కులు, సురక్షితమైన ఆస్తులను విడుదల చేయడానికి అమ్మకం కేటాయించడం వంటి అధికారం కలదు (2) లీజు, కేటాయింపు లేదా అమ్మకం మరియు తెలుసుకున్న సెక్యూర్డ్ అస్సెట్స్ ద్వారా బదిలీ చేసే హక్కులతో సహా సురక్షితమైన ఆస్తుల నిర్వహణను స్వాధీనం చేసుకోని నిర్వహణ మరియు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేత సురక్షితమైన ఆస్తుల యొక్క ఏదైనా బదిలీ అన్ని హక్కులు మరియు బదిలీ చేయబడిన సురక్షిత ఆస్తులకు సంబంధించి ఉంటుంది, ఇది మీ ద్వారా బదిలీ చేయబడింది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టుట/తనాఖ పెట్టడం మరియు పైన సూచించిన ఏవైనా సెక్యూర్డ్ అస్సెట్స్ ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా) మీరు దీని నుండి నిషేధించబడ్డారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 28.12.2023
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

పియాజియో వాహన ధరలు పెంపు

పూణె : కొత్త ఏడాది నుంచి తన ఆపే ఐస్-3 వీలర్ల ధరలను పెంచుతున్నట్లు పియాజియో తెలిపింది. జనవరి 1 నుంచి తన డీజిల్, సిఎన్‌జి, ఎల్‌పిజి, పెట్రోల్ వేరియంట్‌లలోని కార్గో, ప్యాసింజర్ వాహన ధరలను సవరిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుత ఎక్స్‌షోరూం ధరల్లో రూ.6,000 వరకు పెంపు ఉంటుందని వెల్లడించింది.

టెక్నో స్మార్ట్‌ఫోన్‌ల బ్రాండ్ అంబాసీడర్‌గా దీపికా

న్యూఢిల్లీ : ప్రీమియం గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన టెక్నో కొత్తగా సూపర్ స్టార్ దీపికా పదుకొణెని తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. తమ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నవీన ఆవిష్కరణలను తీసుకురావాలనే నిబద్ధతో పాటు తమ బ్రాండ్ బలోపేతానికి ఇది దోహదం చేయనుందని టెక్నో మొబైల్స్ సిఇఒ అరిజీత్ తలపాత్ర పేర్కొన్నారు. టెక్నోతో భాగస్వామ్యం సంతోషంగా ఉందని దీపిక పేర్కొంది.

ఎల్‌ఐసికి బంపర్ లాభాలు

- **ఈక్విటీల్లో రూ.2.3 లక్షల కోట్ల రాబడి**
- **2023లో అనేక స్టాక్స్‌లో రెండంకెల రిటర్న్స్**

ముంబయి : ప్రభుత్వ రంగ దిగ్గజ బీమా సంస్థ ఎల్‌ఐసి అదిరిపోయే లాభాలను సాధించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్ల పోర్టుపోలియోలో పెట్టిన పెట్టుబడులపై 2023లో ఏకంగా రూ.2.8 లక్షల కోట్లు ఆర్జించింది. ఇటీవల దలాల్ స్ట్రీట్ దూసుకుపోతున్న నేపథ్యంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) లాభాలు కూడా అమాంతం పెరిగాయి. గతేడాది డిసెంబర్ ముగింపు నాటికి ఎల్‌ఐసి మార్కెట్ హోల్డింగ్ పెట్టుబడులు రూ.9.61 లక్షల కోట్లుగా ఉండగా.. అవి ప్రస్తుతం రూ.11.89 లక్షల కోట్లకు చేరుకున్నాయని ఏస్ ఈక్విటీ గణంకాలు వెల్లడించాయి. 260 లిస్టెడ్ కంపెనీల్లో ఎల్‌ఐసి పెట్టుబడులను కలిగి ఉంది. ఎల్‌ఐసి వాటా, స్టాక్‌ల ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా మార్కెట్ విలువ లెక్కించబడిందని ఏస్ ఈక్విటీ పేర్కొంది.

ఏడాదికేడాదితో పోల్చితే ఈ ఏడాదిలో నిఫ్టీ-50 ఏకంగా 19 శాతం రిటర్న్‌లు ఇచ్చింది. మార్చిలో దాదాపు 52 వారాల కనిష్టానికి పడిపోయినప్పటికీ.. ఆ తర్వాత 28 శాతం ర్యాలీ చేసి బుధవారం 21,655 పాయింట్లకు చేరింది. 2023లో ఇప్పటి వరకు ఎల్‌ఐసి నిఫ్టీ 50 స్టాక్స్‌లో 40 సూచీలు కూడా 86 శాతం వరకు రెండంకెల లాభాలతో రిటర్న్స్‌ను ఇచ్చాయి. కోల్ ఇండియా, లర్సన్ అండ్ టర్బో, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, ఎన్‌టిపిసి స్టాక్స్ అధిక లాభాలను అందించిన వాటిలో ఉన్నాయి.

ఎన్‌టిపిసి..

దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కంపెనీ ఎన్‌టిపిసిలో ఎల్‌ఐసి పెట్టుబడులను రూ.2,400 కోట్లు పెంచింది. ఈ సూచీ 86 శాతం లాభపడింది. ప్రభుత్వ రంగ సూచీల్లో భారీ ర్యాలీ చేసి.. డిసెంబర్‌లో ఆల్‌టైం గరిష్ట స్థాయికి చేరింది. బొగ్గు ఉత్పత్తి దిగ్గజ సంస్థ కోల్ ఇండియా సూచీ 63 శాతం పెరిగింది. ఇందులో ఎల్‌ఐసి పెట్టుబడుల విలువ ఒక సంవత్సరంలోనే 58 శాతం పెరిగి రూ.24,087 కోట్లకు చేరుకుంది.

ఎల్ అండ్ టి మద్దతు

ఎల్‌ఐసి ఖజానా నింపిన స్టాక్స్‌లో లర్సన్ అండ్ టర్బో (ఎల్‌అండ్‌టి) మూడో స్థానంలో ఉంది. ఈ దిగ్గజ మౌలిక వసతుల కంపెనీ షేర్ 2023లో 67 శాతం పెరిగింది. ఇందులో ఎల్‌ఐసి హోల్డింగ్ విలువ 46 శాతం పెరిగి రూ.52,786 కోట్లకు చేరింది. ఎల్‌ఐసి అధిక లాభాలు అందించిన స్టాక్స్‌లో టాటా మోటార్స్ కూడా ఉంది. 2023లో ఈ సూచీ 85 శాతం లాభపడింది. ఈ స్టాక్‌లో ఎల్‌ఐసి రూ.13,519 కోట్ల పోర్టుపోలియో పెట్టుబడులను కలిగి ఉంది.

మరో 21 స్టాక్స్‌ల్లో..

ఎల్‌ఐసి పెట్టుబడులు కలిగిన మరో 21 స్టాక్స్ 2023లో 328 శాతం రాబడులను ఇచ్చాయి. బిఎస్‌ఇలో పలు స్టాక్స్ మూడు రెట్లు పెరిగాయి. ఆ సూచీల్లోని ఎల్‌ఐసి పెట్టుబడులకు భారీగా రిటర్న్స్ వచ్చాయి. స్మాల్ క్యాప్ సెగ్మెంట్‌లో సుజ్లాన్ ఎనర్జీ 250 శాతం పెరిగింది. ఇందులోనూ ఎల్‌ఐసి పెట్టుబడులు మూడు రెట్లు పెరిగి రూ.519 కోట్లకు చేరాయి. రైల్ వికాస్ నిగమ్ సూచీ 160 శాతం పెరగ్గా.. ఇందులో ఎల్‌ఐసి హోల్డింగ్స్ 2 రెట్లు పెరిగి రూ.2,076 కోట్లకు చేరాయి. 2024లోనూ భారీ లాభాలు కొనసాగవచ్చని అనేక ఫండ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి.

తప్పని డోలీ మోత

ప్రజాశక్తి-అనంతగిరి

మారుమూల గిరిజన గ్రామాలకు నిండు గర్భిణీలు, రోగులు వైద్య సేవల కోసం వెళ్లాలంటే డోలి కష్టాలు తప్పడం లేదు. మండలంలోని పెద్దకోట పంచాయతీ మద్రేబు గ్రామానికి చెందిన కొండతాబిలి రాధకు మంగళవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు డోలీలో పది కిలోమీటర్ల దూరం నుండి పిన్నకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వాం రోడ్డు మార్గం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

'సాగు'కు రుణమేదీ..!

- కౌలు రైతులకు రుణాల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం
- రెండు జిల్లాల వ్యవసాయ రుణ ప్రణాళిక సుమారు రూ.8 వేల కోట్లు
- 2023-24లో మంజూరు చేసిన రుణం రూ.424 కోట్లే
- 3 లక్షల మంది కౌలు రైతులుండగా లక్షా 46 వేల మందికే కౌలు కార్డులు
- కౌలు కార్డుదారుల్లోనూ సగం మందికే రుణం
- రబీ సాగులోనైనా రుణాలివ్వాలని
- కౌలు రైతుల వేడుకోలు'

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సాగు చేసే రైతును పక్కన పెట్టేశారు. ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఆసరా లేకుండాపోయింది. గడిచిన రబీ, ప్రస్తుత ఖరీఫ్‌లోనూ వర్షాలకు పంట నష్టపోయిన కౌలురైతులకు ప్రభుత్వ అండ లేకుండాపోయింది. సాగు చేసే రైతులకు పంట రుణాలు కూడా ఇవ్వని దుస్థితి నెలకొంది. 2023-24లో రెండు జిల్లాల్లోనూ కౌలు రైతులకు ఇచ్చిన రుణాలు, వ్యవసాయ రుణ ప్రణాళికకు ఏమాత్రం సంబంధం లేకుండా పోయింది. రబీలోనైనా పంట రుణాలిచ్చి ఆదుకోవాలంటూ కౌలురైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో మూడు లక్షల మంది వరకూ కౌలు రైతులు ఉన్నట్లు గతంలో అధికారులు రూపొందించిన లెక్కలే చెబుతున్నాయి. రెండు జిల్లాల పరిధిలోని వ్యవసాయ సాగులో 70 శాతం కౌలురైతులే చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యవసాయ సాగులో కీలక పాత్ర పోషిస్తున్న కౌలురైతులను మాత్రం ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. బ్యాంకుల నుంచి పంట రుణాల మంజూరులో ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతోంది. బ్యాంకర్ల ప్రతి సమావేశంలో కౌలురైతులకు విరివిగా పంట రుణాలు ఇవ్వాలంటూ ప్రకటనలతోనే సరిపెడుతున్నారు. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి విరుద్ధంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లాలో 89 వేల మంది కౌలురైతులకు సిసిఆర్‌సి (రుణార్హత కార్డులు) మంజూరు చేశారు. ఇప్పటి వరకూ 40 వేల మంది సిసిఆర్ కార్డుదారులకు రూ.297 కోట్లు రుణం మంజూరు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఏలూరు జిల్లాలో 57 వేల వరకూ సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేశారు. రుణాల మంజూరు మాత్రం 32,948 మంది కౌలుకార్డుదారులకు రూ.127 కోట్లు ఇచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి. రెండు జిల్లాలవ్యాప్తంగా మూడు లక్షల మంది వరకూ కౌలుదారులు ఉండగా సిసిఆర్‌సి అందుకున్న రైతులు లక్షా 46 వేలు మాత్రమే. దాదాపు మరో లక్షా 50 వేల మందికి కౌలుకార్డులు అందనే లేదు. ఈ ఏడాది లక్షా 46 వేల మందికి కౌలుకార్డులు ఇచ్చినప్పటికీ రుణాలు అందుకున్న రైతులు మాత్రం 73 వేల మంది మాత్రమే. అదీ రెండు జిల్లాల్లోనూ కలిపి రూ.424 కోట్లు మాత్రమే. రెండు జిల్లాల వ్యవసాయ రుణ ప్రణాళిక దాదాపు రూ.ఎనిమిది వేల కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో కౌలురైతులకు పంట రుణాల కింద మంజూరు చేసిన రుణం ఒక్క శాతం కూడా లేకుండాపోయింది. కౌలుకార్డులు అందుకున్న రైతుల్లోనూ సగం మందికి పంటరుణాలు అందనేలేదు. గడిచిన రబీ, ప్రస్తుత ఖరీఫ్‌లోనూ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఖర్చులు పెరిగిపోయి తీవ్ర నష్టాలను చవిచూశారు. సాగు చేస్తున్న కౌలురైతులకు మాత్రం ప్రభుత్వం పంటరుణాలు ఇవ్వడం లేదు. సాగు చేయని భూయజమానులకు పంటరుణాలు ఇస్తున్న పరిస్థితి ఉంది.

పంట నష్ట పరిహారం, బీమా సైతం భూయజమానికే

దెబ్బతిన్న పంటలకు సంబంధించిన నష్ట పరిహారం, బీమా సైతం కౌలురైతులకు అందడం లేదు. భూయజమాని ఖాతాలోకే చేరుతున్నాయి. ఇ-క్రాప్ ఆధారంగా పంటనష్టం నమోదు చేసిన పరిస్థితి నెలకొంది. ఇ-క్రాప్‌లో భూయజమానుల పేర్లే ఉన్నాయి. దీంతో పంట నష్టపరిహారం సైతం భూయజమానికే వెళ్తోంది. బ్యాంకులో పంటరుణం తీసుకున్న రైతులకే బీమా పరిహారం చేరుతోంది. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట నష్టం, బీమాపరిహారంతోపాటు రబీలోనైనా పంటరుణాలు అందించి అదుకోవాలని కౌలురైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- **రూ.30 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం**

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాత్రి వేళల్లో ఇళ్లు, బ్యాంకులల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన వారి నుంచి రూ.30లక్షలు విలుగల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వై.రిషాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం అందిన సమాచారం మేరకు ముద్దాయిలను పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ దగ్గర అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ముద్దాయిల పైన మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో కూడా పలు కేసులున్నట్లు జిల్లా తెలిపారు. డిఎస్‌పి ఎన్.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లాలోని పుంగనూరు, సదుం, గంగవరం, రామకుప్పంలో రాత్రి సమయంలో జరిగిన దొంగతనాలను ఛేదించే క్రమంలో పలమనేరు డి.ఎస్పీ పోలీసులను 4 బందాలుగా ఏర్పరిచి ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు అంతటా విచారణ జరిపినట్లు తెలిపారు. సదరు ముద్దాయిలు ఇళ్ళలోనే కాకుండా బ్యాంకు దోపిడిలు కూడా చేసేవారని పేర్కొన్నారు. వీరిని పుంగనూరు ఎస్‌ఐ సుకుమార్ సిబ్బందితో కలిసి పలమనేరు - గంగవరం ఫ్లైఓవర్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారు రమేష్, గోవిందరాజు, శ్రీనివాసులను, గవియప్ప, గణేష్, అశ్వత్ నారాయణగా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ.30లక్షలు విలువ గల 520 గ్రాముల బంగారు ఆభరణాలను రూ.5లక్షలు విలువ గల రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై చిన్నచూపు

- **నిధులు ఖర్చు చేయని హర్యానా, గుజరాత్**

న్యూఢిల్లీ : సేంద్రీయ వ్యవసాయంపై బిజెపి పాలిత రాష్ట్రాలైన హర్యానా, గుజరాత్ చిన్నచూపు చూస్తున్నాయి. పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పికెవివై) పథకం కింద ఈ రాష్ట్రాలకు గత మూడు సంవత్సరాల కాలంలో అందజేసిన నిధులలో ఒక్క రూపాయిని కూడా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి కోసం ఖర్చు చేయలేదని కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా ఇటీవల పార్లమెంటుకు తెలిపారు. కర్నాటక, మధ్యప్రదేశ్, పంజాబ్, తెలంగాణ రాష్ట్రాలకు గత మూడు సంవత్సరాల కాలంలో అందించిన నిధులు కూడా ఖర్చు కాలేదు. ఉత్తరాఖండ్ మాత్రం నిధుల వ్యయంలో ముందుంది. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని ఈశాన్య రాష్ట్రాలలో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నామని ముండా తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలలో సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు వేరే పథకాన్ని అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించే రైతుల ఖాతాలలో నేరుగా నిధులు జమ చేస్తామని, వారికి సేంద్రియ ఎరువులు కూడా అందజేస్తామని అర్జున్ ముండా వివరించారు. సేంద్రియ వ్యవసాయానికి భిన్నంగా ఉండే ప్రకృతి వ్యవసాయాన్ని కూడా కేంద్రం ప్రోత్సహిస్తోందని ముండా అన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
सिकिंद्राबाद शाखा / Bank of Baroda
సికింద్రాబాద్ శాఖ, ఇ.నం.1-2-64/1, గ్రౌండ్ ఫ్లోర్, నదన్‌వనం ఛాంబర్స్, సిటిసి పార్క్‌లేన్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500003.

డిమాండ్ నోటీసు
(షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారులైన మీ అభ్యర్థన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను హామీగా చూపి, వాటి పై ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం బ్యాంకుచేత రుణ ... [illegible]

... ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీచే బకాయివున్న పై పేర్కొన్న మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాల క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంకు వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏదేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రక్రియలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారాలతో పక్షపాతంలేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

తేది: 26.12.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో ఓఎఐఎస్ ఆటో ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, అంధేరి-కూర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారుడు **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగానోటీసులో పేర్కొన్న బాకీ మొత్తాలు చెల్లింపు/ రియలైజేషన్ తేది వరకు డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతోకలిపి **రూ.28,83,200.98/-(రూపాయలు ఇరవైఎనిమిది లక్షల ఎనభైమూడు వేల రెండువందలు & తొంభైఎనిమిది పైసలు మాత్రమే)** లను తిరిగిచెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టుదారులుగా **జోసెఫ్ బాబు గంగ్రాడాల, వి కవిదీపిక, సరోజిని గంగ్రాడాల, మెసర్స్ జోసెఫ్ కోటెడ్** ... [illegible]

... పాలడుగు వీరభద్రరావు ఆస్తి-89'9", **దక్షిణం:** కిలారు భాస్కర రావు ఆస్తి-96'6", **తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ (డొంక రోడ్డు)-89'0", **పడమర:** కోనేరు నాగభూషణం ఆస్తి-87'0".

తేది: 26-12-2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
Loan Account No : LN0000000013942
మీ విధేయులు, అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగపుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : 76-8-10/1, ఎఫ్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం వెనుక, విజయవాడ-520012

(అనుబంధం - 4) స్వాధీనతా నోటీసు
(రూల్ 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన మెసర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9తో చదువగల సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **16.09.2023వ తేదీన డిమాండ్ నోటీసును** జారీ చేయడమైనది. **రుణ ఖాతా నెం.లు 10839550** క్రింద పిలువబడిన దరఖాస్తుదారు/సహ దరఖాస్తుదారు/హామీదారులు **1. సింహాద్రి ఐస్ ఫ్యాక్టరీ సింహాద్రి** ఐస్ ఫ్యాక్టరీ, ఎస్.నం.6/26, 27, 28, జియన్నవలస, బొండపల్లి మండలం, గొట్లం గ్రామం, విజయనగరం-535003, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** డో.నం.1-104, వార్డు నం.1, మూల్యాంకనం నం.104, ఆర్.ఎస్.నం.365/8, 365/9, విసన్నపేట గ్రామం, కృష్ణాజిల్లా-521003. **2. వీరపనేని పావని,** డో.నం.1-12-02, గొట్లం, బొబపల్లి, గాయత్రి కాలేజీ వద్ద, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535260. **3. వీరపనేని సురేష్,** డో.నం.1-104, వార్డు నం.1, మూల్యాంకనం నం.104, ఆర్.ఎస్.నం.365/8, 365/9, విసన్నపేట గ్రామం (మం), విసన్నపేట మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- ... [illegible]

తేది : 21.12.2023 సం/- అధీకృత అధికారి
స్థలం: విస్సన్నపేట హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING
రిజిస్టర్డు ఆఫీసు- ఇండియన్ రేయాన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్ -362266.బ్రాంచి ఆఫీసు- 3వ అంతస్తు, 40-1-52సి, కెబిసిఎల్ బిల్డింగ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, బెంజ్ సర్కిల్ దగ్గర, ఎంజి రోడ్, విజయవాడ, అం.ప్ర.-520010.

టు, తేది: 22.12.2023
మిత్ర మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పంచాయత్ డోర్ నం.15-14, 60-4-4, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, సిద్దార్థ నగర్, సర్వే నం.18/1, వార్డు నం.32/4, కృష్ణా జిల్లా, పటమట ఎస్.ఓ, కృష్ణ, అం.ప్ర.-520010.
మిత్ర మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నం.:36-26-126/11, బిఎస్ఎన్ఎల్ భవన్ ఎదురుగా, ఏలూరు రోడ్, చుట్టుగుంట, మచ్చవరం ఎస్.ఒ (కృష్ణా), కృష్ణ, అం.ప్ర.-520004.
మధుసుధన శర్మ మాగంటి, పంచాయత్ డోర్ నం.15-14, 60-4-4, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, సిద్దార్థ నగర్, సర్వే నం.18/1, వార్డు నం.32/4, కృష్ణా జిల్లా, పటమట ఎస్.ఓ, కృష్ణ, అం.ప్ర.-520010.
మధుసుధన శర్మ మాగంటి, కేరాఫ్ మిత్ర మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నం.: 36-26-126/11, బిఎస్ఎన్ఎల్ భవన్ ఎదురుగా, ఏలూరు రోడ్, చుట్టుగుంట, మచ్చవరం ఎస్.ఒ (కృష్ణా), కృష్ణ, అం. ప్ర.-520004.
మాగంటి సుబ్రమణ్యం, పంచాయత్ డోర్ నం.15-14, 60-4-4, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, సిద్దార్థ నగర్, సర్వే నం.18/1, వార్డు నం.32/4, కృష్ణా జిల్లా, పటమట ఎస్.ఓ, కృష్ణ, అం.ప్ర.-520010. ... [illegible]

... ఐటెంలను డిస్పోజ్‌చేయుటకు ఎబిహెచ్ఎఫ్ఎల్ కు అస్కారం ఉంటుంది. సదరు వ్యక్తిగత ఐటెంల అమ్మకానికి ఏదేని బాధ్యత తీసుకోదు, దానిని ఏబిహెచ్ఎఫ్ఎల్ విక్రయించుటకు మరియు అట్టి అమ్మకం ద్వారా రాబట్టిన మొత్తాన్ని ఎబిహెచ్ఎఫ్ఎల్ యొక్క పుస్తకాల ప్రకారం బకాయిలకు సర్దుబాటుచేయబడుతుంది మరియు మిగతావి ఏవేని మీకు ఉన్నచో మీకు ఇవ్వబడుతుంది.
మీరు ఎబిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి ఆస్తిని ఖాళీగా అప్పగించగలరని కోరబడుచున్నది.

మీ విధేయుడు, అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్ఎఫ్ఎల్)

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
రిజిష్టర్డు ఆఫీసు :11వ అంతస్తు, టవర్ ఎ, పెనిసుల బిజినెస్ పార్క్, గన్‌పత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, సిఐఎన్ నం. యు67190ఎంహెచ్2008పిఎల్‌సి187552.
సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిసుల బిజినెస్ పార్క్, గన్‌పత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, సంప్రదించాల్సిన నం.(022) 61827414, (022) 61827375.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరుతూ సదరు తేదీన డిమాండ్ నోటీసును జారీచేశారు. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లా వాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, డిమాండ్ నోటీసు తేది నుండి దిగువ పేర్కొన్న మొత్తాలను దానిపై వడ్డీ& పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోపాటు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు చెల్లింపులచేయు నిమిత్తం ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్ ను విడిపించు కొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాల పై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తాలు	స్వాధీనత తేదీ
TCHHL08030 00100084395	[illegible]	15.11.2022 నాటికి, రూ.29,16,115/- [illegible]	22 డిసెంబర్, 2023
9834981	[illegible]	28.09.2023 నాటికి మొత్తం రూ.28,18,787/- [illegible]	22 డిసెంబర్, 2023
9565723	[illegible]	14.09.2023 నాటికి మొత్తం రూ.22,39,532/- [illegible]	23 డిసెంబర్, 2023

... 40' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** అనుబంధన ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్తి, ఈ సరిహద్దుల్లో ఏదేని సైటు పూర్తి విస్తీర్ణం 2057చ.గ.ల్లో 43చ.గ.ల విడదీయలేని& సూచించలేని భాగంతోసహా.
"బి" షెడ్యూలు: ఈజిమెంట్స్ అప్పుటెనంట్ మొ॥ హక్కులతోసహా దీని ఉమ్మడి హక్కులతోపాటు అన్ని వసతులుతోపాటు 1025చ.అ.ల (ఉమ్మడి ఏరియా& ఒక కార్ పార్కింగ్ ఏరియాతోసహా) ప్లింత్ ఏరియాతో "సాయి కృప ఎంక్లేవ్" యొక్క రెండవ అంతస్తులో ఉన్న అసంపూర్తి ఫ్లాట్ నం.304., మరియు **సరిహద్దులు: తూర్పు:** గ్రౌండ్ లో ఒపెన్ ఏరియా, **దక్షిణం:** గ్రౌండ్ లో ఒపెన్ ఏరియా, **పడమర:** ఉమ్మడి మెట్లు& ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

తేది: 23.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు/ విజయవాడ. టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL — LIC HOUSING FINANCE LTD
ఏరియా ఆఫీస్: డి నెం. 7-222, FF U3, 1వ అంతస్తు, తమ్మిరాజు నగర్, జె.పి. రోడ్డు, చినమీరాం, భీమవరం-534204, ప॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనత ప్రకటన
(స్థిరాస్తి కొరకు) SARFA&ESI చట్టం, 2002 (అనుబంధం-IV) రూల్ 8(1) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, భీమవరం ఏరియా ఆఫీస్ (పాత ఏలూరు ఏరియా ఆఫీస్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత/లుకు దిగువ పేర్కొనబడిన బకాయిసొమ్ములు, తదుపరి వడ్డీ / వ్యయాలు మొ॥నవి సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

1. ఋణగ్రహీత పేరు: శ్రీ. రాజమహేంద్రవరపు ప్రసాద్ (మరణించిన ఋణగ్రహీత), శ్రీమతి. హేమలత రాజమహేంద్రవరపు (సహ-ఋణగ్రహీత), శ్రీ. కోటి సూర్య వినయ్ రాజమహేంద్రవరపు (సహ-ఋణగ్రహీత), శ్రీమతి. గరికపాటి వాసంతి (లేటు శ్రీ. రాజమహేంద్రవరపు ప్రసాద్ యొక్క కుమార్తె) నివాసపు డోర్ నెం.9-116, బి.సి. కాలనీ, విస్సన్నపేట-521215, కృష్ణా జిల్లా (లోన్ నెంలు: 720400000596, 720400000379, 720400000378). డిమాండ్ నోటీసు తేది: 09/12/2022, బకాయి: రూ. 68,54,422.70 (అక్షరాల అరవై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయలు మరియు డబ్బై పైసలు) + భవిష్యత్తు వడ్డీ, వర్తించు ఛార్జీలు మరియు ఖర్చులు. సూచనప్రాయ స్వాధీనత తేది: 22.12.2023. ... [illegible]
2. ... [illegible] సూచనప్రాయ స్వాధీనత తేది: 22.12.2023. ... [illegible]

తేది: 22.12.2023, ప్రదేశం: భీమవరం A.O. (పాత ఏలూరు A.O.) సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

'సిఎఎ'ను ఎవ్వరూ అడ్డుకోలేరు : అమిత్ షా

కోల్‌కతా : పౌరసత్వ (సవరణ) చట్టం (సిఎఎ) అమలును దేశంలో ఎవ్వరూ అడ్డుకోలేరని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఇది దేశ చట్టమని వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ అంశంపై ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ జరిగిన నేషనల్ లైబ్రరిలో జరిగిన రాష్ట్ర బిజెపి సోషల్ మీడియా మరియు ఐటి వింగ్ సభ్యుల సమావేశంలో అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు. సిఎఎను అమలు చేయడం బిజెపి నిబద్ధత అని అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాల్లో 35 స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపి 18 సీట్లను గెలుచుకుందని గుర్తు చేశారు.

కాగా, సిఎఎని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. కొన్ని రాష్ట్రాలో లబిజెపియేతర ప్రభుత్వాలు ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీల్లో తీర్మానాలను కూడా ప్రవేశపెట్టాయి.

ఎంపి పిఎస్‌సి ఫలితాల్లో అతివల హవా

- టాప్10లో ఏడుగురు మహిళలే

ఇండోర్ : మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల్లో అతివలు సత్తా చాటారు. టాప్ 10లో ఏడుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రియాంక పాఠక్ అగ్రస్థానంలో నిలిచినట్లు ప్రకటించారు. డిప్యూటీ కలెక్టర్ (డిసి) పదవికి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే డిసికి ఎంపికైన ఇతర టాప్ 9 అభ్యర్థులు (ర్యాంకుల వారీగా) శివంగి బఘేల్, పూజా సోనీ, రాహుల్ కుమార్ పటేల్, నిధి మిశ్రా, హర్నీత్ కౌర్ కల్సి, సౌరభ్ మిశ్రా, సలోని అగర్వాల్, రితికా పాటిదార్ మరియు అశు తోష్ మహదేవ్ సింగ్‌లు ఉన్నారు.

ఎంపిపిఎస్‌సి నిర్వహించే స్టేట్ సర్వీస్ ఎగ్జామినేషన్ -2019 ఫలితాలను మంగళవారం అర్ధరాత్రి విడుదల చేశారు. 571 పోస్టులకు పరీక్షలు నిర్వహించామని, అయితే మధ్యప్రదేశ్ హైకోర్టులో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన కేసు పెండింగ్‌లో ఉన్నందున, వీటిలో 87 శాతం పోస్టుల ఫలితాలను మాత్రమే ప్రస్తుతం ప్రకటించామని అధికారులు తెలిపారు. . మిగిలిన 13 శాతం పోస్టుల ఎంపిక జాబితాను ఈ కేసులో తుది తీర్పు వెల్లడైన తర్వాత ప్రకటిస్తామని చెప్పారు.

ముస్లిం లీగ్ జమ్ముకాశ్మీర్‌పై ఐదేళ్ల నిషేధం

న్యూఢిల్లీ : ముస్లిం లీగ్ జమ్ముకాశ్మీర్ (మసరత్ ఆలం ఫ్యాక్షన్)సంస్థపై కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల నిషేధం విధించింది. దేశ వ్యతిరేక, వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు ఉగ్రవాదానికి సహకారం అందిస్తున్నందుకు గానూ దీనిపై వేటు వేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ బుధవారం ప్రకటించింది. ఈ సంస్థ పాక్ అనుకూల ప్రచారం చేస్తోందని, ముఖ్యంగా దీని ఛైర్మన్ మసరత్ ఆలం.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని హోంశాఖ తమ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అందువల్ల ఈ సంస్థపై ఐదేళ్లపాటు నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ముస్లిం లీగ్ జమ్ముకాశ్మీర్ (మసరత్ ఆలం ఫ్యాక్షన్) సంస్థకు మసరత్ ఆలం నేతత్వం వహిస్తున్నాడు. 'ఆల్ ఇండియా హురియత్ కాన్ఫరెన్స్' తాత్కాలిక అధ్యక్షుడిగా మసరత్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. 2010 నాటి జమ్ముకాశ్మీర్ అల్లర్ల కేసుతో మసరత్ పేరు వెలుగులోకి వచ్చింది. ఇదే కేసులో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఉగ్రవాద సంస్థలకు ఆర్థికసాయం చేశాడన్న అభియోగంతో 2019లో ఎన్ఐఎ అతడిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ప్రస్తుతం తీహార్ జైల్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు.

14 నుంచి రాహుల్ "భారత్ న్యాయ" యాత్ర

- తూర్పు నుంచి పశ్చిమకు..
- 6,200 కిలో మీటర్లు

14 రాష్ట్రాలు, 85 జిల్లాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ మరోసారి పాద యాత్ర చేపట్టనున్నారు. 'భారత్ న్యాయ' పేరిట ఈసారి ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి ప్రారంభించి పశ్చిమ తీరం వరకూ యాత్ర చేయనున్నారు. జనవరి 14న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ యాత్రను ప్రారంభించనున్నారు. మార్చి 20న ముంబాయిలో యాత్ర ముగియనుంది. 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల మీదుగా 6,200 కిలో మీటర్లగా ఈ యాత్ర జరగనుంది. ఈసారి యాత్రను హైబ్రిడ్ మోడ్‌లో రాహుల్ గాంధీ నిర్వహించనున్నారు. బస్ ద్వారా, అక్కడక్కడా కాలినడకన రాహుల్ భారత్ న్యాయ యాత్ర సాగనుంది. ఇది రాజకీయ యాత్ర కాదని, రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని ఎఐసిసి ఆర్గనైజేషన్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం కోసం నయా యాత్ర సాగుతుందని అన్నారు.

డిసెంబర్ 21 న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం ప్రకారం రాహుల్ గాంధీ రెండో దశ యాత్ర జరుగుతుందని అన్నారు. మణిపూర్ ప్రజల గాయాలను నయం చేసే ప్రక్రియలో భాగంగా ఈ యాత్ర ప్రారంభించాలని ఆయన అన్నారు. మొదటి దశలో గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 12 రాష్ట్రాలను కవర్ చేస్తూ దాదాపు 4,500 కిలోమీటర్లు ప్రయాణించగా, ఈసారి 14 రాష్ట్రాలను కవర్ చేస్తూ 6,200 కిలోమీటర్లు ప్రయాణించనున్నారని తెలిపారు. మణిపూర్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రలో సాగనుందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఆర్థిక అసమానతలు, మతోన్మాదం, నియంతృత్వం వంటి అంశాలను లేవనెత్తగా, న్యాయ యాత్ర దేశ ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై దృష్టి సారిస్తుందని తెలిపారు.

భారత్ జోడో యాత్రతో ఐక్యత, ప్రేమ, సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేసిన తర్వాత, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు న్యాయం కోరుతారని అన్నారు. ఈ యాత్రలో ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా) పార్టీలు కూడా పాల్గొంటాయా అనే ప్రశ్నకు వేణుగోపాల్ సమాధానమిస్తూ, తుది వివరాలను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలు కూడా ఆ యాత్రలో పాల్గొన్నారని గుర్తు చేశారు.

పాలస్తీనా ఖైదీలపై చిత్ర హింసలు

తాజాగా వెలుగు చూసిన వీడియో

గాజా: ఇజ్రాయెల్ దళాలు గాజాలోని పాలస్తీనా పౌరులను వారి కుటుంబాల ఎదుటే ఉరితీస్తున్నాయని, అంతర్జాతీయ యుద్ధ నియమాలను, మానవ హక్కులను బాహాటంగా ఉల్లంఘిస్తూ ఖైదీలను బహిరంగ నిర్బంధ శిబిరాల్లో పెడుతున్నాయి. పాలస్తీనియన్ ఖైదీలను రక రకాల హింసా పద్ధతులను ప్రయోగిస్తున్న వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. అనేక మీడియా ఛానెళ్లు గత వారం విడుదల చేసిన వీడియో ఫుటేజ్, ఇజ్రాయెల్ దళాలు డజన్ల కొద్దీ పాలస్తీనియన్ ఖైదీలను బహిరంగ మైదానంలో (స్పష్టంగా ఒక స్టేడియం) బట్టలూడదీసి నగ్నంగా కూర్చోబెట్టడాన్ని చూపించాయి. పాలస్తీనా ఖైదీల్లో చిన్నారులు, పసిపిల్లలు కూడా ఉన్నట్లు స్పష్టమవుతోంది.

డిసెంబర్ 7న, ఒక ఇజ్రాయెల్ టీవీ ఛానెల్‌లో ఇలాంటి వీడియోలు ఫోటోల సెట్ ప్రసారం చేయబడింది, దీనిలో డజన్ల కొద్దీ పురుషులు తమ లోదుస్తులను తొలగించి వీధి మధ్యలో కూర్చోవడం లేదా ఇజ్రాయెల్ దళాలు ట్రక్కులో తీసుకెళ్లడం కనిపించింది. వీరు పాలస్తీనా రెసిస్టెన్స్ గ్రూప్ హమాస్‌కు అనుబంధంగా ఉన్న వ్యక్తులు అని నివేదిక పేర్కొంది. వీడియోలో ఉన్న చాలా మందికి హమాస్‌తో ఎలాంటి సంబంధం లేదని, దాడి చేసిన ఇజ్రాయెల్ దళాలు వారిని నిర్బంధించి, అవమానించడం, హింసించడం వంటివి చేశాయని వారు ఆరోపించారు. పాలస్తీనా ఖైదీలను చిత్రీకరించిన ఇజ్రాయెల్ దళాలు నకిలీ లొంగుబాటును ప్రదర్శించాయని కూడా చాలా మంది పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ నేరాలపై తక్షణ మరియు నిష్పాక్షిక విచారణ జరపాల్సిన అవసరం ఉందని పాలస్తీనియన్ నేషనల్ ఇనిషియేటివ్ పార్టీ అధినేత ముస్తఫా బర్ఘౌటి, డిసెంబర్ 20న ఎక్స్(గతంలో ట్విట్టర్)లో, అల్-షిఫా హాస్పిటల్ డైరెక్టర్‌తో సహా వెయ్యి మందికి పైగా ఖైదీలు ఇజ్రాయెల్ దళాల చేతిలో క్రూర హింసకు గురయ్యారు.

లావ్రోవ్‌తో జైశంకర్ భేటీ

మాస్కో: రష్యాతో భారత్ సంబంధాలు చాలా బలంగా, స్థిరంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ప్రస్తుతం ఐదు రోజుల పర్యటన కోసం రష్యాలో ఉన్న జైశంకర్ ఆ దేశ విదేశాంగ మంత్రి లావ్రోవ్‌తో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ వ్యూహాత్మక పరిస్థితి, ఘర్షణలు, ఉద్రిక్తతలపై ఈ సమావేశంలో ఇద్దరు మంత్రులూ చర్చించారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ. "ఇరుదేశాల మధ్య సంబంధాలు చాలా బలంగా, స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ వ్యూహాత్మక పరిస్థితి, ఘర్షణలు, ఉద్రిక్తతలపై ఈ భేటీలో చర్చించాం. గ్లోబల్ సౌత్ ఎదుర్కొంటున్న సవాళ్లు, భిన్న ధ్రువ ప్రపంచాన్ని ఏకతాటిపైకి తేవడంపై దృష్టి సారించాం. మా ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని భావిస్తున్నాం. ఈ ఏడాది ఇప్పటికే ఆరుసార్లు సమావేశం కాగా ఇది ఏడోది' అని తెలిపారు. జీ20, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఏఎస్‌ఈఏఎన్, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలు ఈ వరుస భేటీలకు దోహదం చేస్తున్నాయని అన్నారు. రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ మాట్లాడుతూ.. భారత్-రష్యా సంబంధాలు సుదీర్ఘమైనవి, చాలా అద్భుతమైనవన్నారు. కాలానుగుణంగా ఇవి మరింత ముందుకు సాగుతున్నాయని అన్నారు. అలాగే, ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులో కుడంకుళం అణువిద్యుత్తు కేంద్రం నిర్మాణానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

గాజాలో మానవీయ సంక్షోభం

- ఆకలి రక్కసి కోరల్లో 5 లక్షల మంది పాలస్తీనీయులు

గాజా: గాజాలో అయిదు లక్షల మంది కంటే ఎక్కువ మంది అంటే జనాభాలో నాలుగింట ఒక వంతు మంది ఆకలితో అలమటిస్తున్నారు. అక్టోబర్ 7 నుంచి గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న బాంబు దాడులు, ముట్టడి అక్కడ మానవతా సంక్షోభాన్ని ఎత్తి చూపుతోంది. పాలస్తీనియన్ల మరణాల సంఖ్య ఇప్పుడు 20,000కి చేరుకుందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నివేదికలోని గణాంకాల ప్రకారం, ఇటీవలి సంవత్సరాలలో ఆఫ్ఘనిస్తాన్, యెమెన్‌లలోని క్షామం కన్నా ఇది తీవ్రమైనది. కరువు ప్రమాదం "ప్రతిరోజూ పెరుగుతోంది" అని నివేదిక హెచ్చరించింది, గాజాలోకి తగినంత సహాయం అందకపోవడంతో ఆకలి రక్కసి కోరలు చాస్తోంది. ఇది మరింత దిగజారే ప్రమాదముందని ఐరాస ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రధాన ఆర్థికవేత్త ఆరిఫ్ హుస్సేన్ హెచ్చరించారు. "గాజాలో ఇంత దారుణమైన మానవీయ సంక్షోభాన్ని ఇదివరకెన్నడూ చూడలేదని ఆయన అన్నారు.

యుద్ధం కారణంగా గూడు చెదిరిన పక్షుల్లా వలస బాట పట్టిన అయా బర్బఖ్, తాను ప్రతిరోజూ ఆహారం కోసం వస్తానని చెప్పింది.ఇతరుల మాదిరిగానే మమ్మల్ని బతకనివ్వండి. రోజూ చనిపోతున్న మనుషులను చూస్తుంటాం, వాళ్లలాగే చనిపోవాలని అనుకుంటాం. మమ్మల్ని అవమానించారు అని ఆమె అన్నారు.

దక్షిణ గాజా పట్టణంలోని రఫాలోని సూప్ కిచెన్ వద్ద గురువారం వందలాది మంది ప్రజలు కప్పులు కుండలు పట్టుకుని సూప్ కోసం ఎగబడుతున్న దృశ్యం.

వంటగదిని నిర్వహించే ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన మహమూద్ అల్-కిషావి మాట్లాడుతూ, వంట చేయడానికి ఇంధనం లేదని, కాబట్టి వారు కలపను కాల్చడానికి చుట్టుపక్కల వెతకవలసి ఉంటుందని చెప్పారు.పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఉన్నాయి మరియు వారికి తగినంత ఆహారం మా వద్ద లేదు అని కిషావి వాపోయారు.

ఇజ్రాయెల్‌కు మిగిలి ఉన్న కొద్దిమంది మిత్రదేశాలలో ఒకటైన అమెరికా కాల్పుల విరమణపై పట్టుబట్టడంలో విఫలమైందని గాజాలో ఆకలి తీవ్రతపై గురువారం నాటి నివేదిక నొక్కి చెప్పింది. గాజాకు సహాయం అందించేందుకు సంబంధించిన ఐరాస భద్రతా మండలి ఇటీవల ఆమోదించిన తీర్మానం చాలా బలహీనంగా ఉందని వారు నిట్టూర్చారు. అయితే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంతర్జాతీయ మద్దతు ఉన్నా లేకున్నా హమాస్‌ను నాశనం చేసే వరకు తమ దాడిని కొనసాగిస్తామని హూంకరిస్తున్నారు.

నేటి నుంచి ఐలు 14వ మహాసభ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అఖిల భారత న్యాయవాద సంఘం (ఐలు) 14వ అఖిల భారత మహాసభ గురువారం పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు జరగనున్నాయి. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, న్యాయం, సామ్యవాదం లక్ష్యంతో దేశవ్యాప్తంగా 50,000 కి పైగా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, న్యాయ అధ్యాపకుల సభ్యత్వం కలిగిన ఐలు మహాసభలు మతోన్మాదంపై పోరాటం, సేవ్ రాజ్యాంగం, సేవ్ ప్రజాస్వామ్యం నినాదంతో జరుగుతున్నాయి. ప్రారంభానికి సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దీపక్ గుప్తా, ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్. మురళీధర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అశోక్ కుమార్ గంగూలీ పాల్గొంటారు. దేశంలో ప్రజాస్వామ్యం, సోషలిజం, చట్టబద్ధమైన పాలన, ఒకే నేషన్-ఒకే ఎలక్షన్ వంటి అనేక అంశాల మీద, రాజ్యాంగపరమైన అంశాలమీద చర్చించనున్నారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ మహాసభలో చర్చించనున్నారు. ఐలు కొత్త కమిటీని ఈ మహాసభలో ఎన్నుకోనున్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి 600 మంది న్యాయవాదులు ప్రతినిధులుగా ఈ మహాసభలో పాల్గొనున్నారు. న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, న్యాయ ఆధ్యాపకుల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కూలంకషంగా ఈ మహాసభలో చర్చించనున్నారు. ఈ మహాసభని జయప్రదం చేయాలని అఖిల భారత న్యాయవాద సంఘం కార్యదర్శి నర్రా శ్రీనివాస రావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మాదవ రావు ఒక ప్రకటనలో కోరారు.

బజ్వా నేతృత్వంలో తాత్కాలిక రెజ్లింగ్ కమిటీ

- భారత ఒలింపిక్ సమాఖ్య

న్యూఢిల్లీ : తాత్కాలిక రెజ్లింగ్ బాడీ (అడహక్ కమిటీ)ని భారత ఒలింపిక్ సమాఖ్య (ఐఒసి) బుధవారం ప్రకటించింది. రెజ్లర్ల ఆందోళనలకు తలొగ్గిన కేంద్రప్రభుత్వం డబ్ల్యుఎఫ్ఐ నూతన ప్యానెల్‌ను రద్దు చేసిన సంగతి తెలిసిందే. అలాగే డబ్ల్యుఎఫ్ఐ నిర్వహణ వ్యవహారాల కోసం ఒక కమిటీని నియమించాలని కూడా ఐఒసిని కోరింది. దీంతో భూపిందర్ సింగ్ బజ్వా నేతృత్వంలో తాత్కాలిక కమిటీ (అడహక్ కమిటీ)ని ఐఒసి నియమించింది. ఎంఎం. సౌమ్య, మంజూష కన్వర్‌లు ఈ అడహక్ కమిటీలో సభ్యులుగా కొనసాగుతారని ప్రకటించింది.

డబ్ల్యుఎఫ్ఐలో న్యాయమైన, జవాబుదారీతనం, పారదర్శకత్వాన్ని నిర్ధారించడానికి ఈ అడహక్ కమిటీని నియమించినట్లు ఐఒఎ తెలిపింది.

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌గా ఎన్నికైన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఎన్నికలపై రెజ్లర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రెజ్లింగ్‌కు సాక్షి మాలిక్ రిటైర్మెంట్ ప్రకటించగా, మరో రెజ్లర్ బజరంగ్‌పూనియా పద్మశ్రీని వెనక్కి ఇచ్చేశారు. బ్రిజ్ భూషణ్ సింగ్ నివాసం నుండే డబ్ల్యుఎఫ్ఐ కార్యాలయం పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖేల్‌రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు వినేష్ ఫోగట్ ప్రకటించారు.

ఎండు కొబ్బరికి కనీస మద్దతు ధర పెంపు

- ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎండు కొబ్బరికి 2024 సీజన్‌లో చెల్లించే కనీస మద్దతు ధర పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొబ్బరి నూనె తయారు చేయడానికి ఉపయోగించే ఎండు కొబ్బరికి 2024 సీజన్‌లో క్వింటాల్‌కు రూ.11,160 కనీస ధరగా నిర్ణయించారు. కురిడి కొబ్బరి కాయకు చెల్లించే కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.12 వేలుగా నిర్ణయించారు. గత సీజన్ కంటే మిల్లింగ్ కొబ్బరి క్వింటాల్‌కు రూ.300, బాల్ (గుండ్రని) కొబ్బరికి రూ.250ల చొప్పున పెంపునకు ఆమోదం తెలిపారు. దీంతో ఎండు కొబ్బరి (మిల్లింగ్) క్వింటాల్ ధర రూ.11,160, ఎండుకొబ్బరి (బాల్) ధర రూ.12వేలకు చేరుకుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు నూనె తీయడానికి ఉపయోగించే కొబ్బరిపై 51.84 శాతం, కురిడిపై 63.26 శాతం మార్జిన్ లభిస్తుంది. జాతీయ స్థాయిలో నిర్ణయించిన వెయిటెడ్ ఉత్పత్తి వ్యయంతో పోల్చి చూస్తే ఇది1.5 రెట్లు ఎక్కువ.

అలాగే, బీహార్‌లోని దిఘా, సోనేపూర్‌లను కలుపుతూ గంగా నదిపై కొత్త 4.56 కిలో మీటర్ల పొడవు ఆరు-లేన్ వంతెన నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, త్రిపురలోని ఖోవాయి-హరీనా రహదారిని 135 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

దుగ్గి చెన్నారెడ్డిని పరామర్శిస్తున్న బి.ఆర్.తులసీరావు, ఎస్.నాగేశ్వరరెడ్డి, జి.వెంకటరత్నం, విజయరావు, ఎం.మాధవరెడ్డి తదితరులు

తెలంగాణా సాయుధ రైతాంగ ఉద్యమ చీఫ్ కొరియర్

చెన్నారెడ్డికి సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం (ఎన్‌టిఆర్ జిల్లా)

తెలంగాణ రైతాంగ పోరాటంలో చీఫ్ కొరియర్‌గా పనిచేసిన ఎన్‌టిఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామానికి చెందిన దుగ్గి చెన్నారెడ్డి(97)ని సిపిఎం నాయకులు బుధవారం పరామర్శించారు. గత కొద్దిరోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురయ్యారు. సిపిఎం రాష్ట్ర నాయకులు బిఆర్.తులసీరావు, సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, గొల్లపల్లి వెంకటరత్నం, విజయరావు, మద్దిరెడ్డి మాధవరెడ్డి తదితరులు ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు. చెన్నారెడ్డి కుమారుడు దుగ్గి శ్రీనివాసరెడ్డిని అడిగి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ తులసీరావు మాట్లాడుతూ.. 1949లో అజ్ఞాతంలోనే ఉండి పేదల తరుపున చెన్నారెడ్డి పోరాడారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ప్రజా వ్యతిరేక విధానాలపైనా ప్రజల తరపున నిలబడి పోరాటం చేశారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో చీఫ్ కొరియర్‌గానూ పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు వి.నాగరాజు, రెడ్డిగూడెం సీనియర్ నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, శ్రీరాంపురం శాఖ కార్యదర్శి ఇశ్రాయేలు, మోరంపూడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా పిచ్చాటూరులో శిశు సంక్షేమ భవనం నుంచి మినీ వ్యానుల్లో వెళుతున్న అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటికి వెళ్తున్న అంగన్‌వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి పట్ల, అంగన్‌వాడీల పట్ల ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దాడి, దూషణలకు దిగారు. దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి. మంత్రి అంబటి రాంబాబు కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరగా పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టారు. దీంతో, మరో మార్గంలో వెళ్లగా మళ్లీ అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. పలువురు సిఐటియు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని అంగన్‌వాడీల సమ్మె శిబిరానికి ఎంఎల్ఎ, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వచ్చి సందర్శించి మద్దతు తెలిపారు. వారి డిమాండ్లను సిఎం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. పెడనలో మంత్రి జోగి రమేష్ కార్యాలయాన్ని అంగన్‌వాడీలు ముట్టడించారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామల్లో ఎంఎల్ఎల కార్యాలయాలను, ఇళ్లను ముట్టడించి నిరసన తెలిపారు. అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్, గుంతకల్లు, శింగనమల, రాప్తాడు, తాడిపత్రి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడించారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, మడకశిర, హిందూపురం, పెనుకొండ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేల ఇంటి ముందు ధర్నా చేశారు. గూడూరు, తిరుపతి, శ్రీకాళహస్తి ఎంఎల్ఎల ఇళ్లను ముట్టడించారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని ఎమ్మెల్యే కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లా పొదలకూరు

మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి

అనకాపల్లి పట్టణంలో భారీ మానవహారం చేపట్టిన అంగన్‌వాడీలు

రోడ్డులోని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. అంగన్‌వాడీల సమస్యను చీఫ్ సెక్రటరీని దృష్టికి తీసుకెళతానని గుంటూరులోని బ్రాడీపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత హామీ ఇచ్చారు. పొన్నూరు, తెనాలి ఎమ్మెల్యేల ఇళ్లను అంగన్‌వాడీలు ముట్టడించారు. నరసరావుపేటలో సమ్మె శిబిరాన్ని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, న్యాయవాదులు సందర్శించి సంఘీభావంగా మాట్లాడారు.

ఏలూరులో ఎంఎల్ఎ ఆళ్ల నాని ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. పెదపాడు, పెదవేగి, దెందులూరు, నూజివీడు, ఉంగుటూరు, పోలవరం, చింతలపూడి, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఉంగుటూరు, ఆచంట ఎమ్మెల్యేల ఇళ్లను, క్యాంప్ కార్యాలయాలను ముట్టడించారు. తణుకులో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఇంటిని ముట్టడించి ఆయనకు వినతిపత్రం అందజేశారు. పాలకొల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆట పాటలతో నిరసన తెలిపారు. కోనసీమ జిల్లా అమలాపురంలో మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటిని, రామచంద్రపురంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మంత్రి తానేటి వనిత, తునిలో మంత్రి రాజా ఇళ్లను ముట్టడించారు. ముమ్మిడివరం, రావులపాలెం, గోపాలపురం, నిడదవోలు, జగ్గంపేట, కాకినాడ రూరల్ ఇళ్ల వద్ద బైటాయించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అనకాపల్లిలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ క్యాంపు కార్యాలయాన్ని, ఎంపి డాక్టర్ బివి.సత్యవతి ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. అనకాపల్లిలో మానహారం నిర్వహించారు. దేవరాపల్లి మండలం తారువలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. చోడవరంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అల్లూరి జిల్లా పాడేరులో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా తలారిసింగిలోని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటి వరకూ ర్యాలీ నిర్వహించారు. అరకులోయ ఎమ్మెల్యే ఇంటిని, ముంచంగిపుట్టులో విశాఖ జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ సుభద్ర ఇంటిని ముట్టడించారు. విజయనగరం జిల్లా గరివిడిలో మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంతో పాటు విజయనగరం, నెల్లిమర్ల, ఎస్.కోట, బొబ్బిలి, రాజాం ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో డిప్యూటీ సిఎం రాజన్నదొర ఇంటిని, పార్వతీపురం, పాలకొండ, కురుపాం ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడించి నిరసన తెలిపారు. శ్రీకాకుళంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు క్యాంపు కార్యాలయం వద్ద, ఆమదాలవలసలో స్పీకర్ తమ్మినేని సీతారాం నివాసం ఎదుట బైఠాయించారు. పలాసలో రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఇంటిని, కవిటిలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ ఇంటిని ముట్టడించారు.

ఇలాగే తిరుగుతుండండి : బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని కోరడం సబబే అని, ఏ మేరకు పెంచాలనే నిర్ణయం ముఖ్యమంత్రి జగనన్నదే అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ముఖ్యమంత్రిపై నమ్మకం ఉంచాలని, అసలు ఎంతమందికి నమ్మకం ఉందో చేతులు ఎత్తాలని కోరారు. ఒక్కరూ చెయ్యెత్తకపోయేసరికి 'నమ్మకం లేనప్పుడు ఎవరేం చేస్తారు... ఇట్లాగే తిరుగుతూ ఉండండి' అని అన్నారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు కోన ఇంటిని ముట్టడించారు. కోన రఘుపతికి వినతిపత్రం ఇద్దామని వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తోపులాట జరిగింది. ఈ నేపథ్యంలో కోన అంగన్‌వాడీలకు వద్దకు వచ్చి అర్జీ తీసుకున్న అనంతరం పైవిధంగా వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలి : సుబ్బరావమ్మ

రాష్ట్ర ప్రభుత్వం ఐదు దఫాలుగా అంగన్‌వాడీ వర్కర్లను అవమానపరిచే, కించపరిచే పద్ధతిలో చర్చలు చేసిందని, ఈ విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ హితవు పలికారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల దీక్షా శిబిరంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన అదే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

నిధులు గంగపాలు

(మొదటి పేజీ తరువాయి)

టిఎంసిల నీటిని తెచ్చి పంటలకు అందించాలని కోరారు. గేట్లు కొట్టుకుపోవడానికి కారకులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండు వారాలకుపైగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే సిఎంకు తెలియదంటూ మంత్రులు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆయన నీరో చక్రవర్తిని తలపిస్తున్నారని విమర్శించారు. మీరు ఇచ్చిన హామీనే అంగన్‌వాడీలు అమలు చేయాలని కోరుతున్నారని, ఇది కూడా సంక్రాంతి తర్వాత అనడం.. ఎన్నికల తర్వాత అమలు చేస్తామంటూ పూటకో మాట చెప్పడం బాధ్యతాయుతంగా లేదన్నారు. అంగన్‌వాడీల సమ్మెను అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని పార్టీలు, సంఘాలు సంఘీభావం తెలిపాయని, సమస్యలను పరిష్కరించకపోతే వామపక్షాలు కూడా ప్రత్యక్షంగా రంగంలోకి దిగి వాళ్లకు అండగా పోరాడాల్సి వస్తోందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఆశా వర్కర్లు పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పాల్గొన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు సందర్శనలో పార్టీ జిల్లా నేతలు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జె.జయంతిబాబు, స్థానిక నేతలు ఉబ్బా ఆదిలక్ష్మి, సుబ్బారావు ఉన్నారు.

మీకోసం

వంటగదిలో వాడే కత్తెరలకు తరచూ వాజ్‌లైన్ రాస్తూ ఉంటే పదును పోకుండా చాలాకాలం మన్నుతాయి.

జీవన సౌరభం

ఆలోచించి తీసుకున్న నిర్ణయం, కష్టపడి తెచ్చుకున్న అవకాశం, ఓటమి తర్వాత వచ్చే అనుభవం, గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం ఎప్పటికీ వృధాపోవు.

JEEVANA జీవన the family

రంగుల కార్డు

విజిల్ వేసుకుంటూ రోడ్డు మీద వస్తున్న ఎల్లమ్మను ఇంటిలో నుండి చూసింది ఐదవ తరగతి చదువుతున్న వర్ణిక. అప్పటికే ఇంటిముందు పోగు చేసిన చెత్తను ప్లాస్టిక్ బకెట్లో ఉంచుకొని ఎల్లమ్మకు ఇవ్వడానికి ఇరుగుపొరుగు వారు వచ్చారు. వర్ణిక కూడా అక్కడకు వెళ్ళింది. అక్కడున్న వారి వైపు చూస్తూ 'ఆంటీ, కొత్త సంవత్సరం వస్తోంది కదా! మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు' అంటూ ఒక్కొక్కరికీ చెప్పింది. వాళ్ళు సమాధానంగా 'నీకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తల్లీ' అన్నారు.

ఇలా ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ పక్కనే ఉన్న ఎల్లమ్మను ఎవరూ పట్టించుకోలేదు. ఈలోపు వర్ణిక ఎల్లమ్మ వైపు తిరిగి 'ఆంటీ, నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇది మీ కోసమే ప్రత్యేకంగా చేసాను' అంటూ తాను చేసిన గ్రీటింగ్ కార్డు ఎల్లమ్మ చేతిలో పెట్టింది.

నీలం రంగు కార్డుమీద స్కెచ్ పెన్‌తో గీసిన మూడు ఎర్రటి గులాబీలు, మధ్యలో నూతన సంవత్సర శుభాకాంక్షలు రాసిన ఆ కార్డు చూసిన ఎల్లమ్మకు కన్నీళ్లు ఆగలేదు.

'అమ్మా, పొద్దున్న నుంచి వస్తున్నాను. ఎవరూ నాకు శుభాకాంక్షలు చెప్పలేదు. ఇంత అందమైన రంగు పేపరు మీద శుభాకాంక్షలు రాసి ఇచ్చావు. నాకు చాలా సంతోషంగా వుంది' అంటూ వర్ణికను గట్టిగా హత్తుకుంది ఎల్లమ్మ. వర్ణిక చేసిన మంచిపనికి ఎంతగానో మెచ్చుకుంటూ అక్కడున్న వారందరూ ఎల్లమ్మకి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

– ఓట్ర ప్రకాష్ రావు,
తిరుత్తణి



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన అంకెలను వరుసగా కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.

నేను గీసిన బొమ్మ

ఘంటశాల జ్ఞాన ప్రదీప్తి, 5వ తరగతి
ఎంపిపిఎస్ చటాకాయ, కైకలూరు మండలం
ఏలూరు జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మళ్లీ కోవిడ్ భయం..
అప్రమత్తత అవసరం ...

ప్రస్తుతం చలి తీవ్రత బాగా ఉంది. దీనికి తోడు కోవిడ్ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. గత కాలంలో కోవిడ్ మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పింది. ఆ చేదు జ్ఞాపకాలను విస్మరించకుండా ప్రబలుతున్న వైరస్‌ని సమర్ధవంతంగా తిప్పికొట్టాలి. వరుసగా పండుగల హడావిడి ఉంది. బస్‌స్టేషను, రైల్వే స్టేషన్లతో పాటు నూతన సంవత్సర వేడుకలతో ఎక్కడికక్కడ జనసందోహాలు కనిపిస్తాయి. వైరస్ భయం వెంటాడుతున్న వేళ అజాగ్రత్త కూడదు.

కోవిడ్ కొత్త రూపాంతరం, జెఎన్–1 అంత ప్రమాదకారి కాకపోయినా తగు జాగ్రత్తలు తీసుకోవడం మర్చిపోవద్దు. అసలే చలికాలం. ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ. పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా జలుబు, దగ్గు, ఆయాసం, జ్వరం బారిన పడుతున్న వారు ఈమధ్య కాలంలో బాగా పెరుగుతున్నారు. ఆందోళన చెందకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

ఇప్పుడు అందరూ కోవిడ్ మార్గదర్శకాలలో ముఖ్యమైన మాస్క్ వినియోగం తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా బయటికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరూ ధరించాలి. గుమిగూడిన జనంలోకి వెళ్లకుండా ఉంటే మంచిది. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే మాస్క్ వేసుకోవాలి. ఈ మాస్క్, కోవిడ్ వైరస్ నుండే కాక, ఇతర వ్యాధులను వ్యాపింపజేసే అనేక సూక్ష్మజీవుల నుంచి కూడా మనల్ని కాపాడుతుంది.

అపరిశుభ్రత కూడా వైరస్ వ్యాప్తికి ప్రధాన కారణం. శ్వాసకోశ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు అపరిశుభ్రత వల్లే ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మురికి చేతులతో నోరు, ముక్కును తాకడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందుతాయి. అందువల్ల వీలైనంత వరకు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బయటి నుంచి వచ్చిన తర్వాత సబ్బు నీళ్లతో చేతులను బాగా కడగాలి. శానిటైజర్‌ని ఉపయోగించడం శ్రేయస్కరం.

బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల సాధారణ జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు తరచూ దాడి చేస్తాయి. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి.

ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు, తృణధాన్యాలు మొదలైనవి చేర్చుకోవాలి. రోజువారీ ఆహారంలో ఇవి భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందుతాయి.

శరీరానికి తగినంత నీరు కావాలి. ఈ కాలంలో దాహంగా లేదని నీరు తాగకుండా ఉంటారు. శరీరం డీహైడ్రేట్ కావడం వల్ల శ్లేష్మ పొర మందంగా మారుతుంది. ఇది గాలి మార్గాన్ని ఇరుకైనదిగా చేస్తుంది. దీని వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి తగిన మోతాదులో నీరు తాగాలి.వ్యాయామం చేయడం వల్ల ఊపిరితిత్తులు బలపడతాయి. కాబట్టి రోజూ కొంత సమయం పాటు వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి.

రంగవల్లి



సాతివల్లి శ్రీదేవి,
తూర్పు చోడవరం,
పశ్చిమగోదావరి జిల్లా.

15 చుక్కలు 3 వరుసలు, 11 చుక్కలు 4 వరుసలు, 3చుక్కలు 2 వరుసలు

ముగ్గులు పంపవల్సిన మా చిరునామా :
మెయిల్ ఐడి : jeevanapageps@ gmail.com
వాట్సాప్ : 83329 25496

వ్యర్థాల నుంచి కళాఖండాల సృజన

కాగితాలు, దుస్తులు, ఆకులు, చెక్కలపై సూక్ష్మ కళాఖండాలు చూడటానికి ఎంతో అబ్బురంగా ఉంటాయి. అలాంటి సృజనకు పదునుపెట్టే బొమ్మలూ కొలువు తీరితే తనివి తీరా చూడకుండా ఉండలేము. వ్యర్థాలకు అర్థాలకు చెప్పేలా అద్భుతమైన కళాకృతులు సృజియిస్తున్నాడు కృష్ణా జిల్లా గన్నవరం మండలం రాయ్‌నగర్‌కు చెందిన చలపాక కిరణ్. మనం చిన్న చూపు చూసే వ్యర్థాలను ఈ యువకుడు అద్భుత కళాఖండాలుగా మార్చేస్తున్నాడు. తండ్రి వృత్తిరీత్యా బంగారపు వస్తువులను తయారుచేసే నిపుణుడు కావడంతో.. అతడి ప్రతిభకు మరింత ప్రోత్సాహం దొరికింది.

నాల్గో తరగతి వయసు నుంచి తండ్రి చేస్తున్న బంగారు పనిలో ఆకృతులను గమనించేవాడు. అప్పటినుంచి సూక్ష్మ కళపై అభిరుచి ఏర్పడింది. తొలుత మైనంతో చిన్న చిన్న జంతువులు, వృక్షాల నమూనాలు తయారు చేశాడు. తనకు ఒక గుర్తింపు రావాలన్న ఉద్దేశంతో ఆలోచనకు మరింత పదును పెట్టాడు. మునివేళ్లపై నిలిచే సైజులో ఉండేలా బైక్, విమానాలు, కార్లు, బోట్లు, రాకెట్లు వంటి అనేకమైన ఆకృతులు తయారు చేశాడు. పర్యావరణం, నది, సముద్రం వంటి నమూనా బొమ్మలు చూడముచ్చట గొల్పుతున్నాయి. సరికొత్తగా ఆకృతులు తయారుచేస్తూ తన ఇంటిని కళాఖండాలతో నింపేస్తున్నాడు. కిరణ్‌కు ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేశారు.

పేపర్ ఆర్ట్‌లో అందెవేసిన చేయి

సూక్ష్మకళతో పాటు పేపర్ కటింగ్ వర్క్ కిరణ్‌కు మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది. చేయి తిరిగిన కళాకారులు కూడా ఔరా అనిపించేలా తన పేపర్ కటింగ్‌లో కళాఖండాలు సృష్టిస్తున్నాడు. ఎవరి వద్దా ఎలాంటి తర్ఫీదు తీసుకోకుండానే కేవలం తన అభిరుచి, ఆసక్తిని నమ్ముకుని ఈ నైపుణ్యం సంపాదించాడు. పక్షులు, జంతువుల ప్రతిమలను ఆవిష్కరిస్తున్నాడు. అతికష్టమైన ముఖ చిత్రాలను సైతం చేయగలుగుతున్నాడు. దీనికి 18 నుంచి 36 గంటల సమయం పడుతుందని కిరణ్ చెబుతున్నారు. ఎవరి ముఖచిత్రాన్ని అయినా ఒకసారి చూసి, పేపర్‌పై ఆవిష్కృతం చేస్తున్నాడు. ఈ యువకుడి సృజన పట్ల ఎంతోమంది విద్యార్థులు ఆకర్షితులు అవుతున్నారు.

– నెక్కలపు శ్రీనివాసరావు, ప్రజాశక్తి విలేకరి,
గన్నవరం, సెల్ : 94925 25256

అభిరుచి అలవాటుగా మారింది : కిరణ్

తొలుత మైనంతో కళాఖండాలు తయారు చేసేవాణ్ని. మైనంతో చేసే వస్తువులకు ఎక్కువ మన్నిక ఉండదన్న ఆలోచనతో చెక్కను ఎంచుకున్నాను. ఇంట్లో బల్లలు, కుర్చీలు, టేబుళ్ల వంటి వస్తువులు మరమ్మతులకు గురైనప్పుడు వాటి విడిభాగాలు తీసుకుని సూక్ష్మకళకు ప్రాణం పోశా. దీనికి ఇంట్లో దొరికే బ్లేడులు, స్టిక్కరింగ్, నైఫ్‌లే ఉపకరణాలుగా మార్చుకున్నాను.

– చలపాక కిరణ్, సూక్ష్మకళ నిపుణుడు

'కోటి'కి స్వరమిచ్చిన రవితేజ

ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో తేజ సజ్జా హీరోగా తెరకెక్కుతున్న సినిమా 'హనుమాన్'. జనవరి 12న ఈ సినిమా రిలీజ్ అవ్వనుంది. ఇప్పటికే ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ తాజాగా ఓ అప్డేట్ విడుదల చేశారు. సినిమాలో 'కోటి' పాత్రకు రవితేజ వాయిస్ ఓవర్ ఇస్తున్నట్టు పోస్టర్ ద్వారా ప్రకటించారు. 'కోటి' పాత్రలో ఓ కోతి కనిపిస్తుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

పోలీసు పాత్రలో ప్రభాస్

సందీప్ వంగా దర్శకత్వంలో వస్తున్న సినిమా స్పిరిట్‌లో హీరో ప్రభాస్ పోలీస్ పాత్రలో మొదటిసారి నటించబోతున్నారని నిర్మాత ప్రణయ్‌రెడ్డి తెలిపారు. 'సందీప్‌రెడ్డి గత చిత్రాల్లో హీరోల క్యారెక్టర్ ఎలా ఉంటుందో స్పిరిట్‌లోనూ ప్రభాస్ పాత్ర అలాగే ఉంటుంది. యాంగ్రీ యంగ్ మ్యాన్‌గా కనిపిస్తాడు. వచ్చే ఏడాది ఈ సినిమా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. సందీప్ వంగా–అల్లు అర్జున్ (బన్నీ) కాంబో కోసం ఇంకా కథం సిద్ధం కాలేదు. బన్నీ ఇమేజ్‌కు సరిపడా కథ సిద్ధం కాలేదు' అని వివరించారు.

సంక్రాంతికి 'మిషన్ చాప్టర్-1'

అరుణ్ విజయ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం మిషన్ చాప్టర్ 1 ఐచ్చంయన్నదు ఇల్లయే. ఈ చిత్రంలో అమీ జాక్సన్, నిమీషా సజయన్ కథానాయికలుగా నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ విడుదల చేయబోతున్నారు. సంక్రాంతికే ఈ సినిమాను విడుదల చేయనున్నామని చిత్ర బృంద ప్రతినిధులు తెలిపారు. మంచి యాక్షన్‌తో రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. అభిహాసన్, భరత్ బొప్పన్న ముఖ్యపాత్రలు పోషించారు. సంగీతం : జీవీ ప్రకాష్‌కుమార్.

హైద్రాబాద్‌లో 'సరిపోదా శనివారం'

నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' చిత్ర షూటింగ్ తాజాగా హైద్రాబాద్‌లో ప్రారంభమైంది. వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాని డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. గత నెలలో ఈ సినిమా ఒక షూటింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రస్తుత షూటింగ్‌లో ప్రధాన తారాగణంపై టాకీ పార్ట్ చిత్రీకరించనున్నారు. నాని, ఇతర కీలక తారాగణం ఇందులో పాల్గొంటారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్ జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

'హిట్లర్' టీజర్ రిలీజ్

విజయ్ ఆంటోనీ నటిస్తున్న కొత్త సినిమా 'హిట్లర్'. చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ధన రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదలైంది. డిక్టేటర్ లాంటి ఒక రాజకీయ నాయకుడు, అతన్ని వేటాడే ఓ కిల్లర్, ఆ ప్లాన్‌ను అడ్డుకుని, కిల్లర్‌ను టార్గెట్ చేసిన ఓ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్.. ఈ మూడు పాత్రలను పరిచయం చేస్తూ టీజర్ సాగింది. కిల్లర్‌గా విజయ్ ఆంటోనీ కొత్త లుక్, క్యారెక్టరైజేషన్‌లో కనిపించారు. హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదలవ్వబోతోంది.

ఆస్కార్ నటుడు కున్ అనుమానాస్పద మృతి

దక్షిణ కొరియాకు చెందిన నటుడు లీ సున్ కున్ (48) బుధవారం ఉదయం అనుమానాస్పదంగా మృతి చెందారు. సియోల్‌లోని ఓ పార్క్ వద్ద పార్కు చేసి ఉన్న కారులో ఆయన మృతి చెందివుండటాన్ని పోలీసులు గుర్తించారు. 92వ ఆస్కార్ విజేతలకు పారాసైట్ చిత్రంలో పార్క్ డాంగ్ ఇక్ అనే ధనవంతుడి పాత్రలో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. థ్రిల్లర్ హెల్ప్‌లెస్, ఆల్ అబౌట్ మై వైఫ్, ఎ హార్డ్ డే సినిమాల్లో నటించి కొరియాలో ప్రముఖ నటుడిగా గుర్తింపు పొందారు. 1975లో ఆయన జన్మించారు. తొలుత క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి ఆ తర్వాత హీరోగా మారారు. తనతో పనిచేసిన నటి జియోన్ హై జిన్‌ను 2009లో పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత అక్టోబర్‌లో సియోల్‌లోని ఓ బార్ ఉద్యోగితో కలిసి డ్రగ్స్ తీసుకున్నట్లు ఆరోపణలు రావటంతో విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన్ను 'నో వే ఔట్' అనే టీవీ సిరీస్‌ను తప్పించటంతో మనోవేదనతో ఉన్నారు. ఇంట్లో సూసైడ్ నోట్ కనిపించిందని పోలీసులకు భార్య ఫిర్యాదు చేశారు.

పట్టు బిగిస్తున్న దక్షిణాఫ్రికా

- తేలిపోయిన భారత బౌలర్లు
- ఎల్గర్ అజేయ సెంచరీ
- దక్షిణాఫ్రికా 256/5

ఎల్గర్ (బ్యాటింగ్) 140 పరుగులు

సెంచూరియన్: దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్ సెంచరీకి తోడు బెడింగ్హామ్(56) అర్ధసెంచరీతో రాణించడంతో దక్షిణాఫ్రికా జట్టు తొలి టెస్ట్‌లో ఆధిక్యత సంపాదించింది. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 208పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారతజట్టు 245పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ కేఎల్ రాహుల్(101) సెంచరీతో కదం తొక్కాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా జట్టును డీన్ ఎల్గర్ సెంచరీ(135, 23ఫోర్లు)తో ఆదుకున్నాడు. భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్న ఎల్గర్.. శతకంతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌పై ఆధిక్యతను సంపాదించింది. బెడింగ్హామ్(56) అర్ధసెంచరీతో రాణించాడు. ఠాకూర్ వేసిన 22వ ఓవర్లో బౌండరీ కొట్టి 79బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన ఎల్గర్.. అతడే వేసిన 43వ ఓవర్లో తొలి బంతికి మిడ్ వికెట్ దిశగా ఆడి సెంచరీని పూర్తిచేసుకున్నాడు. టెస్టులలో అతడికి ఇది 14వ సెంచరీ. ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఆరంభంలోనే ఎయిడెన్ మార్క్రమ్(5) ఔటయ్యాడు. రెండో వికెట్‌కు ఎల్గర్.. టోనీ డి జోర్జి(28) 93పరుగులు జోడించారు. ఈ జోడీని బుమ్రా విడదీశాడు. వరుస ఓవర్లలో బుమ్రా.. జోర్జి, కీగన్ పీటర్సన్(2)ను ఔట్ చేశాడు. బుమ్రా, సిరాజ్ కాస్త ఫర్వాలేదనిపించినా శార్దూల్ ఠాకూర్, ప్రసిధ్ కృష్ణలు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. రెండోరోజైన బుధవారం ఆట నిలిచే సమయానికి దక్షిణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 5వికెట్ల నష్టానికి 256పరుగులు చేసింది. దీంతో సఫారీ జట్టుకు భారత్‌పై కేవలం 11 పరుగుల ఆధిక్యత లభించింది. క్రీజ్‌లో ఎల్గర్(140), జెన్సన్(3) ఉన్నారు. బుమ్రా, సిరాజ్‌కు రెండేసి, ప్రసిధ్ కృష్ణకు ఒక వికెట్ దక్కాయి.

కెఎల్ రాహుల్ సెంచరీ..

టీమిండియా వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ సెంచరీతో కదం తొక్కి ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాపై వికెట్ కీపర్‌గా సెంచరీ కొట్టి రెండో బ్యాటర్‌గా కెఎల్ రాహుల్ నిలిచాడు. అంతకుముందు రిషబ్ పంత్ సఫారీ జట్టుపై వికెట్ కీపర్ హోదాలో తొలిసారి సెంచరీని కొట్టాడు. గత ఏడాది భారతజట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు రాగా కేప్‌టౌన్‌లో రిషబ్ పంత్ తొలిసారి సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అలాగే సెంచూరియన్‌లో వరుసగా రెండు సెంచరీలు కొట్టిన తొలి బ్యాటర్ కూడా కెఎల్ రాహుల్ మాత్రమే.

వర్షం అడ్డంకి

రెండోరోజు ఆట ప్రారంభానికి కూడా వరుణుడు అడ్డు తగిలాడు. వర్షం కారణంగా మైదానం చిత్తడిగా మారడంతో ఆట ఆలస్యమైంది. తొలిరోజు కూడా వెలుతురు లేమి కారణంగా 59 ఓవర్లే మ్యాచ్ జరిగింది. చివరి సెషన్‌లో వర్షం పడడంతో నిర్ణీత సమయం కంటే ముందే ఆట ముగిసిన విషయం తెలిసిందే.

స్కోర్‌బోర్డు..

భారత్ తొలి ఇన్నింగ్స్: 245

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్క్రమ్ (సి)రాహుల్ (బి)సిరాజ్ 5, ఎల్గర్ (బ్యాటింగ్) 140, జోర్జి (సి)జైస్వాల్ (బి)బుమ్రా 28, పేటర్సన్ (బి)బుమ్రా 2, బెడింగ్హామ్ (బి)సిరాజ్ 56, వెర్రెయనె (సి)రాహుల్ (బి)ప్రసిధ్ 4, జెన్సన్ (బ్యాటింగ్) 3, అదనం 18, (66ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 256పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/104, 3/113, 4/244, 5/249 **బౌలింగ్:** బుమ్రా 16-3-48-2, సిరాజ్ 15-0-63-2, శార్దూల్ 12-2-57-0, ప్రసిధ్ 15-2-61-1, అశ్విన్ 8-3-19-0

బంగ్లా సంచలనం
తొలి టి20లో న్యూజిలాండ్‌పై గెలుపు

నైపియర్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టి20 బంగ్లాదేశ్ జట్టు సంచలన విజయం నమోదు చేసింది. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన బంగ్లా జట్టు బుధవారం జరిగిన తొలి టి20లో ఐదు వికెట్ల తేడాతో చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను బంగ్లాదేశ్ బౌలర్లు కట్టడి చేశారు. దీంతో ఆ జట్టు నిర్ణీ 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 134పరుగులు చేసింది. నీషమ్(48)టాప్ స్కోరర్. బంగ్లాదేశ్ బౌలర్లు ఇస్లామ్‌కు మూడు, మెహిదీ హసన్, ముస్తాఫిజుర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం బంగ్లాదేశ్ ఓపెనర్ లింటన్ దాస్(42నాటౌట్), సౌమ్య సర్కార్(22) బ్యాటింగ్‌లో రాణించడంతో 18.4ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 137పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. న్యూజిలాండ్ బౌలర్లు ఇష్ సోథీ, మిల్నే, నీషమ్, బెన్, కెప్టెన్ సాంట్నర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మెహిదీ హసన్‌కు లభించగా.. రెండో టి20 మౌంట్‌ముఘనెయి వేదికగా శుక్రవారం జరగనుంది.

జైపూర్-ఢిల్లీ మ్యాచ్ టై
ప్రొ కబడ్డీ సీజన్-10

చెన్నై: ప్రొ కబడ్డీ సీజన్-10లో మరో మ్యాచ్ టై అయ్యింది. జైపూర్ పింక్ ప్యాంథర్స్-దబాంగ్ ఢిల్లీ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ 32-32పాయింట్లతో టై అయ్యింది. జైపూర్ రైడర్ అర్జున్(13) రాణించగా.. డిఫెండర్లు అంకుశ్(7), విజిత్(3) రాణించారు. ఇక ఢిల్లీ జట్టు కెప్టెన్ నవీన్ కుమార్(14) ఒంటరి పోరాటం చేశాడు. మరో రైడర్ ఆషు(7)కి తోడు డిఫెండర్లు యోగేశ్(2), ఆశీశ్(2) మోహిత్(3) అద్భుతంగా రాణించారు. దీంతో 7మ్యాచ్‌లు పూర్తయ్యేసరికి జైపూర్ జట్టు 16పాయింట్లతో 3వ స్థానంలో ఉండగా.. ఢిల్లీ 7పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతోంది.

ఆస్ట్రేలియా 318ఆలౌట్
పాకిస్తాన్‌తో బాక్సింగ్ డే టెస్ట్

మెల్‌బోర్న్: బాక్సింగ్ డే (రెండో)టెస్ట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్స్ నిరాశపరిచారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 318పరుగులకు ఆలౌటైంది. తొలిరోజైన మంగళవారం ఆట ముగిసే సమయానికి 3వికెట్ల నష్టానికి 187పరుగులు చేసి పటిష్టంగా ఉన్న ఆసీస్‌ను పాకిస్తాన్ బౌలర్లు కట్టడి చేశారు. అమీర్ జమాల్(3/64)కి తోడు షాహిన్ షా, హంజా, హసన్ అలీ రెండేసి వికెట్లు పడగొట్టారు. దీంతో ఆసీస్ భారీ స్కోర్ చేయడంలో విఫలమైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన పాకిస్తాన్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 194పరుగులు చేసింది. ఓపెనర్ అబ్దుల్లా(62), కెప్టెన్ మసూద్(54) అర్ధసెంచరీలతో మెరిసారు. బుధవారం ఆట నిలిచే సమయానికి వికెట్ కీపర్ రిజ్వాన్(29), అమీర్ జమాల్(2) క్రీజ్‌లో ఉన్నారు. ఆసీస్ కెప్టెన్ కమిన్స్‌కు మూడు, లియాన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68